PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 48 | విజయవాడ, ఆదివారం 17 సెప్టెంబర్ 2023 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7. 00

Vol No | Vijayawada, Sunday 17 September 2023 | Rs

ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలి

- తెలంగాణ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి
- చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్
- సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

5

ఢీ అంటే ఢీ

- నేడు భారత్×శ్రీలంక జట్ల మధ్య టైటిల్ పోరు
- అక్షర్ స్థానంలో సుందర్

లోపలి పేజీలో..

सत्यमेव जयते
राजस्थान सरकार

Rajasthan ranks second in the country with GDP growth rate of 11.04%

- In the 5 years of our government, the state GDP will increase by approximately Rs 6 lakh crores and touch Rs 15 lakh crores by the end of the financial year 2023-24.
- Our target is to take it by more than Rs 30 lakh crore by 2030.
- Till 25 years ago there were only 6 universities in Rajasthan. Today there are 92 universities and educational institutions such as IIT, IIM, IIIT, AIIMS, NIFT, FDDI are available for students.
- Our goal is to ensure the availability of remaining world class educational institutions by 2030, so that the students of Rajasthan can easily get all kinds of best education.

Our rate of progress is going 4 times faster

Till now more than 2 crore people have given their suggestions to accelerate it 10 times in every sector by 2030

You also share your important thoughts, so as to increase the pace of our progress

RAJASTHAN MISSION 2030

Pragati Ki Gati Ab 10 Guna

SCAN

Log on here

mission2030.rajasthan.gov.in

Rajasthan samwad

Planning Department, Rajasthan

వైసిపి విధానాలతో సంక్షోభంలో కల్లుగీత వృత్తి

- ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో కల్లుగీత వృత్తి సంక్షోభంలో పడిందని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎర్ర దేముడు అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం శనివారం జిల్లా నరసింహమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దేముడు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని, వాటిలో ఒక్కటి కూడా అమలు చేయలేదని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులాల కార్పొరేషన్లకు గీత కార్మికుల కొంపలు ముంచడానికి తప్ప మరొకటి కాదని అన్నారు. కాలానికి అనుగుణంగా వృత్తిని ఆధునీకరించాలని, తాటి ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ఎక్స్‌గ్రేషియాకు విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. వృత్తిలో దెబ్బలు తగిలిన వారికి వైద్య ఖర్చులకు పదిహేను వేల రూపాయలు, చనిపోయినవారి దహన ఖర్చులకు రూ.25 వేలు ఆర్థిక కార్పొరేషన్ నుంచి వెంటనే ఇప్పించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ చేతివృత్తి దారులు సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం భాస్కరయ్య మాట్లాడుతూ.. బిసి సబ్‌ప్లాను కింద రూ.38,206 కోట్లు కేటాయించామని చెప్పి కార్పొరేషన్ల ద్వారా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు.

మోడీ ప్రభుత్వ విధానాలతో సంక్షోభంలో రవాణా రంగం

- 6న రాజ్ భవన్ ముట్టడి : ఆర్ లక్ష్మయ్య
- ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర వర్క్‌షాప్ ప్రారంభం
- కర్నూలులో ర్యాలీ, బహిరంగ సభ

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

మోడీ ప్రభుత్వ విధానాలతో రవాణా రంగం మరింత సంక్షోభంలోకి నెట్టబడిందని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య అన్నారు. ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర వర్క్‌షాప్ ప్రారంభం సందర్భంగా శనివారం కర్నూలులో ఆటో, ఇతర వాహనాలతో ప్రదర్శన, అనంతరం సభ నిర్వహించారు. ఈ సభలో లక్ష్మయ్య మాట్లాడుతూ రవాణా రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు మోటార్ వాహన చట్టానికి కేంద్ర ప్రభుత్వం సవరణలు తీసుకొచ్చిందన్నారు. ఊబర్, ఓలా వంటి యాప్‌లు డ్రైవర్ల పొట్ట కొడుతున్నాయని తెలిపారు. కేరళలో సవారి పేరుతో ప్రత్యామ్నాయ యాప్ తీసుకొచ్చారని, అలాంటి యాప్ కేంద్ర ప్రభుత్వం ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. తిరిగి మోటార్ వాహన చట్టానికి కార్మికులకు అనుకూలంగా సవరణలు చేయాలని, రవాణా రంగ కార్మికులకు సామాజిక సంక్షేమ చట్టం తేవాలని అక్టోబర్ 6న అన్ని రాష్ట్రాల్లో 'చలో రాజ్‌భవన్' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆరితేని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యపురెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఆంజనేయులు మాట్లాడుతూ రవాణా రంగం బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శివాజీ, ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్, ఆరితేని ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు సిహెచ్.సుందరయ్య, కోశాధికారి దివాకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.ఎస్.రాధాకృష్ణ పాల్గొన్నారు. అనంతరం పెద్ద మార్కెట్ సమీపంలోని శ్రీలక్ష్మీనరసింహ కల్యాణ మండపంలో రెండు రోజుల పాటు జరుగుతున్న రాష్ట్ర వర్క్‌షాప్‌ను పతాకావిష్కరణ చేసి ఆర్.లక్ష్మయ్య ప్రారంభించి ప్రసంగించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్టు రాష్ట్ర వర్క్ షాపు సందర్భంగా కర్నూలులో ప్రదర్శన.. బహిరంగ సభలో మాట్లాడుతున్న ఆర్.లక్ష్మయ్య

జివిఎంసి కార్మికుల సమ్మె విజయవంతం

- సమస్యలు పరిష్కరిస్తామని అధికారుల హామీ

కార్మికులకు హామీ ఇస్తున్న జివిఎంసి ఎడిసి సన్యాసిరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని, గతంలో అంగీకరించిన ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం విశాఖలో జివిఎంసి కార్మికులు చేపట్టిన సమ్మె విజయవంతం అయింది. పబ్లిక్ హెల్త్, వాటర్ సప్లై, యుజిడి, వెటర్నరీ, పార్కులు, క్లాప్, తదితర విభాగాలకు చెందిన సుమారు ఏడు వేల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెలో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అన్ని సెక్షన్లలో ఉన్న కార్మికులందరికీ వారాంతపు సెలవు ఇవ్వాలని, వాటర్ సప్లై కార్మికులకు స్కిల్, సెమీ స్కిల్ వేతనాలు ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్లకు జీవో 7 ప్రకారం రూ.18,500 జీతం ఇవ్వాలని, వెటర్నరీ, పార్కులు, యుజిడి, వాటర్ సప్లై సెక్షన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పెద్దఎత్తున నినదించారు. జివిఎంసి ఎడిసి సన్యాసిరావు, సిఎంఒహెచ్ నరేష్, ఇంజినీరింగ్ సెక్షన్ ఎస్‌ఇ రవి తదితర ఉన్నతాధికారులు నిరసన జరుగుతున్న ప్రాంతానికి వచ్చి కార్మికులతో మాట్లాడారు. మున్సిపల్ కార్మికులందరి సమస్యలను 15 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పర్మినెంట్ చేసేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించారు. నిరసన కార్యక్రమంలో జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి.వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు అనిల్, సురేష్, వాటర్ సప్లై కార్మికుల యూనియన్ నాయకులు వెంకటరావు, శంకర్ రెడ్డి, యుజిడి సెక్షన్ నాయకులు ఇ.ఆదినారాయణ పాల్గొన్నారు.

కనయ్ బెనర్జీ మృతి పట్ల సిఐటియు సంతాపం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఐటియు జాతీయ మాజీ కార్యదర్శి కనయ్ బెనర్జీ మృతి కార్మిక ఉద్యమానికి తీరనిలోటని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సిఐటియు ఆలిండియా కేంద్రంలో సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన బీడీ రంగంతోపాటు వివిధ కార్మికోద్యమాల్లో కీలకపాత్ర పోషించారని తెలిపారు. 1989 నుండి సిఐటియులో వివిధ హోదాల్లో పనిచేశారని తెలిపారు. కార్మికోద్యమంలోనే కాకుండా రైతు, వ్యవసాయ కూలీల మధ్య ఐక్యత కోసం పనిచేశారని, తన రైల్వే ఉద్యోగానికి రాజీనామా చేశారని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అజేయ కల్లం పిటిషన్‌పై సిబిఐ కౌంటర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వివేకా హత్య కేసులో తన వాంగ్మూలాన్ని వక్రీకరించారని హైకోర్టులో అజేయ కల్లం వేసిన పిటిషన్‌పై సిబిఐ కౌంటర్ దాఖలు చేసింది. జగన్‌ను భారతి పైకి పిలిచారని తాను చెప్పినట్లు తప్పుగా చెప్పారని, అజేయ కల్లం పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. అయితే విచారణ సమయంలో అజేయ కల్లం ఆడియోను రికార్డింగ్ చేసినట్లు సిబిఐ వెల్లడించింది. ఈ మేరకు రికార్డింగ్‌ను సీల్డ్ కవర్లో హైకోర్టుకు సమర్పించింది.

డిఎస్‌సి-98 అభ్యర్థుల రిలే దీక్షకు పలు సంఘాల మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

1998 డిఎస్‌సి అభ్యర్థులందరికీ న్యాయం చేయాలని విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద రిలే దీక్షలను నాలుగో రోజు శనివారం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, కోస్తాంధ్ర సమితి అధ్యక్షులు సవ్వేపల్లి సుదర్శన్, మున్సిపల్ స్టేట్ ఎంప్లాయీస్ నాయకులు కె సురేంద్ర పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియచేశారు. ఈ సందర్భంగా వి వెంకటేశర్లు మాట్లాడుతూ.. డిఎస్‌సిలో అన్యాయం జరిగి, నష్టపోయిన అభ్యర్థులకు ఎస్‌జిటి పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమస్యపై దృష్టిసారించాలన్నారు. అభ్యర్థులందరికీ మినిమం టైంస్కేల్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యపై అసెంబ్లీలో చర్చ జరిగేలా ఎమ్మెల్యేలు, పార్టీలను కలుపుకుని వారి మద్దతు కోరుతామన్నారు. ఈ దీక్షలో శ్రీనివాసులు, మేరి సుహాసిని, రమేష్, సరోజ, శ్రీదేవి, ఆదాం, సరస్వతి, కెవి రమణ, అబ్దుల్ సాహెబ్, పార్థసారథి, లక్ష్మయ్య, ఏసుబాబు, జ్యోతి, అరుణ, రత్నకుమారి, మేరీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వెండి ధర రూ.85వేలకు చేరొచ్చు

- మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ అంచనా

న్యూఢిల్లీ : వచ్చే 12 మాసాల్లో వెండి ధర రూ.82వేల - 85వేలకు చేరొచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఓ రిపోర్ట్‌లో అంచనా వేసింది. ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లోనే కిలో వెండి ధర 11 శాతం పెరిగింది. ప్రసుతం దేశీయ మార్కెట్లో కిలో వెండి ధర రూ.77వేల మేర పలుకుతోంది. ప్రస్తుతమున్న డిమాండ్ ఇలానే కొనసాగితే వచ్చే 12 నెలల్లో కిలో వెండి ధర రూ.82,000 నుంచి రూ.85,000 స్థాయికి చేరే అవకాశం ఉంది. వచ్చే కొన్ని త్రైమాసికాల్లో 15 శాతం పెరుగుదల ఉండొచ్చు. ఒకవేళ తగ్గినా రూ.68,000 -70,500 వద్ద మద్దతు లభిస్తుందని మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ అంచనా వేసింది. అంతర్జాతీయంగా తగ్గుతోన్న ఆర్థిక మాంద్యం భయాలు, పారిశ్రామిక రంగంలో వెండికి డిమాండ్ పెరగడం, సౌర విద్యుత్, విద్యుత్ వాహనాల్లో వెండి వాడకం పెరగడం, పండగ సీజన్లు వెండి ధర పెరుగుదలకు ప్రధాన కారణాలు కానున్నాయని ఓస్వాల్ రిపోర్ట్ పేర్కొంది.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
(CIN : L85110KA1987PLC008699)
4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్థు, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064. సెల్ : 76250 79146
ఈ-మెయిల్ : guntur@canfinhomes.com

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ. 28,84,703/-(అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ఏడు వందల మూడు రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత 1 : శ్రీ సన్నాయిల బాబూ రావు, తండ్రి : నారాయణ,** డోర్ నెం.6-41, కొత్తరెడ్డిపాలెం, చేబ్రోలు, గుంటూరు జిల్లా-522212. **ఋణగ్రహీత 2 : శ్రీమతి సన్నాయిల ధనలక్ష్మి, భర్త : శ్రీ సన్నాయిల బాబారావు,** డోర్ నెం.6-41, కొత్తరెడ్డిపాలెం, చేబ్రోలు, గుంటూరు జిల్లా-522212 వార్లను కోరుతూ **తేది.03.07.2023 న డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.16.09.2023** న దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.28,84,703/-(అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ఏడు వందల మూడు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్-జిల్లా, చేబ్రోలు గ్రామ పంచాయితీ పరిధిలో, పాత రెడ్డిపాలెం గ్రామం శివారు, కొత్తరెడ్డిపాలెం గ్రామం, బ్లాకు నెం.6, డోర్ నెం.6-66 బి, కొత్తరెడ్డిపాలెం గ్రామ డి.నెం. 381/5 లోని 658 చ.గ.లు లేదా 552.72 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలములోని ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ నివాసభవనము యావదాస్థినకు **హద్దులు: తూర్పు:** ముకిరి ప్రభుదాస్ మరియు ఇతరుల స్థలము, **దక్షిణం:** చల్లా అంజిరెడ్డి గారి స్థలము, **పడమర:** అరవ అచ్చమ్మ గారి స్థలము, **ఉత్తరం:** పంచాయితీ బజార్.

తేది : 16.09.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
విజయవాడ మెయిన్ బ్రాంచి : రిషబ్ టవర్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ - 520001

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ మెయిన్ బ్రాంచి,** రిషబ్ టవర్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ - 520001 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శ్రీనివాస శ్రీహరి పౌల్ట్రీ ఫామ్స్,** 3-3, బండ్ల దొడ్డి బజారు, విస్సన్నపేట, కృష్ణా జిల్లా, ఎపి - 521215. **2) శ్రీమతి పలగాని నాగమణి (మేనేజింగ్ పార్టనర్),** భర్త : పలగాని రామకృష్ణారావు, 3-3, బండ్ల దొడ్డి బజారు, విస్సన్నపేట, కృష్ణా జిల్లా, ఎపి - 521215. **3) శ్రీ పలగాని శ్రీహరి ప్రకాష్ (పార్టనర్),** తండ్రి : పలగాని రామకృష్ణారావు, 3-3, బండ్ల దొడ్డి బజారు, విస్సన్నపేట, కృష్ణా జిల్లా, ఎపి - 521215. **4) శ్రీ పలగాని శ్రీనివాస కళ్యాణ్ (పార్టనర్),** తండ్రి : పలగాని రామకృష్ణారావు, 3-3, బండ్ల దొడ్డి బజారు, విస్సన్నపేట, కృష్ణా జిల్లా, ఎపి - 521215. **5) శ్రీ పలగాని రామకృష్ణారావు,** తండ్రి : లేటు నాగేశ్వరరావు (హామీదారు), 3-3, బండ్ల దొడ్డి బజారు, విస్సన్నపేట, కృష్ణా జిల్లా, ఎపి - 521215. **6) పలగాని పద్మ, భర్త : కోటేశ్వరరావు (హామీదారు),** 3-3, బండ్ల దొడ్డి బజారు, విస్సన్నపేట, కృష్ణా జిల్లా, ఎపి - 521215. **మెస్సర్స్ శ్రీనివాస శ్రీహరి పౌల్ట్రీ ఫామ్స్ వారు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,46,14,888.34/- (అక్షరాలా మూడు కోట్ల నలభై ఆరు లక్షల పద్నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 03-06-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నంది రూలు 9 ప్రకారము **తేది. 12-09-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,46,14,888.34/- (అక్షరాలా మూడు కోట్ల నలభై ఆరు లక్షల పద్నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

ప్రాథమిక భద్రత (స్థిరాస్తులు)

ఆస్తి - 1 : శ్రీమతి పలగాని నాగమణి, భర్త : పి. రామకృష్ణారావు మరియు శ్రీ పలగాని రామకృష్ణారావు, తండ్రి : లేటు పి. నాగేశ్వరరావు గార్లకు చెందిన ఉమ్మడి ఆస్తి కృష్ణా జిల్లా, కిట్టిమ్మ గుట్ట, విస్సన్నపేట గ్రామం & మండలం, ఆర్.ఎస్.నెం. 645 వద్ద ఎకరా 5.25 సెంట్ల విస్తీర్ణంలోని (4.25 + 1.00 సెంట్లు) వ్యవసాయ భూమి అందలి పౌల్ట్రీ షెడ్. **ఆస్తికి హద్దులు : (ఐటమ్ నెం. 1 - 4.25 సెంట్లు - డాక్యుమెంట్ నెం. 765/2005, తేది : 17-.3-2005) ఉత్తరం :** బర్రిన్ భూమి (బజారు), **దక్షిణం :** మామిళ్ళపల్లి సూర్యచంద్రరావు గారి ఆస్తి, **తూర్పు :** నెక్కలపు రాఘవయ్య గారి ఆస్తి, **పడమర :** రోడ్డు. **(ఐటమ్ నెం. 2 - 1.00 సెంట్లు - డాక్యుమెంట్ నెం. 3218/2012, తేది : 30-07-2012) ఉత్తరం :** 33.0 అడుగుల వెడల్పు జాయింట్ దారి బర్రిన్ భూమి (బజారు), **దక్షిణం :** ఎన్‌బెన్‌కమెంట్ (గట్టు బజారు), **తూర్పు :** మామిళ్ళపల్లి సూర్య చంద్రరావు (మామిడితోట), **పడమర :** డొంకరోడ్డు.

స్థిరాస్తి వివరములు

ప్రాథమిక హామీ : ఆస్తి వివరం 1 : శ్రీ పలగాని రామకృష్ణారావు, తండ్రి : లేటు పి. నాగేశ్వరరావు గారి పేరిట కృష్ణా జిల్లా, శ్రీ సాయి స్కూలు దగ్గర, బందుల దొడ్డి రోడ్డు, విస్సన్నపేట గ్రామం మరియు మండలం, దగ్గరి డి.నెం. 2-129 (పాత డి.నెం. 3-3) ఆర్.ఎస్.నెం. 390/4 వద్ద 242 చ॥గ॥లు (193.60 + 48.40) విస్తీర్ణంలోని స్థలము అందలి ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్ (జి.ఎఫ్. 388 చ॥అ॥). **హద్దులు : ఆర్.ఎస్.నెం. 390/4 నందు 193.60 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు అందలి ఆర్.సి.సి. బిల్డింగ్‌కి హద్దులు : తూర్పు :** విక్రేతలకు చెందిన డి.నెం. 3-3 నందు మిగిలిన ఆస్తి, **పడమర :** విక్రేతకు చెందిన కొంత ఆస్తి మరియు పలగాని వెంకటేశ్వరరావు కి చెందిన ఆస్తి, **దక్షిణం :** పలగాని సత్యనారాయణ గారి ఆస్తి, **ఉత్తరం :** పలగాని వెంకటేశ్వరరావు గారి ఆస్తి. **ఆర్.ఎస్.నెం. 390/4 నందు 48.40 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు అందలి ఆర్.సి.సి. బిల్డింగ్‌కి హద్దులు : తూర్పు :** పంచాయితీ రోడ్డు, **పడమర :** పలగాని రామకృష్ణారావు గారి ఆస్తి, **దక్షిణం :** పలగాని సత్యనారాయణ గారి ఆస్తి, **ఉత్తరం :** పలగాని వెంకటేశ్వరరావు గారి ఆస్తి.

ఆస్తి వివరం 2 : శ్రీ పలగాని రామకృష్ణరావుతండ్రి : శ్రీ లేటు పి.నాగేశ్వరరావు గారి పేరిట కృష్ణా జిల్లా వికాస్ కాలేజి దగ్గర, విస్సన్నపేట గ్రామం & మండలం, ఆర్.ఎస్.నెం. 63/2 & 63/2ఎ వద్ద 5711.20 చ॥గ॥లు (ఎకరా 1.18 సెంట్లు) విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** పలగాని సత్యనారాయణ గారి భూమి, **పడమర :** కట్టు కాలువ, **దక్షిణం :** పలగాని మాణిక్యమ్మ గారి ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు (దారి)

ఆస్తి వివరం 3 : శ్రీ పలగాని శ్రీహరి ప్రకాష్ మరియు శ్రీమతి పలగాని నాగమణి గారి పేరిట విస్సన్నపేట గ్రామం & గ్రామ పంచాయితీ, దగ్గరి డి.నెం. 9-262, ఆర్.ఎస్.నెం. 419/2 వద్ద 242.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ భూమి. **హద్దులు : తూర్పు :** చిట్టూరి ప్రభాకరరావు గారి భూమి, **పడమర :** పామర్తి పద్మ గారు పలగాని శ్రీనివాస కళ్యాణ్ గారికి బహుమతిగా ఇచ్చిన భూమి, **ఉత్తరం :** చింతకుంట కట్ట, **దక్షిణం :** నక్కా రామయ్య గారికి చెందిన మెరక భూమి.

ఆస్తి వివరం 4: శ్రీ పలగాని శ్రీనివాస కళ్యాణ్ మరియు శ్రీమతి పామర్తి పద్మ గారి పేరిట విస్సన్నపేట గ్రామం & గ్రామ పంచాయితీ, దగ్గరి డి.నెం. 9-262, ఆర్.ఎస్.నెం. 419/2 వద్ద 242.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ భూమి. **హద్దులు : తూర్పు :** పలగాని శ్రీహరి ప్రకాశ్ గారికి బహుమతిగా ఇచ్చిన భూమి, **పడమర :** చిట్టూరి మాధవి గారి భూమి, **దక్షిణం :** నక్కా రామయ్య గారికి చెందిన మెరక భూమి, **ఉత్తరం :** చింతకుంట కట్ట

ఆస్తి వివరం 5: శ్రీ పలగాని రామకృష్ణారావు గారి పేరిట విస్సన్నపేట మండలం, చంద్రుపట్ల గ్రామ పంచాయితీ, తిరువూరు రోడ్డు, వికాస్ కాలేజి, మోడల్ డెయిరీ మిల్క్ యూనిట్ దగ్గర, ఆర్.ఎస్.నెం. 320/2, 320/3, 320/4 వద్ద ఎకరా 0.62 సెంట్లు (ఎకరా 0.19 + 0.16+0.27 సెంట్లు) విస్తీర్ణంలోని ఖాళీ భూమి. **ఎకరా 0.35 సెంట్లు అనగా ఆర్.ఎస్.నెం. 320/2 (0.19) & 320/3 (0.16) సింగిల్ బిట్ కి హద్దులు : తూర్పు :** పలగాని రామారావు మరియు క్లైమెంట్ కి చెందిన భూమి, **పడమర :** క్లైమెంట్ భూమి, **దక్షిణం :** క్లైమెంట్ భూమి, **ఉత్తరం :** పంటకాలువ. **ఆర్.ఎస్.నెం. 320/4 వద్ద ఎకరా 0.27 సెంట్లు కి చెందిన సింగిల్ బిట్ కి హద్దులు : తూర్పు :** చెరువు కట్ట, **పడమర :** రోడ్డు, **దక్షిణం :** పలగాని వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం :** క్లైమెంట్ భూమి.

తేది : 12-09-2023 సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank సిండికేట్ Syndicate
బికెంహమ్‌పేట బ్రాంచ్ (13341) విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా-520002. ☎0866-2574718, 9440905153

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

[illegible] రూ. 19,97,806.17 [illegible] 24.06.2023 [illegible] 13-09-2023 [illegible]

స్థిరాస్తి వివరములు:

[illegible]

తేది: 13-09-2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విజయవాడ కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank సిండికేట్ Syndicate
బికెంహమ్‌పేట బ్రాంచ్ (13341) విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా-520002. ☎0866-2574718, 9440905153

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

[illegible] రూ. 6,45,471.51 [illegible] 30.06.2023 [illegible] 13-09-2023 [illegible] రూ. 5,76,003.26/- [illegible]

స్థిరాస్తి వివరములు:

[illegible]

తేది: 13-09-2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విజయవాడ కెనరా బ్యాంక్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
(CIN : L85110KA1987PLC008699)
4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్థు, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064. సెల్ : 76250 79146
ఈ-మెయిల్ : guntur@canfinhomes.com

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ. 16,05,876/-** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు : 1.శ్రీమతి కాపు శైలజ, భర్త : కాపు శేషయ్య చౌదరి, 2. శ్రీ కాపు శేషయ్య చౌదరి, తండ్రి : కాపు సుబ్బారావు,** వారిని కోరుతూ **తేది.01.07.2022 న డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.16.09.2023** న దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.16,05,876/-** మరియు వడ్డీ **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

ఎ-షెడ్యూలు : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, డోర్ నెం.లు.367/బి2, 371/బి, 371/బి1, 371/ఎ, ఎకరా.2.00 సెంట్ల భూమి నందలి 1000 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలము, పెదపలకలూరు గ్రామం, ప్లాటు నెం.36,37,34 మరియు 35 భాగంలో 925.83 చ॥గ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తినకు **హద్దులు : తూర్పు :** 30 అ॥ల వెడల్పు రోడ్ 90-0 అ॥లు, **దక్షిణం :** 25 అ॥ల వెడల్పు గల రోడ్ 92-7 అ॥లు, **పడమర :** వి.జాన్సీ రాణి గారి ఆస్తి 90-0 అ॥లు, **ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు గల రోడ్ 92-7 అ॥లు.

బి-షెడ్యూలు : పైన తెలిపిన ఎ షెడ్యూలు నందలి **"అద్రి అవంతిక"** నందు 3వ అంతస్తులో 925.83 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలములో నివాస ఫ్లాట్ నెం.402, అవిభాజ్యపు మరియు అనిర్దేష్యపు వాటా గల స్థలం 46.291 చ॥గ॥లు, ప్లింత్ ఏరియా 1116 చ॥అ॥లు (ఉమ్మడి మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి) అన్ని సౌకర్యాలు మరియు ఉమ్మడి హక్కులు, అన్ని అనుభోక్త హక్కులతో సహా మొ॥నవి. **హద్దులు : తూర్పు :** ఉమ్మడి వరండా, **దక్షిణం :** ఫ్లాట్ నెం.401 మరియు ఈ ఫ్లాట్‌కు మధ్య ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

తేది : 16.09.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ గోకరాజు శ్రీనివాస చక్రవర్తిరాజు యొక్క క్రెడిటార్‌లకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, బెంచ్-I, హైదరాబాద్ వారు ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద దివాలా తీర్మాణ ప్రక్రియ విషయంలో **M/s. లియో మెరీడియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ & హోటల్స్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారిచే దాఖలు చేయబడిన ఐబిసి లోని సెక్షన్ 95 క్రింద ఉత్తర్వు **CP (IB) No. 110/95 of IBC/HDB/2022, dated:11-09-2023** ప్రకారం **11.09.2023 తేదీన హైదరాబాద్‌లో** నివాసం ఉంటున్న **శ్రీ గోకరాజు శ్రీనివాస చక్రవర్తి రాజు** పై దివాలా తీర్మాణ ప్రక్రియ ప్రారంభించుటకు **11.09.2023 (14.09.2023తేదీన** ఆర్డర్ స్వీకరించబడింది) తేదీన ఉత్తర్వు జారీచేయడమైనది.

శ్రీ గోకరాజు శ్రీనివాస చక్రవర్తి రాజు యొక్క క్రెడిటార్లను **05.10.2023**న లేదా ఆలోగా తగిన రుజువుతో వారి క్లెయిములను దాఖలు చేయవలసిందిగా తీర్మాణ నిపుణులు కోరుచున్నారు. **చిరునామా: డి.నెం. 8-3-677/8, యస్‌కెడి నగర్,** C/o. **దివ్య కలెక్షన్స్, 2వ అంతస్తు, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073, తెలంగాణ.**

క్రెడిటార్‌లు స్వయంగా లేదా రిజిష్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా వారి క్లెయిములను దాఖలు చేయవచ్చును.

వ.నెం.	వ్యక్తిగత హామీదారు శ్రీ గోకరాజు శ్రీనివాస చక్రవర్తి రాజు యొక్క వివరములు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ గోకరాజు శ్రీనివాస చక్రవర్తి రాజు
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	ప్లాట్ నెం.12, లియో మెరీడియన్ రిసార్ట్స్, బొమ్మరాస్‌పేట గ్రామము, శామీర్‌పేట, హైదరాబాద్-500078, తెలంగాణ.
3.	దివాలా ప్రారంభ తేది	11-09-2023 (ఆర్డర్ యొక్క తేది)
4.	దివాలా తీర్మాణ ప్రక్రియ ముగింపుకు అంచనా తేది	08-03-2024 (180 రోజులు)
5.	క్లెయిమ్‌ల దాఖలు కొరకు ఆఖరు తేది	05-10-2023 (14-09-2023 తేదీన ఆర్డర్ స్వీకరించబడినది)
	తీర్మాణ నిపుణుల వివరములు:	
6.	తీర్మాణ నిపుణులుగా వ్యవహరిస్తున్న నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	పేరు: పివిబి సుధాకరరావు Reg. No: IBBI/IPA-002/IP-N00795/2019- 2020/12547
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాణ నిపుణుని యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	డి.నెం. 8-3-677/8, యస్‌కెడి నగర్, C/o. దివ్య కలెక్షన్స్, 2వ అంతస్తు, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073, తెలంగాణ. E Mail ID : pasalasudhakar3@gmail.com
8.	తీర్మాణ నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	డి.నెం. 8-3-677/8, యస్‌కెడి నగర్, C/o. దివ్య కలెక్షన్స్, 2వ అంతస్తు, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073, తెలంగాణ. E Mail ID : pasalasudhakar3@gmail.com

గమనిక: రుజువుతో తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే క్లెయిమ్‌ల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లేదా ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమానా విధించబడును.

ప్రదేశం : హైదరాబాద్ పి.వి.బి.సుధాకరరావు, తీర్మాణ నిపుణులు
తేది : 17.09.2023 Regd No.IBBI/IPA-002/IP-N00795/2019- 2020/12547

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్కరెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
R.P. No.402 of 2019 in OA No. 473 of 2017

(1) కెనరా బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, గుంటూరు వర్సెస్ M/s. **శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ & ఇతరులు** మధ్యనున్న **ఒ.ఎ. నెం.473/2017** నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22) పరిధిలోని **గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం** వారిచే రికవరీ సర్టిఫికెట్ **17.03.2020 తేదీన** జారీచేయబడినది & దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.
(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.4,41,94,746/- (అక్షరాల నాలుగు కోట్ల నలభై ఒక్క లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల నలభై ఆరు రూపాయలు)** తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.402/2019** నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.
(CD-1) M/s **శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: పొనగంటి శ్రీనివాసరావు,** డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.
(CD-2) **శ్రీ పొన్నగంటి శ్రీనివాసరావు, తండ్రి: పి. గోవింద రాజులు,** డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.
(CD-3) **శ్రీ పొన్నగంటి సామ్రాజ్యం, భర్త: పి. శ్రీనివాసరావు,** డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.
(3) **తేది 04.04.2023 నాటికి బకాయి రూ. 12,47,29,414/-** (తేది 04.04.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.
(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 18.10.2023 సా॥ 4 గం.ల వరకు   వేలం తేది: 20.10.2023

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-సి	ఎ. 2.23 సెంట్లు	రూ.90,00,000/-	రూ.9,00,000/-	రూ.1,00,000	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లవరకు
షెడ్యూల్-జె	ఎ. 0.68 సెంట్లు	రూ.27,00,000/-	రూ.2,70,000/-	రూ.25,000/-	
షెడ్యూల్-కె	ఎ. 0.34 సెంట్లు	రూ.13,50,000/-	రూ.1,35,000/-	రూ.25,000/-	

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.
(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. **సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: **andhra@c1india.com**
(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **19.10.2023 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695),** ఇ-మెయిల్ ఐడి:**armvij@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్ "సి": **(నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, డాక్యుమెంట్ నెం. 5353, తేది.29.06.2011):** గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, తురకపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 674 (ఎ. 0.90 సెంట్లు విస్తీర్ణం) మరియు నల్లపాడు డి.నెం. 682/B (ఎ. 1.33 సెంట్లు విస్తీర్ణం) కలిపి **మొత్తం ఎ. 2.23 సెంట్లు భూమి**. డి.నెం. 674 (ఎ. 0.90 సెంట్లు విస్తీర్ణం) యొక్క హద్దులు: తూర్పు : డొంక, దక్షిణం: డి.రామబ్రహ్మం గారి భూమి, పడమర: బవిరెడ్డి హనుమంతరావు భూమి, ఉత్తరం: ఆయులం రమణయ్యకు చెందిన భూమి. డి.నెం. 682/B (ఎ. 1.33 సెంట్లు విస్తీర్ణం) హద్దులు. తూర్పు: దబ్బూరి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, దక్షిణం: ఆయులం బుచ్చయ్యకు చెందిన భూమి, పశ్చిమం: పొన్నగంటి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, ఉత్తరం: చెరువు సరిహద్దు.
షెడ్యూల్ "జె": **(నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, డాక్యుమెంట్ నెం. 11565, తేది.15.12.2011):** గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, తురకపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 700 నందు **ఎ. 0.68 సెంట్లు విస్తీర్ణం భూమి. హద్దులు:** తూర్పు: పొన్నగంటి సాంబ్రాజ్యం యొక్క భూమి, దక్షిణం: పొన్నగంటి చిన పుల్లయ్య తదితరుల భూమి, పశ్చిమం: పొన్నగంటి వెంకటేశ్వర్లు భూమి, ఉత్తరం: మిగతా మన భూమి.
షెడ్యూల్ "కె": **(నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, డాక్యుమెంట్ నెం. 5622, తేది.08.08.2011):** గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, తురకపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 699 నందు **ఎ. 0.34 సెంట్లు విస్తీర్ణం భూమి హద్దులు:** తూర్పు: దబ్బూరి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, దక్షిణం: పొన్నగంటి కృష్ణారావు చెందిన భూమి, పశ్చిమం: ఆయులం ఈశ్వరమ్మ యొక్క భూమి, ఉత్తరం: చెరువు సరిహద్దు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.30-08-2023 న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 48 | విజయవాడ, ఆదివారం 17 సెప్టెంబర్ 2023 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7. 00

Vol No | Vijayawada, Sunday 17 September 2023 | Rs

స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు

సూత్రధారి, పాత్రధారి

- 371 కోట్ల దోపిడీ
- 'కాపు నేస్తం' నిధుల విడుదలలో సిఎం జగన్

బటన్ నొక్కి నిధులు విడుదల చేస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

స్కిల్ స్కామ్ సూత్రధారి, పాత్రధారి చంద్రబాబేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో 'వైఎస్సార్ కాపు నేస్తం' నాలుగో విడత నిధులు 536.77 కోట్ల రూపాయలను బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారు.అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు స్కామ్‌లో లేని కంపెనీని ఉన్నట్లుగా చూపించారన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కారన్నారు. ఫేక్ అగ్రిమెంట్‌తో ప్రభుత్వ ఖజానాకు దోపిడిచేశారన్నారు. 'నిధులు డొల్ల సూట్ కేసు కంపెనీలకు మళ్లించినట్లు ఇడి తేల్చింది. ఫేక్ అగ్రిమెంట్ దొంగలను ఇప్పటికే అరెస్ట్ చేసింది.ఐటి నోటీసులిచ్చింది. చంద్రబాబు పిఎకు కూడా ఈ నోటీసులు అందాయి' అని చెప్పారు. కోర్టు రిమాండ్‌కు పంపితే ప్రశ్నిస్తాఅని అంటున్న వారు ఈ నిజాలను ఎందుకు ప్రశ్నించరని అన్నారు. '371 కోట్ల రూపాయల ప్రజాధనం ఎక్కడికి పోయింది. ఆ ధనాన్ని దోచుకున్న బాబును కాకుంటే ఇంకెవరిని అరెస్ట్ చేయాలి' అని ప్రశ్నించారు. ఓటు నోటు కేసు విషయాన్ని ప్రస్తావిస్తూ నల్లధనం ఇస్తూ అడ్డంగా ఆడియో, వీడియో టేపులతో దొరికినా కూడా, ఆ వాయిస్ చంద్రబాబే అని తేల్చినా కూడా అది దోపిడీ సొమ్ము అని ప్రజలందరికీ అర్థమైన కూడా బాబు చేసింది నేరమే కాదని వాదించి, 10 కోట్ల మంది ప్రజల కళ్ళకు గంతలు కట్టడానికి దొంగతనాల్లో వాటాదారులు వెంటనే రెడీ అయ్యారు, అరడజన్ చానల్స్, రెండు పత్రికలు అండగా నిలిచారని అన్నారు. 'నల్ల డబ్బు ఇస్తూ దొరికినా, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు సర్టిఫికెట్లు ఇచ్చినా నీతి,న్యాయం, ధర్మం ఉంటే ఎటువైపు నిలబడాలి. చట్టం వైపా..దొంగల వైపు నిలబడాలా? ఇంత అడ్డగోలుగా దొరికినా కూడా ప్రశ్నిస్తా..ప్రశ్నిస్తా అన్నవాడు ప్రశ్నించడు. ఎల్లోమీడియా నిజాన్ని చూపించదు, నోరెత్తదు, పైగా నిసిగ్గుగా ఆ పని సబబే అని

మిగతా 5లో

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రాష్ట్రంలోనూ, కర్ణాటక, తెలంగాణ తదితర ప్రాంతాల్లోనూ శనివారం కూడా నిరసనలు కొనసాగాయి. హైదరాబాద్, బెంగళూరులలో ఐటి ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని తిలక్‌రోడ్డులో శనివారం సాయంత్రం నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి, ఆమె కోడలు బ్రాహ్మణి పాల్గొన్నారు. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందని, చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

బాబు అరెస్ట్‌పై చర్చ

- టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశ నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై పార్లమెంటులో చర్చించాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్ణయించింది. శనివారం దేశరాజధాని ఢిల్లీలో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. అనంతరం ఎంపిలు గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని, కింజరాపు రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అనుసరిస్తున్న కక్షపూరిత రాజకీయాలు, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై పార్లమెంటు సమావేశాల్లో చర్చకు పట్టుపడుతామన్నారు. చంద్రబాబును రాజకీయ కక్షతోనే అక్రమంగా అరెస్టు చేసి వేధిస్తున్నారని తెలిపారు. తక్షణమే కేంద్రప్రభుత్వం ఈ ఘటనపై జోక్యం చేసుకుని రాజకీయ కక్షసాధింపులను, అరెస్టులను అడ్డుకోవాలని కోరారు. కేంద్రం జోక్యం చేసుకోకపోతే రాష్ట్రంలోని ప్రజలకు భద్రత ప్రశ్నార్థకమవుతుందన్నారు. ముఖ్యమంత్రి కక్షలను నమ్ముకున్నారని, కేంద్రం జోక్యం చేసుకుని ఈ ప్రభుత్వ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇదే సమయంలో పార్లమెంట్‌లో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లులపై అధ్యయనం చేసి విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పార్లమెంటరీ సమావేశం అనంతరం సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్ద్ లూథ్రాతో పాటు తదితరులను కలిశారు.

జగన్‌ది గజ దొంగ తీరు: లోకేష్

సిఎం జగన్‌ది గజదొంగ తీరులా ఉందని లోకేష్ ఒక ప్రకటనలో విమర్శించారు. మహాముదురైన దొంగ మంచోడైన పోలీసును తరిమినట్టుందని పేర్కొన్నారు. 42వేల కోట్ల ప్రజాధనం దోచేసి 38 కేసుల్లో ఏ1గా ఉండి చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి కక్షతో అరెస్ట్ చేయించారని పేర్కొన్నారు. చట్టం అందరికీ సమానమే అయితే తను చేసిన దొంగతనాలు, దోపిడీలపై కోర్టుల విచారణకు పదేళ్లుగా ఎందుకు హాజరుకావడం లేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

జనసేన ఎన్‌డిఎలో భాగమే

- పొత్తులపై మోడీ, షాలకు వివరిస్తా
- పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్‌డిఎలో భాగంగానే జనసేన ఉందని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చెప్పారు. మంగళగిరి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన జనసేన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయం స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీతో పొత్తులను ఏ పరిస్థితుల్లో ప్రకటించాల్సివచ్చిందో బిజెపి నాయకత్వానికి వివరిస్తానని చెప్పారు. 'రాజమండ్రిలో పొత్తుల ప్రకటన ఏ పరిస్థితుల్లో చేయాల్సివచ్చిందో, దానికి కారణాలేమిటో ప్రధాని మోడీ, కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షాకు వివరిస్తా. దీనికోసం త్వరలోనే ఢిల్లీ వెడతా' అని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మానసిక స్థితి సరిగా లేదేమోనని అనిపిస్తోందని అన్నారు. ఢిల్లీ వెళ్లిన సందర్భంలో ఓ సైక్రియాటిస్ట్ డాక్టర్ల బృందాన్ని రాష్ట్రానికి పంపాలని కేంద్రాన్ని అడగాలనిపిస్తోందన్నారు. .

పొత్తుల కమిటీ అధ్యక్షునిగా నాదెండ్ల

తెలుగుదేశం పార్టీతో ఎన్నికల పొత్తు, సీట్ల సర్దుబాటు గురించి చర్చించేందుకు జనసేన తరపున సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. దీనికి నాదెండ్ల మనోహర్ అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు చెప్పారు.

ఎన్ఇపితో విద్య దూరం

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

5

'జమిలి'తో రాష్ట్రాల హక్కులకు భంగం

- 'ఇండియా' వేదికను బలోపేతం చేయాలి
- 5 రాష్ట్రాల్లో వీలైనంత త్వరగా సీట్ల సర్దుబాటు
- సిడబ్ల్యుసి సమావేశంలో కీలక అంశాలపై చర్చ

సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తదితరులు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

జమిలి ఎన్నికల ప్రతిపాదనను కాంగ్రెస్ పార్టీ తిరస్కరించింది. జమిలి ఎన్నికలంటే రాష్ట్రాల హక్కులను హరించడమేనని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) స్పష్టం చేసింది. హైదరాబాద్‌లోని ఓ ఫైవ్ స్టార్ హోటల్‌లో సిడబ్ల్యుసి సమావేశం ఆ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన శనివారం ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మాజీ మంత్రులు సమావేశానికి హాజరయ్యారు. రెండు రోజులపాటు ఈ సమావేశం జరగనుంది. తెలంగాణతోపాటు త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఇండియా వేదిక వ్యూహంపై ప్రధానంగా సిడబ్ల్యుసి దృష్టి పెట్టింది. మొదటి రోజు సమావేశంలో చర్చించిన అంశాలను కేంద్ర మాజీ మంత్రి చిదంబరం మీడియాకు వెల్లడించారు. కేంద్రం ఆలోచిస్తోన్న జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే అనేక రాజ్యాంగ సవరణలు అవసరమని, దానికి తగిన సంఖ్యా బలం అధికార పక్షానికి లేదని చెప్పారు. త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పరిస్థితి ఆశాజనకంగా ఉందన్నారు. ఇండియా వేదికను బలోపేతం చేయాలని, వీలైనంత వేగంగా సీట్ల సర్దుబాటు ఖరారు కావాలని సిడబ్ల్యుసి సభ్యులు అభిప్రాయపడ్డారని చెప్పారు. సమావేశంలో రాజకీయ, ఆర్థిక, భద్రతా సవాళ్లకు సంబంధించి స్థూలంగా ముసాయిదా తీర్మానంలో ప్రస్తావించామని తెలిపారు. బిజెపి పాలనలో రాజ్యాంగం, ఫెడరల్ వ్యవస్థలు బలహీనపడుతున్నాయని, రాష్ట్రాల ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని, దీనివల్ల బాధ్యతల నిర్వహణలో రాష్ట్రాలకు అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష ప్రదర్శిస్తోందని విమర్శించారు. మణిపూర్‌లో పరిస్థితులు తీవ్రంగా, ఉద్రేకంగా ఉన్నా ప్రధాని నరేంద్ర మోడీ అక్కడ పర్యటించకపోవడం విచారకరమన్నారు. కాశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు లేవని, ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక, ఆహార ద్రవ్యోల్బణం పెరగడంపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతోందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందని, ఆర్థిక వృద్ధి తగ్గుతోందని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైరాం రమేష్ మాట్లాడుతూ, కేరళ కాంగ్రెస్ పార్టీ నేత ఉమెన్ చాందీ మృతికి, మణిపూర్ దుస్సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ తీర్మానాలు ఆమోదించామని చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానాన్ని సిడబ్ల్యుసి సమావేశం ఆమోదించిందని తెలిపారు.

విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా

21న రౌండ్ టేబుల్

- 25న జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు
- వామపక్ష పార్టీల నిర్ణయం
- ప్రజా ఉద్యమాల నిర్బంధంపై ఖండన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వివిధ పేర్లతో ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలను నిరసిస్తూ ఈ నెల 21న విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం , 25వ తేది జిల్లా కలెక్టరేట్ల కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. వామపక్ష పార్టీల సమావేశం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం విజయవాడలోని బాలోత్సవం భవనంలో జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.జయరాం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు పోలారి, సిపిఐఎంఎల్‌లిబరేషన్ రాష్ట్ర నాయకులు హరినాథ్, ఎంసిపిఐయు(యు) నాయకులు ఖాదర్‌బాషా, ఎస్‌కె ఆజాద్ హాజరయ్యారు. సిపిఐ(యంఎల్), యస్‌యుసిఐ(సి), ఫార్వర్డ్‌బ్లాక్, ఆర్‌ఎస్‌పి ఈ తీర్మానానికి తమ ఆమోదం తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిందని ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీలు, శ్లాబులు మార్చడం పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపిందని ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు విమర్శించారు. విద్యుత్ బిల్లులు చెల్లించలేక ప్రజలు గగ్గోలు పెడుతున్నారని, కొన్ని పరిశ్రమలు మూతపడుతున్నాయని, వ్యాపారాలు దెబ్బతిని, ఉపాధి తగ్గుతోందని, డిస్కమ్స్‌కు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిపై వడ్డీ కూడా ప్రజల నెత్తిన రుద్దుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఇళ్లకు, షాపులకు స్మార్ట్ మీటర్లు పెట్టబోతున్నారని, ప్రతి కనెక్షన్‌కు రూ. 13,000 భారం పడనుందని తెలిపారు. స్మార్ట్ మీటర్ల వల్ల డిమాండ్‌ను బట్టి గంటకు ఒక్కోరేటు పెట్టి వసూలు చేస్తారని, ఈ రూపంలో ప్రజలపై విపరీత భారాలు పడతాయని అన్నారు. ఇప్పటికే మోపుతున్న భారాలనూ సమావేశం ఖండించింది. విద్యుత్ ఛార్జీల పెంపు, స్మార్ట్‌మీటర్లు తదితర అంశాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,

మిగతా 5లో

అస్సాం సిఎం భార్యకు

అడ్డగోలుగా రూ.10 కోట్ల లబ్ధి

- హిమంత రాజీనామాకు ప్రతిపక్షాల డిమాండ్

గువహటి : బిజెపి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తన భార్యకు ఆయాచిత లబ్ధి కలిగించే నిర్ణయాలు తీసుకోవడం రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. కేంద్ర ప్రభుత్వ పథకం కింద రినికి భుయాన్ శర్మ రూ.10కోట్లు సబ్సిడీ పొందారు. దాంతోపాటు నాగన్ జిల్లా కలియాబార్ ఏరియాలో 25 ఎకరాలకుపైగా భూమిని వ్యవసాయ భూమిగా కొనుగోలు చేసి, పారిశ్రామిక భూమిగా మార్చుకుని కోట్లాది రూపాయల ప్రయోజనం పొందారు.

స్థానిక మీడియా పోర్టల్ అయిన క్రాస్ కరంట్‌లో ఇందుకు సంబంధించిన కథనం ప్రచురితమైంది. రినికి భుయాన్ శర్మ నేతృత్వంలోని ప్రైడ్ ఈస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.10 కోట్ల ప్రభుత్వ సబ్సిడీని పొందింది. కలియాబార్ ఏరియాలో మరో 12.5 ఎకరాల స్థలాన్ని కూడా ఆమె పొందారు. ఇదంతా జరిగింది 2022లో. అప్పుడు ఆ భూమిని వ్యవసాయ భూమిగా వర్గీకరించారు. ఆ తర్వాత ఆ భూమి కేటగిరీ పారిశ్రామిక భూమిగా మారిపోయింది. సీలింగ్ చట్టం కింద ఒక వ్యక్తి లేదా కంపెనీ 11.25 ఎకరాల కన్నా వ్యవసాయ భూమిని కలిగివుండరాదరి క్రాస్ కరంట్ రిపోర్ట్ పేర్కొంది. పైగా ఈ ఏడాది జులై 1న మరో 14 ఎకరాల భూమిని ముఖ్యమంత్రి భార్య కొనుగోలు చేశారు.

రినికి శర్మ నేతృత్వంలోని మీడియా హౌస్ వంద బీఘాలకు పైగా భూమిని కొనుగోలు చేయడమే కాకుండా ఆ ప్రాంతంలో ఆగ్రో పరిశ్రమను నెలకొల్పుతున్నామంటూ ఆహార ప్రాసెసింగ్ శాఖ నుంచి రూ.10 కోట్లు సబ్సిడీకూడా పొందింది. కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ దీని గురించి ట్వీట్ చేయడంతో ఈ వివాదం బయటకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుండి తాము ఎలాంటి సబ్సిడీ పొందలేదని ముఖ్యమంత్రి చెబుతూ వచ్చారు. పైగా ఈ ఆరోపణలు రుజువైతే ఆ మరుసటి రోజే రాజీనామా చేస్తానని అన్నారు. తొలుత స్థానిక మీడియా ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. రాన్రానూ పెద్ద వివాదంగా మారడంతో ఇక దానిపై దృష్టి పెట్టింది.

ఆదివాసీల పేరుతో ఆస్తుల కబ్జా?

ఆదివాసీల పేరుతో ఆస్తులను పెంచుకోవాలని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ భావిస్తున్నారని అంకాలిక్ గణమోర్చాకు చెందిన రాజ్యసభ సభ్యుడు అజిత్ భూయాన్ విమర్శించారు. అక్కడ వున్న ముస్లిములతోపాటు హిందువులు,

మిగతా 7లో

బారాముల్లాలో

ఎదురుకాల్పులు

- ముగ్గురు ఉగ్రవాదులు మృతి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు తీవ్రవాదులు మరణించారు. జిల్లాలోని యురి ప్రాంతంలో హత్లాంగా వద్ద నియంత్రణ రేఖ వెంబడి శనివారం తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. నియంత్రణ రేఖ వద్ద చొరబాటుకు ప్రయత్నిస్తున్న ఉగ్రవాదులను గుర్తించిన భారత సైన్యం అప్రమత్తమై కాల్పులు ప్రారంభించగా, ఉగ్రవాదులతో పాటు సమీపంలోని పాకిస్థాన్ సైనిక పోస్టు నుంచి కూడా ఎదురు కాల్పులు ప్రారంభమయ్యాయి. భారత సైన్యం కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందగా, వారిలో ఇద్దరి మృత దేహాలను స్వాధీనం చేసుకున్నారు. జమ్ముకాశ్మీర్‌లో ఈ వారంలో ఇది మూడో ఎన్‌కౌంటర్. కొన్ని రోజుల క్రితం రాజౌరి, అనంతనాగ్ జిల్లాల్లో ఎన్‌కౌంటర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఈ రెండు ఎన్‌కౌంటర్లలోనూ నలుగురు భద్రతా సిబ్బంది, ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. అనంతనాగ్ జిల్లాలో నాలుగోరోజైన శనివారం కూడా కాల్పులు కొనసాగాయి.

ఇజ్రాయిల్ టు గుంటూరు

- మార్కెట్‌ను ముంచెత్తుతున్న నకిలీ బయోలు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు కేంద్రంగా నకిలీ బయో ఉత్పత్తుల తయారీ, విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇజ్రాయిల్ నుంచి ముడిసరుకు తెప్పించి నకిలీ సేంద్రీయ ఎరువులు, పురుగు మందులు తయారు చేసి విక్రయిస్తున్నారు. దీంతో, రైతులు నష్టపోతున్నారు. బయో ఉత్పత్తుల్లో కీలకమైన కెమికల్స్ అన్నీ ఇజ్రాయిల్ నుంచి గుంటూరు తెప్పించి పలువురు వీటిని తయారు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. తెలంగాణలోని హైదరాబాద్ పరిసరాల్లో కొన్ని కంపెనీలు బయో ఉత్పత్తులకు లైసెన్సులు పొంది అనుబంధ తయారీ కేంద్రాలను గుంటూరు, కర్నూలు జిల్లాల్లో అనధికారికంగా ఏర్పాటు చేస్తున్నాయి. దీనిపై ఇటీవల కాలంలో గుంటూరు విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. గత రెండు నెలల కాలంలో రూ.ఏడు కోట్ల విలువైన బయో ఉత్పత్తులు, ముడిసరుకును విజిలెన్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటికి ఎటువంటి అనుమతులూ లేవని, ఎక్కడో ఒకచోట అనుమతి తీసుకుని గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో విక్రయిస్తున్నారని గుంటూరు ఉమ్మడి జిల్లా విజిలెన్సు ఎస్‌పి కె.ఈశ్వరరావు 'ప్రజాశక్తి'కి తెలిపారు. కాలం చెల్లిన ఉత్పత్తులకు ప్యాకింగ్ మార్చి తిరిగి కొత్త గడువు తేదీని ముద్రించి పలు దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ఈ నెల ఒకటో తేదీన బాపట్ల జిల్లా జె.పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలో ఐదు కోట్ల రూపాయల విలువైన బయో ఉత్పత్తులు, ముడిసరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజుపాలెం, కర్లపాలెం మండలం యాజిలి, కంటెపూడి, యాజిలి, గుంటూరు, గోరంట్ల తదితర ప్రాంతాల్లో జరిపిన తనిఖీల్లో మరో రూ.రెండు కోట్ల విలువైన ఉత్పత్తులను విజిలెన్సు అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురిపై కేసులు నమోదు చేశారు. కాలం చెల్లిన బయో స్టిములేంట్స్‌ను కొత్త లేబుల్స్, స్టిక్కరింగ్ చేసిన బాటిల్స్‌లో అమ్ముతున్నట్లు, కొన్ని బ్రాండ్స్ బయో స్టిము లెంట్స్‌ను ప్రభుత్వ అనుమ తులు లేకుండా అక్రమంగా తయారు చేసి వాటిని అమ్మి రైతులను మోసగిస్తున్నట్లు గుర్తించారు. వ్యవసాయ శాఖాధికారులు పట్టించుకోక పోవడంతో ఈ వ్యాపారం జోరుగా సాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ఉత్పత్తులు విక్రయిస్తే డీలర్లకు కూడా ఎక్కువ రాయితీలు, బహుమతులు ఆఫర్ చేస్తుండడంతో వారు వీటిని రైతులకు ఏదో రూపంలో రైతులకు అంటగడుతున్నారు. దేశంలో 47 రకాల బయో ఉత్పత్తులకు ఆయా రాష్ట్రాల్లో కంపెనీలకు అనుమతి ఉంది. అయితే, 90 కంపెనీలకు చెందిన 416 బయో ఉత్పత్తులు మార్కెట్లో చలామణిలో

గుంటూరు ఆటోనగర్‌లో అధికారులు స్వాధీనం చేసుకున్న బయో ఉత్పత్తులు (ఫైల్ ఫొటో)

మిగతా 5లో

సంపాదకీయం

అంకురం

డిజిటల్ సాంకేతికత మానవ జీవితంలోని ప్రతి అంశానికీ విస్తరించింది. ప్రతి మూలనూ స్పృశిస్తోంది. మన దైనందిన జీవితానికి సాంకేతికత కీలకంగా మారింది. కంప్యూటర్లకు శక్తినిచ్చే ఆపరేటింగ్ సిస్టమ్ నుంచి... స్మార్ట్‌ఫోన్‌లలోని యాప్‌ల వరకూ-సాఫ్ట్‌వేర్ సాంకేతికతే మన దైనందిన చర్యలను నిర్వచిస్తోంది. ఏదైనా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ కానీ, యాప్ కానీ మన అవసరాలకనుగుణంగా పనిచేస్తోందంటే...అందుకు అవసరమైన సోర్స్‌కోడ్ ఆ సాఫ్ట్‌వేర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వుంటుంది. ఇది చాలామంది కంప్యూటర్ వినియోగదారులకు తెలియని, చూడని సాఫ్ట్‌వేర్ భాగం. ఒక ప్రోగ్రాం ఎలా పనిచేస్తుందో, ఎలా పనిచేయాలో నిర్దేశించగల కోడ్ ఇది. మానవ మేధస్సు సృష్టించిన అద్భుత పరిజ్ఞానం ఇది. ప్రొప్రయిటరీ సాఫ్ట్‌వేర్‌లో సోర్స్‌కోడ్‌పై గుత్తాధిపత్యం యజమానికే వుంటుంది. సాఫ్ట్‌వేర్ ప్రపంచంపై దశాబ్దాలుగా కొందరి గుత్తాధిపత్యం కొనసాగుతూ వస్తోంది. డిజిటల్ సాంకేతికత మనిషి జీవితంలోకి చొచ్చుకొచ్చిన తర్వాత... ఈ గుత్తాధిపత్యం నుంచి బయటపడాలనే భావన మొలకెత్తింది. అలా మొలకెత్తిన అంకురమే ఫ్రీ సాఫ్ట్‌వేర్ భావన. 'శాస్త్రం నీ అస్త్రం/ మౌనం శ్మశానం/ అది కాదు జ్ఞానం/ పరీక్షించు సహేతుకంగా/ ప్రసంగించు సాధికారంగా/ సమిష్టి సూత్రం రక్షక విధానం' అంటాడు మహాకవి శ్రీశ్రీ. ఫ్రీ సాఫ్ట్‌వేర్... సాంకేతిక పురోగతి, వినియోగదారు సాధికారత, సామాజిక సమానత్వానికి మూలస్తంభం.

డబ్బు ఖర్చు చేయకుండా ఉచితంగా లభ్యమయ్యే సాఫ్ట్‌వేర్ మాత్రమేకాక... స్వేచ్ఛ అనే భావన చుట్టూ తిరిగే తత్వశాస్త్రం. 'ఏదైనా ప్రయోజనం కోసం ప్రోగ్రామ్‌ను అమలు చేసే స్వేచ్ఛ, ఆ ప్రోగ్రామ్ ఎలా పనిచేస్తున్నదో అధ్యయనం చేసే స్వేచ్ఛ, మన అవసరాలకు తగినట్లుగా మార్చుకునే స్వేచ్ఛ, ఆ సాఫ్ట్‌వేర్‌ను ఎవరికైనా పునఃపంపిణీ చేయగల స్వేచ్ఛ' వుండాలని ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రిచర్డ్ స్టాల్‌మాన్ చెబుతారు. ఈ భావన సోర్స్ కోడ్‌ను వీక్షించడానికి, సవరించడానికి ఎవరినైనా అనుమతించడం ద్వారా, ఆప్టిమైజేషన్ సాఫ్ట్‌వేర్‌పై వున్న యాజమాన్య హక్కు సమస్యకు సృజనాత్మక పరిష్కారాన్ని చూపడానికి అవసరమైన భూమికను ఫ్రీ సాఫ్ట్‌వేర్ సృష్టించింది. లైనక్స్ ఆపరేటింగ్ సిస్టమ్, వెబ్ సర్వర్లు, ఆండ్రాయిడ్ పరికరాలు, మొజిల్లా ఫైర్‌ఫాక్స్, జింప్, బ్లెండర్ వంటి అనేక సాఫ్ట్‌వేర్లకు ఈ సాంకేతికతే ఆధారం. ఈ సాంకేతిక ఆధారంగానే కేరళ 'ఉచిత సాఫ్ట్‌వేర్‌లో ఛాంపియన్'గా నిలిచింది. అంతర్జాతీయ మోడల్‌గా 'స్కూల్‌వికీ' అనే పోర్టల్‌ను తీర్చిదిద్దింది. ఇంటర్నెట్ కనెక్టివిటీలో దేశంలోనే ముందంజలో వుందని యునెస్కో ప్రశంసలు పొందింది. కేరళ విద్యారంగంలో ఉచిత సాఫ్ట్‌వేర్ సాంకేతికతను అనుసంధానం చేయడం ద్వారా సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టింది. రాష్ట్రంలో 15వేలకుపైగా పాఠశాలల్లో ఉచిత సాఫ్ట్‌వేర్‌ను నెలకొల్పడం ద్వారా విద్యారంగానికి సంబంధించి స్థానిక మాధ్యమంలో విస్తృతమైన సమాచారాన్ని నిక్షిప్తం చేసింది. సుమారు 2లక్షల ల్యాప్‌టాప్‌లు ఉచిత సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌తో పనిచేస్తున్నట్లు యునెస్కో నివేదిక స్పష్టం చేసింది. 'ఫ్రీ సాఫ్ట్‌వేర్ ప్రజాస్వామ్యం వైపు ఒక పెద్ద అడుగు. ఆర్థిక, సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా ఎవరినైనా అనుమతిస్తుంది' అంటారు ఫ్రీసాఫ్ట్‌వేర్‌కి చెందిన పీటర్ బ్రౌన్. ఈ భావన సాధ్యమేనని కేరళ ఆచరణలో చూపింది. కేంద్రంతో సహా దేశంలోని అన్ని రాష్ట్రాలూ కేరళ నమూనాను ఆదర్శంగా తీసుకోవాలి. గుత్తాధిపత్య సాఫ్ట్‌వేర్ల ప్రభావం నుంచి బయటపడవచ్చు.

కంప్యూటింగ్ సంస్కృతి నుండి ఉత్పన్నమయ్యే అత్యంత విజయవంతమైన సామాజిక ఉద్యమాలలో ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఒకటి. ఆధునిక సాంకేతికత, స్వేచ్ఛ, ఆవిష్కరణను సమర్థించేలా ఉచిత సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చెందింది. అది డిజిటల్ యుగంలో మానవ విలువలకు ప్రతీక. ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతులైన, సేవాతత్పరులైన ఎందరో ప్రోగ్రామర్ల మేధస్సుతో నడపబడుతోంది. 'మెదడన్నది మనకున్నది/ అది సరిగా పనిజేస్తే/ విశ్వరహ: పేటికా వి/ పాటన జరగక తప్పదు' అంటాడు శ్రీశ్రీ. ఒక్కమాటలో చెప్పాలంటే- వినియోగదార్లను చైతన్యం చేయడం, సాఫ్ట్‌వేర్‌పై కార్పొరేట్ల గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టడంపై ఉచిత సాఫ్ట్‌వేర్ విజయం ఆధారపడి వుంటుంది.

మహనీయుల మాట

ఏ అభిప్రాయాన్ని అయినా తిరస్కరించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. కానీ దాని వ్యక్తీకరణను నిరోధించే హక్కు ఎవరికీ లేదు.

- పెరియార్ ఇ.వి. రామస్వామి, నాస్తికవాది, సంఘసంస్కర్త.

జననం :17.9.1879
మరణం : 24.12.1973

తెలంగాణ సాయుధ పోరాట లక్ష్యం మిగిలే వుంది...

సందర్భం

బి.వి. రాఘవులు

సెప్టెంబరు 17న ప్రధాన రాజకీయ పార్టీలన్నీ సభలు, ఇతర కార్యక్రమాలు జరపడానికి సన్నద్ధం అవుతున్నాయి. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆ రోజును జాతీయ సమైక్యదినంగా విస్తృతంగా వేడుకలు జరపాలని పిలుపు నిచ్చింది. విమోచన దినోత్సవం పేరుతో బిజెపి, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా బహిరంగసభను నిర్వహించనున్నది. కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే రోజు ఎన్నికల శంఖారావంగా భారీ సభ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నది. ఈ సభలో సోనియా గాంధీ తదితర నాయకులు పాల్గొంటారని ప్రకటించింది. ఈ పార్టీలు ఇంత హడావుడి చేయడం వెనక నైజాం ఫ్యూడల్ పాలన నుండి తెలంగాణకు విముక్తి జరిగిన సందర్భాన్ని నెమరు వేసుకోవడం కన్నా, రాబోయే శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న యావ ఎక్కువగా కనిపిస్తున్నది. అందుకే ఈ పార్టీలు ఎవరి రాజకీయ, ఎన్నికల అవసరాలకు తగినట్టు వారు సెప్టెంబరు 17 చారిత్రాత్మక సందర్భాన్ని వ్యాఖ్యానిస్తూ, వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులోను బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత ప్రజా పోరాటానికి మతం రంగు పులిమి దానిని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు చేసిన తిరుగుబాటుగా అబద్ధాలతో, వక్రీకరణతో చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. వీటికి భిన్నంగా కమ్యూనిస్టులు మాత్రమే నిజాం పాలన నుండి హైదరాబాద్ రాజ్య విముక్తి కోసం జరిగిన వీరోచిత రైతాంగ పోరాట వారసత్వాన్ని, వాస్తవాలను ప్రజల ముందుంచుతున్నారు.

సెప్టెంబరు 17ను విలీన దినమని, విమోచన దినమని, నవాబు లొంగిపోయిన దినమని...ఎవరి దృక్పథాలను, అవసరాలను బట్టి వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ వ్యాఖ్యానాలన్నింటిలో కొన్ని వాస్తవాలు ఉండవచ్చు. సెప్టెంబర్ 17న నైజాం సైన్యాలు యూనియన్ సైన్యాలకు లొంగిపోయాయి. హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం జేయడానికి నిజాం అంగీకరించాడు. ఆ రకంగా నిజాం పాలన నుండి హైదరాబాద్ ప్రజలకు విమోచన కలిగింది. ఈ వివరాలతో ఎవరికీ పేచీ ఉండదు. ఈ వివరాలు మాత్రమే ప్రస్తావించుకుంటే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గొప్పతనాన్ని మరుగుపరిచే ప్రయత్నమే అవుతుంది. ఇంకాస్త ముందుకుపోయి బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు సెప్టెంబర్ 17 ప్రత్యేకతను ఆసరా చేసుకుని చేస్తున్న దుష్ప్రచారాలు, వక్రీకరణలు తెలంగాణ రైతాంగ త్యాగాలను అవమానపరుస్తున్నాయి.

హైదరాబాద్ సంస్థాన విలీనం లేక విమోచనతో గానీ ఏ మాత్రం సంబంధంలేని సంఘ్ పరివార్, దాని రాజకీయ సంస్థ అయిన బిజెపి 'విమోచన దినం' గురించి అదే పనిగా గొంతు చించుకుంటున్నాయి. సెప్టెంబర్ 17 గురించి వీరు చేస్తున్న హడావిడి జుగుప్స కలిగిస్తున్నది. ఎవరి నుండి ఎవరు విమోచన పొందారు? విమోచన ఉద్యమానికి పూనుకున్నవారెవరు? దానికి త్యాగాలు చేసినవారెవరు? అంటే గుటకలు మింగుతాయి. వారివద్ద ఒక్కటే సమాధానం ఉంటుంది. నిజాం నవాబు ముస్లిం కాబట్టి, సంస్థానంలోని ప్రజలు అత్యధికులు హిందువులు కాబట్టి, సెప్టెంబరు 17న నిజాం పాలన అంతమయినందున ముస్లిం రాజు నుండి హిందూ ప్రజలకు విమోచన జరిగినట్లు చెపుతున్నది. ఇది ఎంత చవకబారు వాదనో వేరే చెప్పనవసరం లేదు. ఆగస్టు 15 రోజును ఇంగ్లండు రాణి విక్టోరియా పాలన నుండి హిందూ ప్రజలు విమోచన పొందిన దినంగా ప్రకటిస్తే ఎంత వికృతంగా ఉంటుందో తెలంగాణ విమోచన గురించి బిజెపి వాదన కూడా అలాగే ఉంది. హైదరాబాద్ సంస్థానం కన్నా ముందే 1947 అక్టోబర్ 26న కాశ్మీర్ సంస్థానం దేశంలో విలీనమైంది. కానీ బిజెపి కాశ్మీర్‌లో విమోచన సంబరాలను చేయదు. ఎందుకంటే అక్కడ హిందూ రాజు నుండి ముస్లిం ప్రజలు విమోచన పొందినట్లుగా చెప్పాల్సి వస్తుంది. కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన సమరశీల పోరాటం వలన ట్రావెన్‌కోర్ సంస్థానం 1947 జూన్ 30న యూనియన్‌లో విలీనమయ్యింది. బిజెపి భాష్యం ప్రకారం అయితే అక్కడ హిందూ రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరాటంలో పాల్గొన్నారని చెప్పాలి. త్రిపుర సంస్థానం 1949 సెప్టెంబర్ 9న కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన సాయుధ పోరాటం ప్రభావంతో దేశంలో విలీనమైంది. అక్కడ గిరిజన రాజరికానికి వ్యతిరేకంగా గిరిజన ప్రజలు కమ్యూనిస్టుల నాయకత్వాన తిరుగుబాటు చేశారని చెప్పాలి. బిజెపి వీటి గురించి మాట్లాడదు. ఎందుకంటే మత వక్రీకరణలతో వ్యాఖ్యానించడం కుదరదు కాబట్టి.

నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి త్యాగాలు చేసినవారిలో హిందువులున్నారు. ముస్లింలున్నారు. అన్ని మతాల వారున్నారు. గ్రామీణ సమాజంలోని అన్ని కులాలు, వర్గాలవారున్నారు. అన్నిరకాల భాషలవారున్నారు. నిజాం ఫ్యూడల్ పాలన అన్యాయాలు, అక్రమాలు ఏ తరగతినీ వదిలిపెట్టలేదు. సామాజిక వ్యత్యాసాలన్నింటినీ మర్చిపోయి అందరూ ఐక్యంగా ప్రతిఘటించారు. ఈ ఐక్యతను సాధించడంలో దేశవ్యాపితంగా ప్రజ్వరిల్లిన స్వాతంత్ర్యోద్యమంతో ప్రభావితమైన జాతీయవాదులు, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు ముఖ్యపాత్రను పోషించారు. ఈ పోరాటంలో ఆర్‌ఎస్‌ఎస్ ఎక్కడా కనిపించదు. అది దేశంలో పెల్లుబికిన జాతీయోద్యమానికి దూరంగా ఉంది. బ్రిటిష్ ప్రభుత్వానికి బాసటగా నిలిచింది. దేశంలో ఉన్న సంస్థానాధీశులకు అండగా నిలిచింది. అటువంటి ఆర్‌ఎస్‌ఎస్ రాజరిక నిజాం వ్యతిరేక పోరాటంలో ఎక్కడా కనిపించకపోవడం యాదృచ్ఛికం కాదు. ఆనాడు కాంగ్రెస్ కూడా జమీందారీ, సంస్థానాధీశుల ప్రాంతాలలో ఉద్యమాలను నిరుత్సాహపరిచింది. కాంగ్రెస్ పాల్గొనకూడదని నిర్ణయించింది. అందుకే తెలంగాణ పోరాటంలో కాంగ్రెస్ చురుకుగా వ్యవహరించలేకపోయింది. ఒక రాజకీయ సంస్థగా కమ్యూనిస్టు పార్టీ, అలాగే మరికొన్ని అభ్యుదయ శక్తులు నైజాం ఫ్యూడల్ వ్యతిరేక పోరాటాన్ని నిర్వహించాల్సి వచ్చింది. తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని, అశేష త్యాగాలు చేసి ఆ బాధ్యతను నిర్వర్తించింది. ఈ వీరోచిత పోరాట ఫలితమే సెప్టెంబరు 17న నిజాం లొంగుబాటైనా, హైదరాబాదు సంస్థానం విలీనమైనా!

ఫ్యూడల్ నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను అంగీకరించడానికి బిఆర్‌ఎస్‌కుగాని, కాంగ్రెస్‌కుగాని ఇష్టం లేదు. అవి భూస్వాములకు వత్తాసునిచ్చే పార్టీలు. పోరాట కాలంలో గ్రామసీమలలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్‌దార్ల భూములు వేల ఎకరాలను తీసి రైతాంగానికి కమ్యూనిస్టులు పంచిపెట్టారు. కౌల్దార్ల బేదఖళ్ళను అరికట్టారు. వెట్టిచాకిరీని తుదముట్టించారు. ఆడబాపలు, దేవదాసీ వ్యవస్థలను తుదముట్టించారు. కులవివక్షను అడ్డుకున్నారు. ప్రజా ఉద్యమానికి భయపడి పట్టణాలకు పారిపోయిన భూస్వాములు టోపీలు మార్చి సెప్టెంబర్ 17 తర్వాత ధైర్యం తెచ్చుకుని, మిలిటరీ సహాయంతో రైతుల నుండి భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గ్రామాలకు వచ్చారు. రైతాంగం సాధించుకున్న హక్కుల రక్షణ కోసం కమ్యూనిస్టులు 1951 దాకా ప్రతిఘటన కొనసాగించారు. వారి సహాయంతో రైతులు ప్రతిఘటించారు. బడా భూస్వాముల నుండి లక్షలాది ఎకరాలను కాపాడుకోగలిగారు.

కమ్యూనిస్టులను ఖాశీం రజ్వీ నిజాం రజాకార్ల కన్నా దుర్మార్గులుగా సంఘ్ పరివార్ శక్తులు చిత్రీకరిస్తాయి. వారికి రైతులు, కూలీలు, వృత్తిదారులు, దళితులు, మహిళలపై భూస్వాములు, వారి గూండాలు చేసే దౌర్జన్యాలు కనిపించవు. నిజాం ఫ్యూడల్ పాలనలో జమీందార్లు, జాగీరుదార్లు అత్యధికులు హిందువులేనన్న విషయాన్ని వారు చెప్పరు. ఫ్యూడల్ దోపిడీకి మతం రంగు అంటదు అని తెలిసినా, గమనించనట్టు నటిస్తారు. ఎందుకంటే ఫ్యూడల్ దోపిడీకి, అణచివేతకు వత్తాసు పలికే వీరు భూస్వాముల రక్షణకు మత వైషమ్యాలే సమర్థమైన సాధనమని నమ్ముతారు.

నైజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కాదు, ఆర్య సమాజం పోరాడిందని చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేసారు. ఆర్య సమాజ్ హైదరాబాద్ సంస్థానంలో మరాట్వాడా ప్రాంతాలలో ఎక్కువగా పనిచేసింది. శుద్ధి కార్యక్రమాలను, హిందూ మత హక్కుల కోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ హిందూ మత పునరుద్ధరణ కార్యక్రమాలను నిర్వహించింది. ముస్లిం మత చాందస శక్తులు కూడా రజాకార్ల మద్దతుతో చురుకుగా ఉండేవి. ఈ పరిస్థితి మత వైషమ్యాలకు దారి తీసేదిగా ఉండేది. సెప్టెంబర్ 17 అనంతరం ఈ వాతావరణం తీవ్ర మత ఘర్షణలకు దారితీసింది. సుందర్‌లాల్ కమిటీ నివేదిక ప్రకారం ఈ ఘర్షణల్లో 40 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆర్య సమాజ్ ఎప్పుడూ భూస్వాముల జోలికి పోలేదు. వెట్టిచాకిరీ గురించి, ఆడబాపలు, జోగినీ వ్యవస్థ గురించి మాట్లాడలేదు. హిందూ ముస్లిం వ్యత్యాసాన్నే ముందుకు తెచ్చింది. దీనికి పూర్తి భిన్నంగా తెలంగాణలో ప్రజలు కులమతాలతో నిమిత్తం లేకుండా ఐక్యమై ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడినందునే ఎటువంటి మత కలహాలు జరగలేదు. మారణకాండ లేదు. ఇప్పటికి కూడా ఆ మత సామరస్య వాతావరణం కొనసాగడానికి ఆ వారసత్వమే కారణం. అప్పుడు సృష్టించలేని వైషమ్యాలను ఇప్పుడు సృష్టించాలనే దురుద్దేశంతోనే సంఘ్ పరివార్ శక్తులు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్నది.

ఫ్యూడల్ నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను అంగీకరించడానికి బిఆర్‌ఎస్‌కుగాని, కాంగ్రెస్‌కుగాని ఇష్టం లేదు. అవి భూస్వాములకు వత్తాసునిచ్చే పార్టీలు. పోరాట కాలంలో గ్రామసీమలలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్‌దార్ల భూములు వేల ఎకరాలను తీసి రైతాంగానికి కమ్యూనిస్టులు పంచిపెట్టారు. కౌల్దార్ల బేదఖళ్ళను అరికట్టారు. వెట్టిచాకిరీని తుదముట్టించారు. ఆడబాపలు, దేవదాసీ వ్యవస్థలను తుదముట్టించారు. కులవివక్షను అడ్డుకున్నారు. ప్రజా ఉద్యమానికి భయపడి పట్టణాలకు పారిపోయిన భూస్వాములు టోపీలు మార్చి సెప్టెంబర్ 17 తర్వాత ధైర్యం తెచ్చుకుని, మిలిటరీ సహాయంతో రైతుల నుండి భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గ్రామాలకు వచ్చారు. రైతాంగం సాధించుకున్న హక్కుల రక్షణ కోసం కమ్యూనిస్టులు 1951 దాకా ప్రతిఘటన కొనసాగించారు. వారి సహాయంతో రైతులు ప్రతిఘటించారు. బడా భూస్వాముల నుండి లక్షలాది ఎకరాలను కాపాడుకోగలిగారు. అటువంటి భూస్వామ్య శక్తులకు అండగా ఉండే పార్టీలకు ఈ పోరాటం నచ్చుతుందని చెప్పలేము. అందుకే ఈ పార్టీలు కమ్యూనిస్టుల పాత్రను గుర్తించడానికి నిరాకరిస్తాయి.

నైజాం ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం ఆనాడు దేశవ్యాపితంగా ప్రారంభమైన పోరాటాల వెల్లువలో అగ్రభాగాన ఉన్నది. ముఖ్యంగా పున్నప్ర వాయలార్, తెభాగా, వర్లీ, త్రిపుర పోరాటాలు ఈ కోవలోకి వస్తాయి. వీటన్నింటిలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన పాత్ర పోషించింది. ఈ పోరాటాలు, సంస్థానాలన్నీ దేశంలో విలీనం కావాల్సిన భూమికను సృష్టించాయి. భూ సమస్యను, సమాఖ్య రూపం అవసరాన్ని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, కౌల్దారీ రక్షణ చర్యల అవసరాన్ని రాజకీయ ఎజెండాలోకి తెచ్చాయి. ఇటువంటి ముఖ్యపాత్ర కమ్యూనిస్టు పార్టీ పోషించినందునే దేశంలో మొదట జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కమ్యూనిస్టులకు బ్రహ్మరథం పట్టారు. అత్యధిక మెజార్టీలతో ప్రజాప్రతినిధులుగా గెలిపించారు. తెలంగాణలో సైతం అత్యధిక స్థానాలు కమ్యూనిస్టులు పోటీ చేసిన పిడిఎఫ్‌కు దక్కడం యాదృచ్ఛికం కాదు. కమ్యూనిస్టుల గురించి అవాకులు చవాకులు మాట్లాడేవారు, ఇప్పుడు సెప్టెంబర్ 17 వారసత్వం గురించి వెంపర్లాడుతున్న పార్టీలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవడం మంచిది.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నైజాం ఫ్యూడల్ పాలన అంతమొందించి యూనియన్‌లో విలీనం కావడంలో ముఖ్య పాత్ర నిర్వహించి పాక్షిక విజయాన్ని సాధించింది. రైతాంగం పొందిన భూమి అత్యధికం తిరిగి భూస్వాముల స్వాధీనం కాకుండా నిరోధించగలిగింది. అయితే భూస్వామ్య వ్యవస్థ కూకటివేళ్ళతో పెకలించివేయాలన్న లక్ష్యం తెలంగాణ లోను, దేశంలో ఇంకా మిగిలే ఉంది.

/ వ్యాసకర్త సిపిఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు /

సనాతన జపంతో మోడీ ఎన్నికల పాచిక

ప్రస్తుతం

తెలకపల్లి రవి

మత సామరస్యం కోసం మతోన్మాదానికి వ్యతిరేకంగా పనిచేయడం అన్న ఆశయం లౌకిక పక్షాలను ఈ వేదికపై కలిపింది, సమస్యలు పరిష్కరించుకుంటూ సీట్ల పంపిణీపై అవగాహన దిశలో నడుపుతున్నది. ఈ కార్యాచరణే బిజెపిని, మోడీని భయపెడుతున్నది. అందుకే ప్రతిపక్షాలు సనాతన ధర్మాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయని అస్త్రం వదిలి మతపరమైన విభేదాలు పెంచాలనుకుంటున్నారు. మత చాందసాలను, మూఢనమ్మకాలను, దురాచారాలను తప్పక వ్యతిరేకించాల్సిందే గాని ఏ మత విశ్వాసంపైన 'ఇండియా' దాడి చేసే ప్రసక్తి వుండదు. ప్రతిపక్షాల, లౌకిక పార్టీల సమైక్య కదలికతో హడలెత్తిన మోడీ వేసిన పాచిక ఇది. దురాచారాలతో పాటు ఈ దుస్తంత్రాలను కూడా తిప్పికొట్టి ముందుకు సాగడమే ఇందుకు సరైన సమాధానమవుతుంది.

రాజకీయ ప్రత్యర్థులను దెబ్బకొట్టడానికి ఇంకా చెప్పాలంటే వారి...దాడినీ ధాటినీ తట్టుకోవడానికి ఎప్పుడు ఏ అస్త్రం దొరికితే దాన్ని ప్రయోగించడం గొప్ప వ్యూహంగా, సమర్థనీయంగా చలామణి చేస్తుంటారు పాలక నేతలు, మీడియా పండితులు. ప్రతిపక్ష 'ఇండియా' వేదిక సనాతన ధర్మాన్ని నాశనం చేయడానికే పుట్టిందని ప్రధాని నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచార సభలో ప్రకటించడం అలాంటిదే. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో రగులుతున్న ఈ వివాదం నిజానికి మోడీ ప్రాథమిక విధానం, నినాదం. ఆ మాట చెప్పడానికి తిలక్‌నూ గాంధీజీని, వివేకానందుడినీ అడ్డు పెట్టుకోవడం అలాంటి కుటిల నీతి. ఎందుకంటే భారత రాజ్యాంగం 20వ శతాబ్దపు రాజకీయ పత్రమే తప్ప సనాతన ధర్మ పునరుల్లేఖన కాదు. అంతెందుకు మోడీజీ ప్రధానిగా దానిపైన లేదా భగవంతుడిపైన అంత:కరణపైన ప్రమాణం చేయగలరే గాని సనాతన ధర్మంపైన ప్రమాణం చేసే అవకాశమే లేదు. భగవాన్ అని ప్రమాణం చేసినప్పుడు కూడా ఫలానా సనాతన మత విశ్వాస దేవుడిపైన అనే పరిస్థితి అంతకన్నా లేదు. ఇదే ప్రమాణం ఒక సిక్కు లేదా ముస్లిం లేదా క్రైస్తవ ప్రజా ప్రతినిధి చేసినప్పుడు అది వారి దేవుడు లేదా విశ్వాసం ఏదైనా కావచ్చు. మరో హేతువాది చేస్తే అంత:కరణతో ఆగొచ్చు...రాజ్యాంగమే సనాతన ధర్మాన్ని కొలబద్దగా ఎప్పుడో తిరస్కరించింది. కనుక ఇందుకు పెద్ద చర్చ అవసరమే లేదు. ఇక గాంధీజీ, తిలక్ వంటి వారి వారసత్వాన్ని మోడీ ప్రస్తావించడం విషయానికి వద్దాం. నిజంగా తిలక్ మహాశయుడు గాంధీకన్నా ముందు తరంలో అగ్ర నాయకుడు. కార్మికులను సంఘటిత పరిచినవాడు. ఆయన అరెస్టుపై ముంబయి కార్మికులు సమ్మె చేస్తే లెనిన్ అభినందిస్తూ లేఖ రాశారు. తిలక్ గణేష్ ఉత్సవాలను దేశభక్తి రగిలించేందుకు ఉపయోగించారు. భగవద్గీత తనను కర్తవ్య నిర్దేశానికి ఉత్తేజపరిచిందని చెప్పారు. కానీ ఎక్కడా ఆయన కులాల వివక్షను సమర్థించిన దాఖలాలు లేవు. గాంధీజీ కూడా అంతే. పైగా గీతలో చెప్పిన చాతుర్వర్ణ సిద్ధాంతానికి తనవైన భాష్యాలు చెప్పిన గాంధీ అస్పృశ్యత నివారణ ఉద్యమం ఒక గొప్ప లక్ష్యంగా చేసుకున్నారు. సంస్కరణ కోణంలో మరుగుదొడ్లు శుభ్రపరిచే కార్యక్రమం, దళితుల ఆలయ ప్రవేశం వంటివి స్వాతంత్ర్య పోరాటంలో కీలక భాగంగా చేశారు. సనాతన ధర్మం మార్చాల్సిన అవసరాన్ని ఆ విధంగా ఆచరణలో చూపించారు. భగత్ సింగ్ ప్రవేశానికి ముందు జాతీయ సాయుధ విప్లవవాదులు దుర్గాదేవి ముందు ప్రతిజ్ఞ చేస్తుంటే దాన్ని మార్పించారు. ఇందులో ఎక్కడా సనాతన ధర్మ ప్రసక్తి లేదు. స్వాతంత్ర్య పోరాటం తప్ప.

మోడీ మాట, మార్గం వేరే

స్వాతంత్ర్యం కన్నా సనాతన ధర్మం ఇంకా చెప్పాలంటే హిందూ మతమే ముఖ్యమని భావించడం వల్లనే మోడీ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ అందుకు దూరంగా వుండిపోయింది. అందుకు ముస్లిం వ్యతిరేకత ప్రధాన ప్రేరణ అయ్యింది. మత సామరస్యం బోధించిన గాంధీజీ ఆగర్భశత్రువు అయ్యాడు. రామ నామ స్మరణ చేస్తూనే గాంధీజీ ప్రాణం విడిచాడని చెబుతున్న మోడీ ఆయన మామూలుగా చనిపోయినట్టు మాట్లాడటం దారుణం. జీవితమంతా రామ నామ స్మరణ చేసిన గాంధీజీ గాడ్సేకు సనాతన వ్యతిరేకిగా కనిపించాడు గనక దారుణంగా కాల్చి చంపేశాడు. అది కూడా ప్రార్థన చేయబోతుండగా ఆపేసి మరీ చంపాడు. మోడీ అన్నట్టు గాంధీజీ రామ నామ స్మరణతో ఆగలేదు మరి! ఈశ్వర్ అల్లా తేరేనాం అన్నారే? సనాతన ధర్మం కన్నా పరమత ద్వేషం ఎక్కువైన గాడ్సే ఎలా సహిస్తాడు? ఆయన గురువైన వినాయక్ దామోదర్ సావర్కార్ చెప్పింది అదే కదా. గాంధీ, తిలక్ పేర్లు చెప్పే ప్రధాని ఈ వాస్తవాన్ని ఎందుకు మరుగు పరుస్తున్నారు? బిజెపి నేతలు గాడ్సే దేశభక్తి గురించి మాట్లాడటం, సావర్కార్‌ను పోటీ జాతిపితగా పార్లమెంటులో ప్రతిష్టించడం యాదృచ్ఛికం కాదు. ఈ మత ద్వేష భావన కారణంగానే ఉదయనిధి స్టాలిన్ మాటలు అంత తప్పుగా కనిపిస్తున్నాయి. నిజానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత భోజన పథకం సందర్భంగా ఒక దేవాలయంలో వివక్ష చూపి దళితులను రానివ్వకుండా దౌర్జన్యం చేసిన ఘటన ఆయనతో ఈ మాటలనిపించిందని తెలుస్తున్నది.

సనాతనం అంటే ఏమిటి? పురాతనం అంటే పాతది. అధునాతనం అంటే ఆధునికమైంది. కానీ సనాతనం అంటే శాశ్వతత్వం లాంటిది. అనాది. కృష్ణుణ్ణి పూజించేప్పుడు సనాతన అనే పదం కూడా వాడతారు. ఆ కృష్ణుడు కూడా ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే అన్నాడే గాని శాశ్వతంగా ఒకటే వుంటుందనలేదు. అసలు ధర్మమంటే దుష్ట శిక్షణ శిష్ట రక్షణ అని కర్తవ్యం చెప్పాడు. దుష్టం అంటే మనుషులే కాదు పద్ధతులు కూడా. ఆచారాలను పాటించాలనుకున్నా అన్నీ మంచివి కావు, దుర్మార్గమైనవి వున్నాయి గనకే దురాచారాలు అన్నారు. వివేకానందుడిని ఉటంకించిన మోడీజీ ఆయన మతాల మధ్య, శాఖల మధ్య విభేదాలు ఎంత విపత్కరమో చెప్పిన మాట దాటేశారు. విజ్ఞాన శాస్త్రంలో పురోగమనం లేకుండా మూఢాచారాల వెంట పరుగుపెట్టడం వల్లనే భారత దేశం వెనకబడిపోయిందని వివేకానందుడే చెప్పాడు. ఆయనను కూడా తమ జాబితాలో చేర్చుకుంది సంఘ పరివార్. మోడీ అదే చేశారు. ఇక మరీ కీలకమైంది రాజారామ్మోహనరాయ్ వారసత్వం. దేశ పునరుజ్జీవనంలో అగ్రగణ్యుడైన రామ్మోహన్‌రాయ్ సతీసహగమనంపై వీరోచితంగా పోరాడారే గాని సనాతనమని నెత్తిన పెట్టుకోలేదు. దురాచారాల దురాగతాలను తుదముట్టించిన అగ్ని తరంగం వీరేశలింగం కూడా అదే కోవ. ఈ స్వాతంత్ర్య యోధులు, సంస్కర్తల్లో ఎవరైనా సనాతనం గొప్పదని చెప్పారేమో దేశాధినేత చూపించగలరా? 'భూతకాలపు సరీసృపాలను/ పాత రాతియుగంలో పాతెయ్' అన్న శ్రీశ్రీ మాటలను నిజం చేశారు. 'రాజు కట్టిన కోట/ రాణి మెట్టిన తోట/ జిల్లేడు మొలచిందిలే/ పల్లేరు పాకిందిలే అని తొలినాటి సంద్రాలు ఇంకిపోతున్న వైనాన్ని చూపారు (పురిపండా అప్పలస్వామి). వెనకబడితే వెనకేనోయ్ అని గురజాడ అంటే పదండి ముందుకు అని శ్రీశ్రీ పరిగెత్తించారు. ఆ సంస్కర్తల ఆశయ రంగం నీవు నిలిచిన ఈ సంఘం అని నారాయణరెడ్డి వంటి వారు గానం చేశారు. కాలం ముందుకు పోతుంది తప్ప వెనక్కు నడవదు. అనుమానమున్నవారు గడియారం చూసి తెలుసుకోవచ్చు. ముల్లు వెనక్కుపోదని. ఏ సనాతనం అంటూ శాశ్వతంగా వుండదని. అర నిమిషం గడిచేసరికదే నాకు గత శతాబ్ది అన్న మహాకవి మాట అదే. సంఘ సంస్కరణ, స్వాతంత్ర్య పోరాటం, సామ్యవాద భావజాలం త్రివేణీ సంగమంలా ఈ దేశ ప్రజల వికాసానికి, విముక్తికి బాట వేశాయి. చంద్ర మండలానికి పయనించే స్వావలంబనకు కారణమైనాయి. ఇస్రో శాస్త్రజ్ఞులు వ్యక్తిగతంగా పూజలు చేసి వుండొచ్చు గానీ అది కూడా విమర్శలను ఎదుర్కొన్నది.

చందమామపై చంద్రమౌళి పేరా?

బిజెపి ఎం.పి జివిఎల్ నరసింహారావు నాతో ఒక టీవీ చర్చలో ఇస్రో వారి పూజలు సనాతనానికి ఆమోదంలాగా చెప్పడం హాస్యాస్పదమైంది. అయితే అందులోనూ మరో విడ్డూరముంది. పురాణాలు ఈశ్వరుణ్ణి చంద్రమౌళిగా అభివర్ణించాయి. అంటే తలలో చంద్రుడు కలిగివున్నాడని. కాని మానవ చోదిత నౌక ద్వారా చంద్రునిపై దిగిన స్థలానికి మోడీ శివస్థల్ అని నామకరణం చేస్తారు. తలపై వున్నవారు కాలూనడం ఏమిటి? ఇక్కడేమన్నా పొంతన కనిపిస్తుందా? పైగా దేశం తరపున జరిపిన ప్రయోగాన్ని ఒక మతానికే ఎలా ఆపాదిస్తారు? సనాతనం పేరిట హిందూత్వను రుద్దడమే ఇక్కడ రహస్యం. ఇంతకూ సనాతనంలో హిందూత్వ పదం వుందా? సావర్కార్ దాన్ని 1927లో కదా కనిపెట్టింది? అంతా రాజకీయమే. కసిరి బుసకొట్టునాతని గాలి సోక నాల్గు పడగల హైందవ నాగరాజు అని గుర్రం జాషువా హెచ్చరించింది అందుకే, మోడీ సనాతన సమర్థనలో రాజకీయ కోణమదే. మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో దాన్ని రెచ్చగొట్టడానికే ఆయన ఈ ప్రస్తావన తెచ్చారు. దాన్ని సూటిగా తిరస్కరించకపోతే దేశంలో ప్రజాస్వామ్యం, సామాజిక చైతన్యం, మానవత్వం వంటి మాటలకు అర్థమే వుండదు. రాజకీయంగా నేరుగా ఖండించడం నష్టమని సన్నాయి నొక్కులు నొక్కే కొందరు మేధావులు దాన్ని నిరాఘాటంగా అనుమతిస్తే మరెంత ఘోరం జరుగుతుందో తెలుసుకోలేని అజ్ఞానంలో చిక్కుకున్నారు. పరోక్షంగా ఆ శక్తులకు పావులవుతున్నారు మోడీని విశ్వగురువుగా కీర్తించేవారు. ఈ మధ్యనే ఆయన కోరి నెత్తునెత్తుకున్న అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కూడా ఢిల్లీలో జరిపిన చర్చలలోనూ మానవ హక్కుల రక్షణ గురించి క్లాసు పీకారంటే ఏమనాలి? ఇక్కడ చెప్పకుండా వియత్నాంలో మీడియాకు ఆయన ఈ విషయాలు వెల్లడించారు. ఇక అమెరికాలో మత స్వాతంత్ర్యా పరిరక్షణకు పనిచేసే యుఎస్‌సిఆర్‌ఎఫ్ నేరుగానే భారత దేశంలో మత స్వాతంత్ర్యంపై దాడులు జరుగుతున్న పరిస్థితిని ప్రస్తావించింది. మత మార్పిడి నిషేధం, గోరక్షణపై వివాదాలు-బిల్లులు, పౌరసత్వ చట్టాల సవరణలు, స్వచ్ఛంద సంస్థలపై మత కోణంలో ఆంక్షలు వంటి పరిణామాలను కూడా పేర్కొంది. ఇండియాను ప్రత్యేకంగా ఆందోళన కలిగించే దేశంగా పరిగణించాలని సిఫార్సు చేసింది. ఇతరులకు నీతులు చెప్పే హక్కు అమెరికాకు వుందా అనే ప్రశ్న ఒకటైతే పెరిగిన విద్వేష వాతావరణం అంతర్జాతీయంగా భారతీయులకు తలవంపులు తెస్తున్న వాస్తవం మాత్రం నిజం. వివేకానందుడు అమెరికా లోని చికాగో లోనే దేశ ఔన్నత్యాన్ని చాటి సామరస్య సందేశం ఇస్తే మోడీ సర్కారు ఆ వారసత్వాన్ని తలకిందులు చేస్తున్నది. దీన్ని విమర్శనాత్మకంగా ఎదుర్కొనకుండా సన్నాయి నొక్కులు నొక్కితే ప్రయోజనం వుండదు. ఆలోచనాపరులందరికీ శాంతి ప్రియతములందరికీ ఇది నేటి కర్తవ్యం.

'ఇండియా'కు ఆపాదించనేల?

చివరగా రాజకీయ కోణానికి వస్తే డిఎంకె నాయకుడైన జూనియర్ స్టాలిన్ మాట్లాడిన దానిపై 'ఇండియా' వేదికలో రకరకాల అభిప్రాయాలు వుండొచ్చు. ఉదాహరణకు 'ఆప్' ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాను సనాతనవాదాన్ని సమర్థిస్తానన్నారు. ఈ విషయంలో ఏ విధమైన తీర్మానాన్ని గాని విధానాన్ని గాని ప్రకటించింది లేదు. మత సామరస్యం కోసం మతోన్మాదానికి వ్యతిరేకంగా పనిచేయడం అన్న ఆశయం లౌకిక పక్షాలను ఈ వేదికపై కలిపింది, సమస్యలు పరిష్కరించుకుంటూ సీట్ల పంపిణీపై అవగాహన దిశలో నడుపుతున్నది. ఈ కార్యాచరణే బిజెపిని, మోడీని భయపెడుతున్నది. అందుకే ప్రతిపక్షాలు సనాతన ధర్మాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయని అస్త్రం వదిలి మతపరమైన విభేదాలు పెంచాలనుకుంటున్నారు. మత చాందసాలను, మూఢనమ్మకాలను, దురాచారాలను తప్పక వ్యతిరేకించాల్సిందే గాని ఏ మత విశ్వాసంపైన 'ఇండియా' దాడి చేసే ప్రసక్తి వుండదు. ప్రతిపక్షాల, లౌకిక పార్టీల సమైక్య కదలికతో హడలెత్తిన మోడీ వేసిన పాచిక ఇది. దురాచారాలతో పాటు ఈ దుస్తంత్రాలను కూడా తిప్పికొట్టి ముందుకు సాగడమే ఇందుకు సరైన సమాధానమవుతుంది. ఈ దేశ ప్రజలూ ఆ విధమైన సమాధానమే ఇస్తారని ఆశించాలి. ★

మోడీ ప్రాపకం కోసం వెంపర్లాడొద్దు

- ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు స్పష్టీకరణ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో పనిచేయాలని, మోడీ ప్రాపకం కోసం ప్రయత్నిస్తే ప్రజలే తగిన బుద్ధిచెబుతారని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు హెచ్చరించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 947వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ సింటర్ ప్లాంట్ విభాగం కార్మికులు కూర్చున్నారు. వారిని ఉద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, కో-కన్వీనర్ జె.అయోధ్యరాం, నాయకులు రామకృష్ణ మాట్లాడారు. పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత వారం ఢిల్లీలో ప్రధాన రాజకీయ పార్టీల ఉభయ సభలకు చెందిన ఫ్లోర్ లీడర్లను కలిసి ఉక్కు పరిరక్షణ విషయమై విన్నవించామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు నరేంద్ర మోడీకి బి టీమ్‌గా మారడం శోచనీయమన్నారు. వామపక్షపార్టీలు మాత్రమే చిత్తశుద్ధితో ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయని స్పష్టం చేశారు. అధికార, విపక్ష పార్టీలు బిజెపికి అనుకూలంగా వ్యవహరించడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతోందన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ ఉక్కు పోరాటంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కెవి.సత్యనారాయణ. ఉమామహేశ్వరరావు. డిఎస్ఆర్‌సి.మూర్తి, జె.వెంకటేశ్వరరావు, కె.బాబూరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

లోకేష్ ఛాలెంజ్‌కు జగన్ సిద్ధమా?

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిల్క్ డెవలప్‌మెంటు ప్రాజెక్టు వాస్తవాలను చర్చించేందుకు లోకేష్ ఛాలెంజ్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధమా? అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. నిడదవోలు సభలో సిఎం వ్యాఖ్యలపై అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. జగన్ రూ.40 వేల కోట్లు దోచుకున్న ఆర్థిక ఉగ్రవాది అని అన్నారు. చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులకు స్కిల్ డెవలప్‌మెంటు ప్రాజెక్టులో ఒక్క రూపాయి అందినట్లు జగన్ నిరూపించగలరా? అని ప్రశ్నించారు. జైలులో చంద్రబాబును కలిసి పవన్‌కల్యాణ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే.. వైసిపి నేతలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఆయనతోపాటు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర యాదవ్ ఉన్నారు.

రాష్ట్రంలో నియంతృత్వపాలన : సిపిఐ

ప్రజాశక్తి-నెల్లూరు

తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు, ఆశాలు, సర్పంచ్‌లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు చేస్తున్న నిరసనలను పోలీసుల సహాయంతో భగ్నం చేస్తూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నియంతృత్వపాలన సాగిస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగేతర పద్ధతులను అనుసరిస్తూ అరాచక పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా సహకారంతోనే రాష్ట్రంలో వైసిపి దుర్మార్గమైన పాలన సాగిస్తోందని దుయ్యబట్టారు. సిబిఐ అధికారులు ఎంపి అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు వెళ్లినప్పుడు లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని, అరెస్టు చేయడం కష్టమని పోలీసులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను, పౌరహక్కుల సంఘాలను, విద్యార్థి యువజన సంఘాలను కలుపుకొని ప్రజాస్వామ పరిరక్షణ కోసం 26 జిల్లాల్లో ఆది, సోమవారం రౌండ్‌టేబుల్ సమవేశాలు నిర్వహిస్తామన్నారు. అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలి

- తెలంగాణ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి
- చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్
- సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ప్రజాస్వామ్య హక్కులు లేకపోతే ప్రజా ఉద్యమాలు ఉండవని, హక్కుల కోసం పోరాడే వారికి నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారికోత్సవ సదస్సు విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య హక్కుల కోసం, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, భూములపై హక్కుల కోసం తెలంగాణ సాయధ పోరాటం జరిగిందని చెప్పారు. నిజాం నవాబు పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఈ పోరాటం జరిగిందని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య, చాండ్ర రాజేశ్వరరావు, దేవులపల్లి వెంకట్రామయ్య వంటి వారు ఈ పోరాటానికి నాయకత్వం వహించారని చెప్పారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయకపోతే నిజాం నవాబుపై యుద్ధం చేసేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సైన్యంతో సిద్ధమైందన్నారు. తెలంగాణ పోరాటం ఒక పక్క, మరోపక్క ప్రభుత్వ సైన్యం రాకతో భయపడ్డ నవాబు హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారని వివరించారు. ఈ పోరాటంలో పాల్గొనని ఆర్ఎస్ఎస్, బిజెపి చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తోందన్నారు. హిందూ, ముస్లిముల మధ్య జరిగిన గొడవలుగా చిత్రీకరిస్తుందన్నారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మొట్టమొదటిగా బలైంది ముస్లిం వ్యక్తి అని చెప్పారు. ఆర్ఎస్ఎస్, బిజెపిలవి ద్రోహపూరిత చరిత్ర అని, స్వాతంత్రోద్యమానికి, నిజాం వ్యతిరేక పోరాటానికి ద్రోహం చేశాయని విమర్శించారు. ఇప్పుడు ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు పరచకుండా రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి ఆడుతున్న నాటకంలో వైసిపి, టిడిపి, బిజెపి పాత్రధారులని విమర్శించారు. బిజెపి ఇచ్చిన రోడ్డు మ్యాప్‌లో నడుస్తున్నారని అన్నారు. మణిపూర్‌లో జరిగిన దాడులను, ఢిల్లీలో ముఖ్యమంత్రికి లేకుండా కేంద్రం చేసిన చట్టంపై ఈ పార్టీలు మాత్రం మాట్లాడటం లేదన్నారు. ఢిల్లీలో నిరంకుశంగా ఫాసిస్టు విధానాలతో వెళ్తున్న బిజెపిని కూడా ఎదిరించాలని కోరారు. ఢిల్లీలో నియంతృత్వాన్ని బలపరుస్తున్న టిడిపికి రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కావాలంటే ఎలా కుదురుతుందన్నారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు సనాతన ధర్మం వివాదాన్ని కేంద్రం తీసుకొస్తుందన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని రుద్దేందుకు సనాతన ధర్మం గురించి ప్రచారం చేస్తుందని విమర్శించారు. సనాతన ధర్మంలో ఉన్న కుల వ్యవస్థ, స్త్రీలపై అణచివేతను నిర్మూలించాలని ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యల్లో తప్పు లేదని అన్నారు. బానిస, అనాగరిక, అటవిక వ్యవస్థలను పున: నిర్మించేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ నడుం కట్టాయని అన్నారు. వందల ఏళ్లపాటు పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య హక్కులు, పౌర హక్కులు హరించుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే తెలంగాణ పోరాట వారసత్వాన్ని కొనసాగించి, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జె జయరాం తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హేమలత

దేశ సంపద కార్పొరేట్లకు ధారాదత్తం

- సిఐటియు, సిడబ్ల్యుఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు హేమలత

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల వల్ల రైతాంగం, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, అదే సమయంలో దేశ సంపదనంతా కార్పొరేట్లకు కట్టబెట్టే పరిస్థితులు నెలకొన్నాయని సిఐటియు, సిడబ్ల్యుఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు కె.హేమలత అన్నారు. నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సిడబ్ల్యుఎఫ్ఐ జాతీయ సమావేశాల్లో భాగంగా శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. భవన నిర్మాణ రంగం కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్వహించాల్సిన ఉద్యమాలకు సంబంధించిన కార్యాచరణ రూపొందించడం, కార్మికులను చైతన్య పరచడం వంటి అంశాలపై చర్చలు నిర్వహించామన్నారు. కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్, కనీస వేతనాలు, ఇఎస్ఐ వంటివి అమలు కావడం లేదని తెలిపారు. రాబోవు రోజుల్లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశ వ్యాప్తంగా పోరాటాలు చేసేందుకు సమాయత్తం అవుతున్నామన్నారు. 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా కేంద్రం మార్చేసిందని విమర్శించారు. అవి అమలు అయితే కార్మికులపై మరింత భారాలు మోపబడతాయని తెలిపారు. కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను సైతం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబరు తరువాత మరికొన్ని ముఖ్యమైన పోరాటాలు జరగనున్నాయన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రమణరావు, జిల్లా అధ్యక్షులు చాన్‌బాషా, సిఐటియు నాయకులు కెసి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

కన్వెన్షన్‌లో మాట్లాడుతున్న రమాదేవి

ఎన్ఇపితో విద్యకు దూరం

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ (పల్నాడు జిల్లా)

నూతన విద్యా విధానం (ఎన్ఇపి)తో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యార్థినుల కన్వెన్షన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ కె.నవత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రమాదేవి ప్రసంగించారు. విద్య, ఉద్యోగావకాశాలను మెరుగుపర్చాల్సిన విద్యావిధానం, అందుకు భిన్నంగా మహిళలను ఇంటికే పరిమితం చేసేలా ఉందన్నారు. మూడేళ్లపాటు డిగ్రీ కోర్సును చదివించడానికే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న తరుణంలో ఎన్ఇపి పేరుతో నాలుగేళ్ల డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థినులు ఉన్నత విద్యకు దూరమవుతారని తెలిపారు. ప్రేమ, వ్యామోహాలకు గురిచేసే సినిమాలను బ్యాన్‌చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో సనాతన ధర్మంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని, మణిపూర్‌లో ఆడపిల్లలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్యచేయడమే సనాతన ధర్మమా? అని ప్రశ్నించారు. చంద్రయాన్ విజయంలో వంద మంది మహిళా శాస్త్రవేత్తలు భాగస్వాములయ్యారని వివరించారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే, పోరాడే హక్కులు న్నాయని, ప్రస్తుత పాలకులు ఆ హక్కులు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు నిర్బంధిస్తున్నారని, సమస్యలు పరిష్కారం కావాలంటే బానిసత్వానికి తలవంచకుండా పోరాటం చేయాలని కోరారు. ఆడపిల్లలపై హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రతి విద్యార్థిని మహిళా శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు సిహెచ్ పావని, రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్నకుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎం.అశోక్, లయోలా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఈ.వంశీకృష్ణారెడ్డి, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

అక్టోబరు 15 నాటికి 25.42 లక్షల సర్వే రాళ్లు

- అక్రమాలు జరగకుండా విజిలెన్స్‌కు అధికారాలు
- సమీక్షలో మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని 305 గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ యూనిట్లకే జగనన్న భూ హక్కు - భూరక్ష పథకం కోసం వినియోగించే సర్వే రాళ్ల కోసం ఆర్డర్లు ఇస్తున్నామని గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. సచివాలయంలో శనివారం గ్రానైట్ ఫ్యాక్టరీ నిర్వాహకులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. అక్టోబరు 15 నాటికి 25.42 లక్షల సర్వే రాళ్లను అందించాల్సి ఉందని, తొలి దశలో మే 23లోగా 25.80 లక్షల రాళ్లను అందించారని, రెండో విడతలో 26.15 లక్షల సర్వే రాళ్లను జులై వరకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. మూడో దశలో భాగంగా రెండు వేల గ్రామాలకు గానూ 25.42 లక్షల సర్వే రాళ్లను అందించనున్నట్లు పేర్కొన్నారు. తొలిదశలో 653 గ్రామాలకు గానూ 7.3 లక్షల సర్వే రాళ్లు, తుది దశలో 1,347 గ్రామాలకు గానూ 17.42 లక్షల రాళ్లు అందించాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 44.03 లక్షల సర్వే రాళ్లను సరఫరా చేశామని, ఇందుకు గానూ రూ.1153.2 కోట్లు సరఫరాదారులకు చెల్లించినట్లు మంత్రి వెల్లడించారు.

ఫ్యాక్టరీలకు బదులు బయట నుంచి ట్రేడర్లు సర్వే స్టోన్స్ సరఫరా చేస్తున్నారని, తక్కువ రేటుకు ఫ్యాక్టరీల నుంచి కొనుగోలు చేసి ఎపిఎండిసికి సరఫరా చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విధంగా చేయడం వల్ల ఫ్యాక్టరీలకు నష్టం జరుగుతోందని, ఈ పద్ధతిని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించబోమని పెద్దిరెడ్డి పేర్కొన్నారు. గ్రానైట్ ఫ్యాక్టరీల్లో సిద్ధంగా ఉన్న సర్వేరాళ్లను గనులశాఖకు చెందిన ఎడి, డిడిలు పరిశీలించి రికార్డు చేస్తారని, వాటి ఆధారంగా అన్ని ఫ్యాక్టరీలకు సమానంగా స్టోన్స్‌కు ఆర్డర్లు ఇస్తామన్నారు. ఇందులో ఎటువంటి అక్రమాలు జరగకుండా విజిలెన్స్ అధికారులకు కూడా అధికారాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎడి, డిడి స్థాయి అధికారులు ఇష్టారాజ్యంగా సర్వే రాళ్లు సప్లై చేస్తే వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్షా సమవేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (మైన్స్) గోపాలకృష్ణ ద్వివేది, డిఎంజి విజి వెంకటరెడ్డి, గ్రానైట్ యజమానులు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి తెలిపారు. రెండు లక్షల మంది యాత్రికులు వీక్షించేలా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. తిరుమలలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో 1.30 లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లతో పాటు సర్వదర్శనం యాత్రికులకు 24 వేల ఉచిత దర్శన టికెట్లు టిటిడి అందించనుందని చెప్పారు. నడకదారిలో ఆంక్షలు కొనసాగుతాయన్నారు. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో బ్రేక్ దర్శనాలు, సిఫారసు లేఖలను అనుమతించబోమని తెలిపారు.

18 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తిరుమలలో సెప్టెంబర్ 18 నుంచి 26వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 17న రాత్రి 7 నుంచి 8 గంటల వరకు అంకురార్పణం జరగనుంది. ఇందులో భాగంగా శ్రీవారి తరుపున సేనాధిపతి అయిన శ్రీవిష్వక్సేనుల వారు మాడవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అనంతరం ఆలయంలో భూమాతకు ప్రత్యేకపూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటి వాటికి మొలకలొచ్చే వరకు నీరు పోస్తారు. ఆ తరువాత రంగనాయకుల మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు.

రేపు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు

ఈ నెల 18న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. సాయంత్రం 6.15 నుండి 6.30 గంటల మధ్య శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. దీంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.

చంద్రబాబుకు ప్రత్యేక వైద్య బృందం ఏర్పాటు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుకు పది మందితో కూడి ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్య శాఖ శనివారం తెలిపింది. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో చంద్రబాబుపై కేసు నమోదు అనంతరం ఈ నెల 10న తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు తరలించిన విషయం విదితమే. చంద్రబాబు తరుపు న్యాయవాది విజ్ఞప్తి మేరకు చంద్రబాబుకు ఇంటి నుంచి భోజనంతోపాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే నగరంలోని ఒక ప్రముఖ ఆస్పత్రిలో ఆయన కోసం ఒక బెడ్‌ను రిజర్వ్ చేశారు. తాజాగా ఆయన కోసం ఐదురుగు వైద్యులు, ముగ్గురు సిబ్బంది, ఇద్దరు డ్రైవర్లతో బృందాన్ని ఏర్పాటు చేశారు.

ముగ్గురు కౌలు రైతుల ఆత్మహత్య

ప్రజాశక్తి-సి.బెళగల్/చాగలమర్రి, కొత్తపల్లి

దీన్నే మద్దిలేటి

సుధాకర్

దూదేకుల బాషు

అప్పుల బాధ తాళలేక ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో ముగ్గురు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు చేతికందక, అప్పుల భారం మోయలేక పురుగుల మందు తాగి తనువు చాలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం నేలంపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు దూదేకుల బాష (45) తన రెండెకరాల సొంత పొలంతో పాటు మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని ఉల్లి, మిరప, తదితర పంటలు సాగు చేసేవారు. గత కొన్ని సంవత్సరాలుగా పంటలు దక్కకపోవడంతో సాగు నిమిత్తం చేసిన అప్పులకు వడ్డీల భారం అధికమైంది. దీనికి తోడు ఈ నెల 31న నిర్వహించనున్న కుమార్తె పెళ్లికి డబ్బులు సమకూరకపోవడంతో మనోవేదనకు గురయ్యేవారు. ఈ క్రమంలో ఇంట్లోనే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొత్తపల్లి మండలం నందికుంట గ్రామానికి చెందిన మైల సుధాకర్ (37) తన ఎకరా పొలంతో పాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని పలు పంటలు సాగు చేశారు. సాగు నిమిత్తం సుమారు రూ.నాలుగు లక్షలు అప్పు చేశారు. గత ఏడాది అధిక వర్షాల వల్ల, ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. అప్పులు ఎలా తీర్చాలో తెలియక గ్రామ శివారులో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కర్నూలు జిల్లా సి బెళగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందిన దీన్నే మద్దిలేటి (53) మూడేకరాల సొంత పొలంతో పాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని పలు పంటలు సాగు చేశారు. సాగు నిమిత్తం సుమారు రూ.ఐదు లక్షలు అప్పు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పంటలు చేతికందకపోవడంతో రుణభారం అధికమైంది. రుణదాతల ఒత్తిడి తాళలేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా 21న రౌండ్ టేబుల్

మొదటి పేజీ తరువాయి

సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సెప్టెంబరు 21న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం జరపాలని సమావేశం నిర్ణయించింది. సెప్టెంబరు 25న అన్ని జిల్లా కలక్టరేట్ల వద్ద, విజయవాడలో ధర్నాచౌక్‌లో ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు పాల్గొని కరెంటు ఛార్జీలపై ప్రతిఘటనోద్యమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రజానీకానికి వామపక్షపార్టీలు విజ్ఞప్తి చేశాయి.

నిర్భంధంపై తీవ్ర ఖండన

రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు ప్రజలపై భారాలు వేస్తూ మరోవైపు ప్రజల నుండి వస్తున్న అసంతృప్తిని అణిచివేయటానికి నిర్భంధానికి పూనుకుంటోందని, ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతోందని సమావేశం విమర్శించింది. ప్రజలు, కష్టజీవులు, కార్మికులు నిరసన తెలియజేయడానికీ అవకాశం లేకుండా చేస్తోందని, ప్రదర్శనలకు, ధర్నాలకు కూడా అనుమతివ్వడం లేదని తెలిపింది. హాలు మీటింగుకు కూడా అనుమతులు తీసుకోవాలని నిబంధనలు పెడుతోందని, ప్రజాస్వామ్య, పౌర హక్కులను కాలరాచే కేంద్ర బిజెపి బాటలో వైసిపి పయనిస్తోందని, అగ్రిగోల్డ్ బాధితుల దీక్షలు జరగగకుండా భగ్నం చేసిందని తెలిపింది. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబును అరెస్టు చేసిన తీరును ఖండించింది. ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్భంధాన్ని ఆపాలని డిమాండ్ చేసింది.

ప్రయివేట్ చేతుల్లోకి వైజాగ్ పోర్టు ఆస్తులు

- పిపిపిలోకి తాజాగా పోర్టు ఆస్పత్రి సహా ఆరు ఎకరాలు
- రూ.261 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు
- 5 రోజుల్లో ఆమోదం రానుంది : పిపిపి అధికారులు



వైజాగ్ పోర్టు ట్రస్టు ఆస్పత్రి

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ పోర్టు భూములు ఒక్కొక్కటిగా ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయి. పోర్టు ట్రస్ట్ ఆస్తులు పిపిపి ముసుగులో దారాదత్తం అవుతున్నాయి. ఇప్పటికే పోర్టులోని 26 బెర్తుల్లో 11 బెర్తులను పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్ షిప్ (పిపిపి)కి ఇచ్చేశారు. ఇటీవలే ఇంటర్నేషనల్ సంస్థ రహేజా మాల్‌కు రూ.400 కోట్ల విలువైన 17 ఎకరాలను పోర్టు అధికారులు కేవలం రూ.150 కోట్లకే లీజుకు కట్టబెట్టారు. తాజాగా వైజాగ్ పోర్టు ట్రస్ట్ (విపిటి) ఆస్పత్రి ఎకరన్నర సహా, చుట్టూ ప్రాంగణంగా ఉన్న మరో నాలుగున్నర ఎకరాలు కలిపి ఆరు ఎకరాలను పిపిపి కింద బహిరంగ మార్కెట్లో పెట్టాలని పోర్టు అథారిటీ నిర్ణయించింది. ఆస్పత్రిని అభివృద్ధి చేసే పేరిట రూ.261 కోట్లతో పిపిపిలో కేంద్ర ప్రభుత్వానికి తాజాగా పిపిపి విభాగ అధికారులు ప్రతిపాదించారు. పోర్టుకు సంబంధించిన స్థలాలు, బెర్తులన్నిటినీ శరవేగంగా లీజుకు ఇచ్చే దిశగా పిపిపి విభాగం క్రియాశీలంగా పనిచేస్తోంది. నెల రోజుల్లోపే పోర్టు ఆస్పత్రి పిపిపికి ఆమోద ముద్ర లభించనుందని అధికారులు చెప్తున్నారు.

దేశంలో 4 మేజర్ పోర్టు ఆసుపత్రులూ పిపిపిలోనే..

కేంద్రంలోని బిజెపి సర్కారు రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత అత్యంత వేగంగా ప్రభుత్వ రంగ సంస్థలను పిపిపి మోడ్‌లోకి చేర్చి ఆస్తులను ధారాదత్తం చేసే పనిని తీవ్రతరం చేసింది. ఇప్పటికే దేశంలోని జవహర్ లాల్ నెహ్రూ పోర్టు ట్రస్ట్ (జెఎన్‌పిటి), న్యూ మంగలూరు, ముంబయి, కొల్‌కతా ట్యూటికోరన్ పోర్టులకు చెందిన ఆస్పత్రులను, స్థలాలను కేంద్రం పిపిపికి ఇచ్చేసింది. ఇవి టెండర్ల దశలో ఉండగా, వైజాగ్ పోర్టు ట్రస్ట్ ఆస్పత్రి పిపిపి కోసం ప్రతిపాదనలు చేసింది. 15 రోజుల్లో ఆమోదం రానుందని, త్వరలో విపిటి ఆస్పత్రి కూడా టెండర్ల దశకు చేరనుందని పోర్టులోని పిపిపి అధికారులు 'ప్రజాశక్తి'కి వెల్లడించారు.

ఆల్ ఇన్ వన్ రూఫ్

'ఆల్ ఇన్ వన్ రూఫ్' (ఒకే గొడుగు కింద పలు కార్యకలాపాలు) అనే నినాదంతో పిపిపిలో పోర్టు ఆస్పత్రి నిర్మాణం సరికొత్తగా జరగనుందని పిపిపి అధికారులు చెబుతున్నారు. మల్టీ స్పెషాలిటీ, మల్టీ డిసిప్లిన్ 300 బెడ్స్ ఆస్పత్రికి 32 మంది ప్రత్యేక వైద్య నిపుణులతో ముందుకెళ్లనున్నట్లు పేర్కొంటున్నారు.

ఉద్యోగులు, పెన్షనర్లలో ఆందోళన

పోర్టు ఆస్పత్రిని పిపిపిలోకి పెట్టడంపై నగర ప్రజానీకం, పోర్టు ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ.వేల కోట్ల విలువైన పోర్టు స్థలాలను పిపిపి పేర కార్పొరేట్లకు కట్టబెడితే పోర్టు మొత్తం అనతి కాలంలోనే కబ్జాకు గురవుతుందన్న భయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పోర్టు రిటైర్డ్ ఉద్యోగులైన పెన్షనర్లు సుమారు 13,000 మంది, ఉద్యోగులు 2,000 మంది వైద్య సేవల కోసం ప్రస్తుత ఈ ఆస్పత్రిపై ఆధారపడుతున్నారు. పిపిపికి ఇచ్చేశాక ఆస్పత్రిలో సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీం కింద వైద్య సేవలు సిజిహెచ్ఎస్ ఛార్జీలతో వీరందరికీ అందుతాయని పోర్టు యాజమాన్యం చెబుతోంది. విశాఖ వాసులెవరైనా ఈ ఆస్పత్రిలో వైద్యానికి రావొచ్చని, వారికి బహిరంగ మార్కెట్లో ఆయా వైద్య ఖర్చులు ఎలాగైతే ఉంటాయో ఆ విధంగానే ఖర్చులు భరించాల్సి ఉంటుందని వెల్లడించారు.

ఇజ్రాయిల్ టు గుంటూరు

మొదటి పేజీ తరువాయి

ఉన్నట్లు సమాచారం.. కొన్ని కంపెనీలు అనుమతి లేకుండానే ఉత్పత్తులను మార్కెట్లో విడుదల చేస్తున్నాయి. ఏటా రూ.400 కోట్ల వరకు బయో ఉత్పత్తుల వ్యాపారం సాగుతోంది. దీంట్లో, సగానికిపైగా నకిలీ ఉత్పత్తుల వ్యాపారమే జరుగుతున్నట్లు సమాచారం. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో వాణిజ్య పంటలు ఎక్కువగా పండించడం వల్ల ఎరువులు, పురుగు మందుల వినియోగం కూడా ఎక్కువగా ఉంటోంది. బయో ఉత్పత్తుల్లో ఎక్కువగా జిబ్రా లిక్ యాసిడ్ వల్ల పంట కాపు ఏపుగా పెరిగినా దిగుబడి రావడం లేదు. ఒక కంపెనీపై ప్రభుత్వం చర్యలు తీసుకోగానే పేరు మార్చి పరిసరాల్లోనే మరో కంపెనీని ప్రారంభించడం బయో ఉత్పత్తుల తయారీదారులకు పరిపాటిగా మారింది.

స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు సూత్రధారి, పాత్రధారి

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతారని అన్నారు. 'వైయస్ఆర్ కాపు నేస్తం' గురించి మాట్లాడుతూ అర్హులైన 3,57,844 మంది అక్కచెల్లెమ్మలకు రూ.536.77 కోట్ల మేర ఆర్థిక సాయాన్ని విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన నిరుపేద మహిళలకు ప్రభుత్వం ఏటా రూ.15,000 చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.75 వేలు ఆర్థిక సాయాన్ని అందచేస్తోందని సిఎం తెలిపారు.సామాజిక న్యాయాన్ని తమ ప్రభుత్వం ఒక విధానంగా మార్చుకుందని చెప్పారు. తొలుత నిడదవోలు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి ఘనంగా స్వాగతం లభించింది. నిడదవోలు సమీపంలోని సుబ్బరాజుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద ఆయనకు ప్రజా ప్రతినిధులు, అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి ఘనంగా స్వాగతం పలికారు. సిఎంకు స్వాగతం పలికిన వారిలో మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ, కొట్టు సత్యనారాయణ, డాక్టర్ తానేటి వనిత, దాడిశెట్టి రాజా డాక్టర్ కారుమూరి నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

పంటల బీమాను ప్రభుత్వమే అమలు చేయాలి

- రైతు సంఘం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పంటల బీమాను రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేసి రైతులను ఆదుకోవాలని, ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రమేయాన్ని నివారించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిఒ 660ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో నంద్యాలలోని నూనెపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పంటల బీమా ఇన్సూరెన్స్‌లో ప్రయివేట్ కంపెనీలు చొరబడి రైతులకు నష్టం చేసే అవకాశం ఉందన్నారు. 2020-21, 2021-22లో పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వమే పంటల బీమాను అమలు చేసిందని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1800 కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీలకు కడితే రైతులకు చెల్లించింది రూ. 1100 కోట్లు మాత్రమేనని, ఇంకా దాదాపు రూ.700 కోట్లను కంపెనీలు కొల్లగొట్టాయని విమర్శించారు. వాస్తవంగా గత సంవత్సరం కూడా రూ. మూడు వేల కోట్లు పరిహారం రావాల్సి ఉండగా కేవలం రూ.1100 కోట్లు మాత్రమే రైతులకు బీమా కింద చెల్లించారని తెలిపారు. బీమాలో అక్రమాలు జరగకుండా రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం అందాలంటే ప్రయివేట్ కంపెనీల ప్రమేయాన్ని నిలువరించాలని కోరారు. ఫసల్ బీమా పథకంలో రాష్ట్ర ప్రభుత్వం చేరితేనే కేంద్రం వాటా 50 శాతం ఇస్తామని ఒత్తిడి చేసిందని, కేంద్రం ఇచ్చే 50 శాతానికి రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గి రైతుల భవిష్యత్‌ను ఇన్సూరెన్స్ కంపెనీల చేతుల్లో పెట్టి, బాధ్యత నుండి తప్పుకుంటుందని విమర్శించారు. పంట నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగరాణి, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు టి.రామచంద్రుడు, సురేష్, ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, వెంకటేశ్వరరావు, నాయకులు ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి గిట్టుబాటు ధరకై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

- ఎపి కొబ్బరి రైతుల రాష్ట్ర సదస్సు పిలుపు

ర్యాలీ నిర్వహిస్తున్న కొబ్బరి రైతులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలని ఎపి కొబ్బరి రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొబ్బరి రైతు రాష్ట్ర సదస్సు పిలుపునిచ్చింది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని అంబేద్కర్ భవనంలో కొబ్బరి రైతుల రాష్ట్ర సదస్సు శనివారం జరిగింది. కొబ్బరి రైతుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. తొలుత మొలకలు వచ్చిన కొబ్బరికాయలతో అంబేద్కర్ భవనం నుంచి గోకవరం బస్టాండ్ వరకూ కొబ్బరి రైతులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొబ్బరి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం విదేశాల నుంచి కొబ్బరి ఉత్పత్తుల దిగుమతులకు అవకాశం కల్పించడంతో దేశీయంగా కొబ్బరి రైతులకు సరైన ధరలు రావడం లేదన్నారు. పెరిగిన ఖర్చుల రీత్యా ఎకరాకు రూ.40 వేలకుపైగా పెట్టుబడి అవుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మిల్లింగ్ కొబ్బరికి క్వింటాలుకు రూ.10,860, బంతి కొబ్బరి క్వింటాలుకు రూ.11,750 ఏమాత్రమూ రైతుకు గిట్టుబాటు కాదన్నారు. కొబ్బరి రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొబ్బరి సాగయ్యే అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 25న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, ఈ నెలాఖరులోపు అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద నిరసనలు తెలిపి, వినతి పత్రాలు అందించాలని సదస్సు పిలుపునిచ్చింది. బొల్లి రామయ్య అధ్యక్షత వహించిన ఈ సదస్సులో తెప్పల అజయ్‌కుమార్, ఆకుల హరేరామ్, గుర్రాల అప్పారావు పాల్గొన్నారు.

అక్టోబర్ నుంచి 'హోదా' ఉద్యమ కార్యాచరణ

బిజెపిని ఓడించడానికి 'ఇండియా'తో కలిసి పోటీ : చలసాని

ప్రజాశక్తి-గుంటూరు

ప్రత్యేక హోదా కోసం అక్టోబర్ నుంచి వామపక్షాలు, విద్యార్థి, యువజన ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమ కార్యాచరణ చేపడతామని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ తెలిపారు. ఉద్యమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపేది లేదని, హోదా సాధించే వరకూ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గుంటూరులోని సిపిఐ కార్యాలయంలో శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు. హోదా ఇవ్వకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు సాగిలపడుతున్నాయని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇచ్చే పార్టీలను తుక్కుతుక్కుగా ఓడించాలని కోరారు. ఆయా పార్టీలను ఓడించడానికి అవసరం అయితే ఇండియా కూటమితో కలిసి 25 స్థానాల్లోనూ పోటీ చేస్తామని చెప్పారు. చంద్రబాబు అరెస్ట్‌పై ఆయన స్పందిస్తూ కక్షసాధింపు చర్యలపై పెట్టిన దృష్టి హోదాపై పెట్టాలని హితవు పలికారు. విచారణ సక్రమ మార్గంలో చేపట్టాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు ఉస్మాన్ మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా రాష్ట్రాన్ని బిజెపి మోసం చేస్తోందన్నారు. కడప ఉక్కును నిరాకరించడమే కాకుండా, విశాఖ ఉక్కును ప్రయివేటీకరించేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. హోదా కోసం భవిష్యత్‌లో పోరాటాలకు పునరంకితం కావాలని కోరారు. సమావేశంలో ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు పి.వి.మల్లికార్జునరావు, తాటికొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని పాలకులను నిలదీయాలి

- సిపిఎం పోరుయాత్ర బహిరంగ సభలో ఎంఎ గఫూర్

సభలో మాట్లాడుతున్న గఫూర్

ప్రజాశక్తి- కనిగిరి (ప్రకాశం జిల్లా)

ప్రజాసమస్యలు పరిష్కరించని పాలకులను చొక్కా పట్టుకొని నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ పిలుపు నిచ్చారు. నాయకులు ఓట్ల కోసం రూ.పది కోట్లు ఖర్చు చేసి, రూ.100 కోట్లు సంపాదించుకోవాలని చూస్తున్నారు తప్ప, ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సిపిఎం పోరుబాట పాదయాత్రలో భాగంగా కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ సెంటర్లో శనివారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఓట్లు, పదవుల కోసం అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు పొట్లాడుకుంటున్నాయని, ఆ పార్టీల నాయకులకు ప్రజా సమస్యలు పట్టకపోవడం విచారకరమని అన్నారు. ఓట్ల కోసం కాకుండా ప్రజాసమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట పాదయాత్ర నిర్వహిస్తోందని తెలిపారు. వెనుకబడిన జిల్లాగా ప్రకాశం జిల్లాను ప్రకటించడానికి, జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమై 16 సంవత్సరాలైనా నేటికీ పూర్తి కాలేదని, ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి ప్రవాహం సాగుతోందని, కాంట్రాక్టర్ల ప్రయోజనమే ధ్యేయంగా పాలకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల ఆశలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి కుమారుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నీళ్లు చల్లారన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రణాళిక లేకుండా పదవులు కాపాడుకునేందుకే ఆరాటపడుతున్నారని విమర్శించారు. ప్రాజెక్టులు పూర్తయితేనే కరువు పోతుందని, రైతుల ఆత్మలు ఉండవని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమాలని కోరారు. సభకు సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి.కేశవరావు అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాడికి ప్రోత్సాహం ఏదీ?

- కష్టతరంగా మారిన పశువులపెంపకం
- కనుమరుగవుతున్న పాడి పరిశ్రమ
- ఖర్చు బారెడు... ఆదాయంమూరెడంటున్న రైతులు

ప్రజాశక్తి -చాపాడు (కడప)

కడప జిల్లాలో వ్యవసాయం తరువాత కీలకమైన రంగం పాడి పరిశ్రమ, సాగు గిట్టుబాటు కాని పరిస్థితుల్లో 60 శాతం మంది పాడిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. రైతులతో పాటు పేద, మధ్య తరగతి ప్రజలు పాడి ద్వారా జీవనం సాగి స్తున్నారు. పాలను సేకరిస్తూ వాటిని పట్టణాల లోని గృహాలకు, హోటళ్లకు అందిస్తూ వందలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారు. పాడి పరిశ్రమ ద్వారా వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్న వీరికి ప్రభుత్వ సహాయం అంతంత మాత్రమే అని చెప్పవచ్చు.

తగ్గుముఖం పడుతున్న పాల పొంగు

రాష్ట్రంలోనే పాల ఉత్పత్తిలో పేరుగాంచిన చాపాడు మండలం ప్రస్తుతం పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుముఖం పట్టింది. గాంధీ నగరంలో పశువుల సంఖ్య రోజు రోజుకు తగ్గుతోంది. గతంలో ఈ గ్రామంలో అధిక పాల దిగుబడి సాధించడంతో అనేకమార్లు అవార్డు అందుకొంది. ప్రస్తుతం ప్రభుత్వం పాల సేకరణ కేంద్రాలు లేకుండా పోయాయి. వర్షాలు సరిగా పడకపోవడంతో పచ్చిగడ్డి సరిగా లభించడం లేదు. దాణా ఖర్చులు పెరిగాయని ధరలు పెంచాలని రైతులు కోరుతున్నారు. పశవుల దాణా, గడ్డి రేట్లు విపరీతంగా పెరగడంతో పశువుల పోషణ భారం అధికమై, పాడి రైతుల సంఖ్య రోజురోజుకు తగ్గుముఖం పడుతున్నది. 50 కిలోల పశువుల దాణా రూ.1600, ఎకరా వరిగడ్డి రూ.పది వేల వరకు అవుతుండడంతో పాడి రైతులు చాలామంది వెనుకడుగు వేస్తున్నారు.

తగ్గిన సేకరణ కేంద్రాలు..

గత ప్రభుత్వ ఆధ్వర్యంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళా సంఘాల ద్వారా జిల్లాలో 17 ప్రాంతాల్లో పాల సేకరణ కేంద్రాలు కొద్దిరోజులు నడిపి తర్వాత మూత వేశారు. ప్రయివేట్ కేంద్రాల ముందు నిలువలేక పోయాయి. ప్రయివేట్ పాల సేకరణ కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ప్రోత్సాహకం ఉండడంలేదు. గతంలో పాడి పశువులను కొనుగోలు నిర్వహణకు ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వాలు అందించేది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాడి పరిశ్రమకు ఎలాంటి ఆదరణ కనిపించడం లేదు. పాడి రైతుల కంటే పాల సేకరణ చేసే వారికే లాభాలు అధికంగా ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలో ఒక రోజుకు లక్ష లీటర్ల వరకు పాల సేకరణ జరుగుతున్నది. ప్రయివేట్ వ్యాపారులు పాలు వెన్న శాతం ప్రకారం ధరలు నిర్వహిస్తున్నారు. వారు మాత్రం మార్కెట్లో లీటర్ ప్రకారం ధర నిర్ణయించి కల్తీ వ్యాపారంతో కాసులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుతం 10 వెన్న శాతం 10 వస్తే లీటర్ పాల ధర రూ.78 చెల్లిస్తున్నారు. వెన్న శాతం తగ్గితే రూ.50 నుంచి 60లు మాత్రమే రైతులకు అందుతున్నది. 1987లో మండల పరిధిలో ప్రభుత్వం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సహకార ఆధ్వర్యంలో దీనితో ప్రతి గ్రామం నుంచి వేల లీటర్లు మైదుకూరు, ప్రొద్దుటూరు ప్రాంతాల్లోని ప్రభుత్వ పాల కేంద్రాలకు తరలించారు. తర్వాత కాలంలో ప్రయివేట్ పాల కేంద్రాల దాటికి ప్రభుత్వ కేంద్రాలు మూత పడ్డాయి. ప్రస్తుత ప్రభుత్వం నూతన పాల సేకరణ విధానం తీసుకు వచ్చి తిరిగి పాత పద్ధతులు తీసుకురావాలన్న ఆలోచనలో ఉంది. ఉమ్మడి జిల్లాలో సుమారు 6 లక్షల ఆవులు, పశువులు ఉన్నాయి. అధికారికంగా ప్రతి రోజూ ఆరు లక్షల లీటర్ల పాల సేకరణ జరుగుతుంది. ఇప్పటికీ జిల్లాలో పాల ఉత్పత్తులు అత్యధికంగా మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని ఉన్నవి. ప్రయివేట్ కేంద్రాల నుంచి జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పాలతో పాటు మజ్జిగ ఇతర ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామాలలో పాలను కొనుగోలు ఎప్పుడు చేస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పాలసేకరణ కొనసాగితే పది రూపాయలు సంపాదించుకోవచ్చని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

అదానీ డొల్ల కంపెనీకి మారిషస్ షాక్..

- ప్రధాన ఇన్వెస్టర్ ఐఐఎఫ్‌ఎం లైసెన్స్ రద్దు
- ఫైనాన్సీయల్ సర్వీసెస్ కమిషన్ చర్యలు

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితుడిగా పేరున్న గౌతం అదానీ కంపెనీల్లో డొల్ల పెట్టుబడులు పెడుతోన్న కంపెనీల చిట్టాలు బయటపడుతున్నాయి. తాజాగా మారిషస్ కేంద్రంగా పని చేస్తోన్న ఓ సంస్థ అదానీ కంపెనీల్లో అక్రమ పెట్టుబడులు పెడుతూ.. మనీలాండరింగ్‌కు పాల్పడుతోన్న వైనం బట్టబయలయ్యాయి. ఎమర్జింగ్ ఇండియా ఫండ్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఇఐఎఫ్‌ఎం) దొడ్డిదారి పెట్టుబడుల వ్యహారాన్ని గర్తించిన మారిషస్ ఫైనాన్సీయల్ రెగ్యులేటర్ అయినా ఫైనాన్సీయల్ సర్వీసెస్ కమిషన్ (ఎఫ్ఎస్‌సి) ఆ సంస్థపై కఠిన నిర్ణయం తీసుకుందని ఓ ఆంగ్ల పత్రిక కథనం ప్రచురించింది. అదానీ పబ్లిక్ లిస్టెడ్ కంపెనీలలో నిబంధనలకు విరుద్ధంగా పెట్టుబడులు పెట్టిన ఇఐఎఫ్‌ఎం వ్యాపార, పెట్టుబడుల లైసెన్స్‌లను 2022 మేలో రద్దు చేసింది. దీనిపై ఇంకా విచారణ జరుగుతుంది. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ తర్వాత ఇఐఎఫ్‌ఎం, ఇఎం రెసర్జెంట్ ఫండ్ సహా 13 విదేశీ అదానీ ఇన్వెస్టర్లపై మనీలాండరింగ్ యాక్ట్ కింద సెబీ విచారిస్తోంది. అదానీ గ్రూపు కంపెనీల అకౌంట్స్ మోసాలు, కృత్రిమంగా షేర్ల ధరల పెంపునకు పాల్పడుతున్నాయని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక విడుదల చేయడానికి ఎనిమిది నెలల ముందు ఐఐఎఫ్‌ఎం లైసెన్స్ రద్దు అయ్యింది.

ఇఐఎఫ్‌ఎం మనీలాండరింగ్‌కు పాల్పడటం, కార్పొరేట్ గవర్నెన్స్ చట్టాలను సహా అనేక నిబంధనలను ఉల్లఘించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎఫ్ఎస్‌సి నివేదిక పేర్కొంది. "ఫైనాన్సీయల్ సర్వీసెస్ చట్టం, సెక్యూరిటీస్ యాక్ట్, ఫైనాన్సీయల్ ఇంటెలిజెన్స్ అండ్ యాంటీ మనీలాండరింగ్ రెగ్యూలేషన్స్(2003, 2018), మనీ లాండరింగ్, టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ నిరోధానికి సంబంధించిన కోడ్‌లోని వివిధ సెక్షన్లను ఇఐఎఫ్‌ఎం ఉల్లఘించింది. క్లయింట్లు, లావాదేవీల రికార్డులను నిర్వహించడం, అకౌంటింగ్, ఆడిటింగ్ ప్రమాణాలను పాటించకపోవడానికి సంబంధించిన అనేక అవకతవకలను గుర్తించాం. మారిషస్ ఫైనాన్సీయల్ ఇంటెలిజెన్స్, యాంటీ మనీ లాండరింగ్ రెగ్యులేషన్స్ 2003, 2018లను ఉల్లంఘించినందుకు ఐఐఎఫ్‌ఎం దోషిగా నిర్ధారించబడింది." అని మారిషస్ ఫైనాన్సీయల్ రెగ్యులేటర్ ఫైనాన్సీయల్ సర్వీసెస్ కమిషన్ తన రిపోర్ట్‌లో స్పష్టం చేసింది. ఎఫ్ఎస్‌సి రిపోర్ట్ ప్రకారం.. 2018 ఏప్రిల్ నాటికి ఇఐఎఫ్‌ఎంకు చెందిన రెండు మారిషస్ ఫండ్‌లు అదానీ పవర్ లిమిటెడ్‌లో 3.9 శాతం, అదానీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్‌లో 3.86 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌లో 1.73 శాతం చొప్పున వాటాలను కలిగి ఉన్నాయి. ఇఐఎఫ్‌ఎం లైసెన్స్‌ల రద్దుపై అదానీ గ్రూపు ప్రతినిధి స్పందిస్తూ.. స్వతంత్ర వ్యక్తిగత వాటాదారులకు సంబంధించిన విషయాలపై తాము వ్యాఖ్యానించలేమని పేర్కొన్నారు.

అదానీ లిస్టెడ్ కంపెనీల్లో షేర్లను కొనుగోలు చేస్తూ.. కృత్రిమ ధరల పెంపునకు పాల్పడుతోన్న ఎనిమిది విదేశీ ఫండ్‌లలో ఆరు సంస్థలు మాయమయ్యాయని ఇటీవల మింట్ ఓ కథనంలో వెల్లడించింది. 2020లో అదానీ గ్రూప్ కంపెనీలలో విదేశీ సంస్థల హోల్డింగ్‌లపై మార్కెట్స్ రెగ్యులేటర్ దర్యాప్తు ప్రారంభించిన తర్వాత అవి మూతపడటంతో అదానీ కంపెనీల్లో అజ్ఞాత పెట్టుబడులకు మరింత బలం చేకూరినట్లయ్యింది. అదానీ గ్రూప్‌లో రహస్యంగా పెట్టుబడి పెట్టిన ఇద్దరు వ్యక్తులు.. అదానీ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారని ఆర్గనైజ్డ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) మరో రిపోర్ట్‌లో పేర్కొన్న విషయం తెలిసిందే. గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీ సంస్థల్లో పెట్టుబడులు కలిగి ఉన్నారని పేర్కొంది. ఈ వరుస పరిణామాలు, రిపోర్ట్‌లు అదానీ గ్రూపుల్లో జరుగుతోన్న ఆర్థిక అక్రమాలు, కుంభకోణాలకు దర్పణం పడుతోన్నాయని స్పష్టం అవుతోంది.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
SME బ్రాంచ్ (06830), డి.నెం.3-28-1914, 3వ అంతస్తు, 3వ లైన్, బృందావన్ గార్డెన్స్, క్రోమా షో రూమ్ పైన, గుంటూరు-522006. గుంటూరు జిల్లా

స్వాధీనతా ప్రకటన

(APPENDIX-IV) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క రూలు 8(1) అనుసరించి ((స్థిరాస్తి కొరకు)

1) CC ఖాతా నెం. 38529000500, 2) TL ఖాతా నెం. 38095855546, 3) WCTL ఖాతా నెం. 40564803973, 4) FITL ఖాతా నెం. 40565095957, 5) WCTL ఖాతా నెం.- 40565090131, 6) Education Loan ఖాతా నెం. 30944081279, 7)HTL ఖాతా నెం. 30768580971, 8) HTL ఖాతా నెం. 32033450159, 9) HTL ఖాతా నెం. 34777848658, 10) HTL ఖాతా నెం. 35603609859.

ఇందుమూలముగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, SME బ్రాంచ్, గుంటూరు** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **15.06.2023 నాటికి (1) CC రూ.4,29,368/- (నాలుగు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే). 15.06.2023 నాటికి 2) TL రూ.51,50,372/- (యాభై ఒక్క లక్షా యాభై వేల మూడు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే). 15.06.2023 నాటికి 3) WCTL రూ.7,98,266/- (ఏడు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే). 15.06.2023 నాటికి 4) FITL రూ.7,83,538/- (ఏడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే). 15.06.2023 నాటికి 5) WCTL రూ.6,07,081/- (ఆరు లక్షల ఏడు వేల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే). 15.06.2023 నాటికి 6) Education రూ.87,411/- (ఎనభై ఏడు వేల నాలుగు వందల పదకొండు రూపాయలు మాత్రమే). 15.06.2023 నాటికి 7) HTL రూ.1,59,972/- (లక్షా యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే). 15.06.2023 నాటికి 8) HTL రూ.17,07,322/- (పదిహేడు లక్షల ఏడు వేల మూడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే). 15.06.2023 నాటికి 9) HTL రూ.7,86,131/- (ఏడు లక్షల ఎనభై ఆరు వేల నూట ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే). 15.06.2023 నాటికి 10) HTL రూ.4,41,413/- (నాలుగు లక్షల నలభై ఒక్క వేల నాలుగు వందల పదమూడు రూపాయలు మాత్రమే).** పైన తెలిపిన సొమ్ముమీద కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ మరియు అయిన ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి, సదరు అందిన నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: శ్రీ మేడిద అవినాష్, తండ్రి: బాబు రావు,** డి.నెం.8-15-11, 2వ లైన్, మంగళదాస్ నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా-522001. **హామీదారుడు: శ్రీ మేడిద బాబు రావు, తండ్రి: అంకమ్మ,** డి.నెం.8-15-11, 2వ లైన్, మంగళదాస్ నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా-522001 వార్లను కోరుతూ **ది.30.06.2023** న డిమాండ్ నోటీసును జారీ చేసినారు.

అయితే, బ్యాంకు వారు డిమాండు నోటీసు జారీచేసిన తరువాత ఋణగ్రహీత ఎటువంటి అమౌంట్ చెల్లించలేదు. కావున ఋణగ్రహీత/హామీదారుడు చెల్లించవలసిన ప్రస్తుత బకాయి **02.09.2023 నాటికి (1) CC రూ.4,55,313/- (నాలుగు లక్షల యాభై ఐదు వేల మూడు వందల పదమూడు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (2) TL రూ.52,82,311/- (యాభై రెండు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల పదకొండు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (3) WCTL రూ.8,19,032/- (ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (4) FITL రూ.8,04,437/- (ఎనిమిది లక్షల నాలుగు వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (5) WCTL రూ.6,29,124/- (ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల నూట ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (6) Education రూ.88,469/- (ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (7) HTL రూ.1,38,472/- (లక్షా ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (8) HTL రూ.17,03,622/- (పదిహేడు లక్షల మూడు వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (9) HTL రూ.7,69,575/- (ఏడు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (10) HTL రూ.4,35,191/- (నాలుగు లక్షల ముప్పై ఐదు వేల నూట తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ, కాస్ట్, ఛార్జీలు, మొ॥నవి.

ఋణగ్రహీత మరియు హామీదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్సులో 8 & 9 తో చదివే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **ది.11.09.2023 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులుకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **02.09.2023 నాటికి (1) CC రూ.4,55,313/- (నాలుగు లక్షల యాభై ఐదు వేల మూడు వందల పదమూడు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (2) TL రూ.52,82,311/- (యాభై రెండు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల పదకొండు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (3) WCTL రూ.8,19,032/- (ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (4) FITL రూ.8,04,437/- (ఎనిమిది లక్షల నాలుగు వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (5) WCTL రూ.6,29,124/- (ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల నూట ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (6) Education రూ.88,469/- (ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (7) HTL రూ.1,38,472/- (లక్షా ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (8) HTL రూ.17,03,622/- (పదిహేడు లక్షల మూడు వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (9) HTL రూ.7,69,575/- (ఏడు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే). 02.09.2023 నాటికి (10) HTL రూ.4,35,191/- (నాలుగు లక్షల ముప్పై ఐదు వేల నూట తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)** అయిన ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి, **భారతీయ స్టేట్ బ్యాంక్, SME బ్రాంచ్, గుంటూరు** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత'లు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తుల వివరములు

గుంటూరు జిల్లా, గుంటూరు, మంగళదాస్‌నగర్ 2వ లైను, వార్డ్ నెం.8, డోర్ నెం.8-15-11, కొత్త డోర్ నెం.42-9-315, డి.నెం.397/బి లో ఉన్న 150 చ॥గ॥ల నివాస భవనం డాక్యుమెంట్ నెం.213/2002, తేదీ:31.12.2001 ప్రకారం శ్రీ మేడిద బాబు రావు, తండ్రి: అంకమ్మకు చెందినది **హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్ 37'-0", **దక్షిణం:** మున్సిపల్ రోడ్ 36'-5", పడమర: యండ్రపాటి సామ్రాజ్యం 37'-0", **ఉత్తరం:** ఇతరుల ఆస్తి 36'-5"

చరాస్తుల వివరములు

మార్కర్స్ క్లాస్	U-4019 TT BSIV	U-4019 TT BSIV
రిజిస్ట్రేషన్ నెం	AP07TM6962	AP07TM6964
ఛాసిస్ నం	MB1TRKHD0JPAE9088	MB1TRKHD1JRYZ1301
ఇంజిన్ నెం	JBHZ135137	JBHZ431232
వాహనం రంగు	WHITE	WHITE

తేది : 11.09.2023
ప్రదేశం : గుంటూరు
సం/-అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

KVB Karur Vysya Bank Smart way to bank
ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్
11/304, రాజావారి సెంటర్, చెమ్మనగిరి పేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా - 521001.
ఫోన్ నెం.08672 229922, సెల్ నెం. 89781 43183

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.26.09.2023 అనగా మంగళవారం మధ్యాహ్నం 3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షరతులు నిబంధనలు : 1) వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును., 9) ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా॥లో
146894900000770	**తెల్లాకుల నాంచారయ్య,** డి.నెం.20-225-2, పరాసుపేట, చిలకలపూడి పోస్ట్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521002	7	41 గ్రా॥

తేది: 16.09.2023, ప్రదేశం: మచిలీపట్నం
సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

KVB Karur Vysya Bank Smart way to bank
ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్
డి.నెం. 3-43 దగ్గర, వార్డు నెం.3, నేతాజీ వీధి, పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా, పోరంకి ఆంధ్రప్రదేశ్ - 521137. సెల్ నెం.99590 98333

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.29.09.2023 అనగా శుక్రవారం మధ్యాహ్నం 3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షరతులు నిబంధనలు : 1) వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును., 9) ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా॥లో
1463917000241461	**శ్రీ విజయ మాణిక్య రామ ఫణీంద్ర పాలంకి,** జనరల్ మోటర్స్ టెక్నికల్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్, షెడ్ నెం.08, బందర్ రోడ్, జానకి రామయ్య ఎస్టేట్, గంగూరు	1	24.1 గ్రా॥

తేది:16.09.2023, ప్రదేశం: పోరంకి
సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600015. తమిళనాడు, ఇండియా.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-IV స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, (2002 యొక్క యాక్ట్ నం.54) కింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి తనకు అందించిన అధికారాలను ఉపయోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. రుణగ్రహీతలు/హామీదారులకు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని చెల్లించాలని సదరు నోటీసులో పేర్కొనడం జరిగింది. రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, దిగువసంతకందారుడు క్రింద వివరించిన ఆస్తిని సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13 (4) కింద భౌతికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

రుణగ్రహీత/సహ రుణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా మరియు అప్లికేషన్ నం.	బకాయి మొత్తం	ఓటిఎస్ నాటికి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	భౌతిక స్వాధీనతా తేది
AP/VWD/BENZ/A000000314 **శ్రీ. చదలవాడ కెసనబాబు, తండ్రి. శ్రీ.తిరపయ్య, రుణగ్రహీత, శ్రీ. చదలవాడ కుసుమ లీలా. భర్త. కెసనబాబు, సహ రుణగ్రహీత ఆర్/ఒ.. బ్లాక్.నం. సి, ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్/126, జనప్రియ అపార్ట్‌మెంట్స్, రాజ రాజేశ్వరి పేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్. 520003.**	**రూ.36,44,695/-** (ముప్పై ఆరు లక్షల నలభై నాలుగు వేల ఆరు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)	06-09-2021	09.10.2021	12-09-2023

ఆస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం మరియు ఎస్.ఆర్.ఓ.నున్నా పరిధిలోని అంబపురం లో ఉన్న బేరింగ్ ప్లాట్ నం.19, ఆర్.ఎస్-నం.81/4 లో ఖాళీ రెసిడెన్షియల్ సైట్ విస్తీర్ణం 240.0 చ.గ.లు లేదా 200.67 చ.మీ.లు, హద్దులు : తూర్పు: ప్లాట్ నం.30-40.0 అ.లు, పడమర: 33.0 వెడల్పు మార్గం-40.0 అ.లు, ఉత్తరం: 33.0 వెడల్పు మార్గం-54.0 అ.లు, దక్షిణం: ప్లాట్ నం.20-54.0 అ.లు.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తూ, మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు దానిపై వడ్డీతో పాటు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి హెచ్‌హెచ్ఎఫ్ఎల్ చార్జీకి లోబడి ఉంటాయని తెలియజేస్తున్నారు.

ప్రదేశం: విజయవాడ తేది: 17 సెప్టెంబర్, 2023
సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

JM FINANCIAL
జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఐడెంటిఫై నంబర్: U67190MH2007PLC74287
నమోదిత కార్యలయం: 7వ అంతస్తు, సినర్జీ, అప్ప సాహెబ్ మారత్ మార్గ్, ప్రభాదేవి, ముంబై-400025/టి : +91 22 6630 3030, ఎఫ్ : +911 22 6630 3223, www.jmfinancialarc.com
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రోహన్ సావంత్-9833143013 3. సింధూజ పిళ్లై-022-6224 1676

ఇ-వేలం విక్రయ నోటీసు- తాజా అమ్మకం

పిరామల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో దివాన్ హౌసింగ్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది) సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2022 ("సర్ఫేసీ యాక్ట్") యొక్క సెక్షన్ 5(1) (బి) క్రింద లోన్ పూల్ అసైన్ చేయబడిన (క్రింద పేర్కొన్న లోన్లతో సహా) అంతర్లీన తో కలిపి దానిపై క్రెడిట్ చేయబడిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ తో పాటు అన్నీ హక్కులు, టైటిల్ మరియు దానిపై వడ్డీ, జెఎమ్ఎఫ్ ఎఆర్‌సి (జెఎమ్)కి అనుకూలంగా అనుసరించి తేది 29 మార్చి, 2023 నాటి వైడ్ అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ("అసైన్‌మెంట్ అగ్రిమెంట్") అనుసరించి (ఇక్కడ అసైనీగా సూచిస్తారు) జెఎమ్ఎఫ్ ఎఆర్‌సి-అరణ్య-ట్రస్ట్ యొక్క ట్రస్టీ హోదాలో వ్యవహరిసుంది. అసైన్‌మెంట్/సర్వీస్ అగ్రిమెంట్ ప్రకారం అన్ని కార్యాచరణ మరియు విధానాల ప్రక్రియలను సులభతరం చేయడానికి సర్వీస్ ప్రొవైడర్/కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహరించడానికి పిసిహెచ్ఎఫ్ఎల్‌కి అధికారం ఉందని మరియు నియమించబడిందని తెలియజేయడం.

సర్ఫేసీ యాక్ట్, 2002 క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా ఇక్కడ క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ని రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. 'ఎక్కడ ఉందో అక్కడే', "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే" ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే భౌతిక స్వాధీనంచేసుకొన్న దిగువసంతకందారుచే ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్/శాఖ/ రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా - ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (22.08.2023)
1. లోన్ కోడ్ నం.: 10600000424 గుంటూరు (శాఖ), శ్రీనివాసరావు బత్తుల (రుణగ్రహీత), సత్యవతి బత్తుల (సహ రుణగ్రహీత1)	తేది 18-12-2021 రూ.3,33,096/- (మూడు లక్షల ముప్పై మూడు వేల తొంభై ఆరు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-5522403, గుంటూరు, గుంటూరు జిల్లా, గుంటూరు రూరల్, ఎతుకురు పరిధిలు ఎన్.హెచ్.5, సత్యసాయి బాబా గుడి యొక్క ఏరియా ఎదురు మారం వెంకారెడ్డి వెంచర్, మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ఆస్తి విస్తీర్ణం:- ప్లాట్ నం.12ఎ	Rs.950000/-, (తొమ్మిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	Rs. 95000/-, (తొంభై ఐదు వేల రూపాయలు మాత్రమే)	Rs. 261631/-, (రెండు లక్షల అరవై ఒక వేల ఆరు వందల ముపై ఒక రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది: 19.10.2023, ఉ॥11.00గం.ల నుండి మ॥2.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 18.10.2023, సా॥4.00గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి అమ్మకం కొరకు అందించబడిన లింక్ https://www.jmfinancialarc.com/Home/Assetsforsale లేదా https://www.bankauction.in ని చూడండి.

రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సర్ఫేసీ యాక్ట్ క్రింద చట్టపరమైన 30 రోజుల అమ్మకం నోటీసు

పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారు సెక్షన్ 13(2) నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని వేలం తేదీకి ముందు వరకు వచ్చిన వడ్డీతో పూర్తిగా చెల్లించాలని గమనించబడతారు, విఫలమైతే ఏ ఆస్తిని వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏదైనా ఉంటే. రుణగ్రహీత/హామీదారుల నుండి వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందబడింది.

తేది: 17.09.2023
ప్రదేశం: గుంటూరు
సం/-
(అధీకృత అధికారి),
(అరణ్య-ట్రస్ట్)

ఇడి తాత్కాలిక చీఫ్‌గా రాహుల్ నవీన్

న్యూఢిల్లీ : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తాత్కాలిక డైరెక్టర్‌గా 1993 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్‌ఎస్) అధికారి రాహుల్ నవీన్‌ను కేంద్రం శుక్రవారం నియమించింది. కేంద్రం సాయంతో 2018 నవంబర్ నుంచి పదవీకాలం పొడిగింపులతో ఇప్పటి వరకూ పదవిలో ఉన్న సంజయ్ కుమార్ మిశ్రా స్థానంలో నవీన్ వచ్చారు. రెగ్యులర్ డైరెక్టర్ నియామకం వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నవీన్ ఆ పదవిలో కొనసాగుతారని ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నది. మిశ్రా పదవీకాలం సెప్టెంబరు 15తో ముగిసింది. జులైలో సుప్రీంకోర్టు "పెద్ద ప్రజా ప్రయోజనాల" దృష్ట్యా సెప్టెంబరు 15 వరకు పొడిగింపును మంజూరు చేయటంతో ఇప్పటి వరకూ ఆయన ఆ పదవిలో కొనసాగారు. మిశ్రాకు కేంద్రం గతంలో మంజూరు చేసిన రెండు పొడిగింపులు చట్టవిరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఇది జరగటం గమనార్హం.

రెండు సార్లు పొడిగింపులు..

మిశ్రా నవంబర్ 19, 2018న రెండేండ్ల కాలానికి ఈడీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం అతని పదవీకాలాన్ని 2020లో ఒక సంవత్సరం పాటు పొడిగించింది. మిశ్రా పదవీకాలాన్ని ఇకపై పొడిగించవద్దని 2021 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే, ఈడీ, సీబీఐ డైరెక్టర్‌లకు ఐదేండ్ల వరకు పదవీకాలం ఉండేలా కేంద్రం రెండు ఆర్డినెన్స్‌లను ప్రవేశపెట్టింది. ఆర్డినెన్స్‌లో మిశ్రా మరో ఏడాది పాటు కొనసాగేందుకు అవకాశం కల్పించింది.

నూహ్‌లో ఇంటర్నెట్ సేవల నిలిపివేత

- సెక్షన్ 144 విధింపు

చండీఘర్ : హర్యానాలోని నూహ్‌లో మొబైల్ ఇంటర్నెట్ సర్వీసులను, బల్క్ ఎస్‌ఎంఎస్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల పాటు నిలిపివేసింది. నూహ్ హింసాకాండతో సంబంధముందన్న ఆరోపణపై కాంగ్రెస్ ఎమ్మెల్యే మమ్మన్ ఖాన్‌ను అరెస్ట్ చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. శాంతి భద్రతలను కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు తెలిపారు. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఖాన్‌ను అరెస్ట్ చేసి, శుక్రవారం నూహ్ జిల్లా కోర్టులో హాజరు పరిచారు. అల్లర్ల కేసును విచారిస్తున్న హర్యానా సిట్‌కు ఖాన్‌ను రెండు రోజుల కస్టడీ నిమిత్తం పంపేందుకు కోర్టు అనుమతించింది. నూహ్‌లో హింసాకాండను ప్రేరేపించేలా ప్రజలను తప్పుదారి పట్టించి వారిని రెచ్చగొట్టే విధంగా సామాజిన మాధ్యమాలలో పోస్టులు పెట్టిన వారితో ఖాన్ సంప్రదింపులు జరిపారని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

కెనడా - భారత్ వాణిజ్య చర్చలకు బ్రేక్

న్యూఢిల్లీ : కెనడా – భారత్‌ల మధ్య రాజకీయ విభేదాల కారణంగా వాణిజ్య చర్చలకు బ్రేక్ పడింది. ఈ ఏడాది ప్రారంభంలో ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఖలిస్తాన్ వేర్పాటువాదంతో తలెత్తిన సమస్యల వల్ల ఇరుదేశాలు వాణిజ్య ఒప్పందానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు. ఇటీవల ఢిల్లీలో జరిగిన జి – 20 సమావేశాల్లో ప్రధాని మోడీ కెనడా ప్రభుత్వాన్ని విమర్శించారు. ఖలిస్తాన్ మద్దతుదారులు భారత దౌత్య కార్యాలయాలపైనా, ప్రార్థనామందిరాలపైనా దాడి చేయడం, భారతీయుల్ని బెదిరించడం వంటి చర్యలు హింసను ప్రేరేపిస్తున్నాయని, ఈ చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మోడీ అన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారిపై చర్యలు తీసుకోవాలని కెనడా ప్రభుత్వాన్ని ఇటీవల కేంద్రం కోరింది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఇటీవల మీడియాతో మాట్లాడుతూ హింస నిరోధించడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కొద్దిమంది చేసే చర్యలను మొత్తం సమాజానికి ఆపాదించకూడదని ట్రూడో స్పష్టం చేశారు. శాంతియుత నిరసన స్వేచ్ఛను కెనడా ఎల్లప్పుడూ కాపాడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్‌లో జరగాల్సిన వాణిజ్య మిషన్‌ను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు కెనడా వాణిజ్య మంత్రి మేరీ ఎన్జీ తెలిపారు.

ఇండియా నుంచే అధిక వలసలు

- గల్ఫ్ దేశాల వైపు భారతీయుల చూపు
- 2020లో యుఎఇకి అధికం
- తర్వాత స్థానాల్లో యుఎస్, సౌదీలు
- యుఎన్ 'వరల్డ్ మైగ్రేషన్ రిపోర్ట్ 2022'

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ పాలనలో భారత్ నుంచి ఇతర దేశాలకు ఏటికేడు వలసలు పెరిగిపోతున్నాయి. ఈ విషయాన్ని ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలు పలు సందర్భాలలో వెల్లడించాయి. ఇక్కడ నుంచి వెళ్లి ఇతర దేశాల్లో బతుకుతున్న భారతీయుల సంఖ్య ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే అధికంగా ఉన్నది. తాజాగా 'వరల్డ్ మైగ్రేషన్ రిపోర్ట్ 2022'లో ప్రచురించబడిన ఐక్యరాజ్య సమితి (యుఎన్) సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది.

1.79 కోట్ల మంది భారతీయుల వలస..!

యుఎన్ తాజా డేటా ప్రకారం.. 2020లో ప్రపంచవ్యాప్తంగా ఏ దేశంలోనూ లేనంత ఎక్కువ మంది భారత్ నుంచి విదేశాల్లో నివసిస్తున్నారు. దేశంలో జన్మించిన 1.79 కోట్ల మంది ఈ సంవత్సరం మధ్య నాటికి విదేశాల్లో నివసిస్తున్నట్టు తేలింది. రెండో స్థానంలో మెక్సికో (1.12 కోట్ల మంది), మూడో స్థానంలో రష్యా (1.08 కోట్లు)లు ఉన్నాయి. కెనడా (1.05 కోట్లు), సిరియా(85 లక్షలు), బంగ్లాదేశ్ (74 లక్షలు), పాకిస్థాన్ (63 లక్షలు), ఉక్రెయిన్ (61 లక్షలు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

20 ఏళ్ల తర్వాత మారిన రష్యా, భారత్ స్థానాలు

2000 ఏడాదిలో 1.07 కోట్లతో మొదటి స్థానంలో ఉండగా, 79 లక్షలతో భారత్ మూడో స్థానంలో ఉన్నది. 96 లక్షలతో మెక్సికో అప్పుడు కూడా రెండో స్థానంలో ఉన్నది. మళ్లీ 20 ఏళ్ల తర్వాత, అంటే 2020లో ఈ సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా అధిక పెరుగుదలను నమోదు చేసి భారత్ మొదటి స్థానంలో ఉన్నది. ఇక అతిస్వల్ప పెరుగుదలను నమోదు చేసిన రష్యా మూడో స్థానంలో ఉండటం గమనించాల్సిన అంశం.

యుఎఇకి భారతీయులు అధికం.. తర్వాతి స్థానాల్లో యుఎస్, సౌదీ

భారతీయులు పునరావాసం పొందుతున్న దేశాల పరంగా, సమీపంలోని గల్ఫ్ దేశాలు ప్రత్యేకించి అత్యధిక ర్యాంక్‌ను కలిగి ఉన్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) అనుకూలమైన ప్రదేశం (2020లో 34,71,300 మంది భారతీయ వలసదారులు)గా ఉన్నది. సౌదీ అరేబియా (25,02,337 మంది భారతీయులు) మూడో స్థానంలో నిలిచింది. అక్కడ ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండటం దీనికి కారణం. యునైటెడ్ స్టేట్స్ (27,23,764 మంది భారతీయులు) కూడా లక్షల మంది ప్రజలను ఆకర్షించి రెండవ స్థానంలో ఉన్నది. 2020లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం 28.1 కోట్ల మంది అంతర్జాతీయ వలసదారులు నమోదయ్యారు. ఇది 2000లో 17.3 కోట్లుగా, 2010లో 22.1 కోట్లుగా ఉన్నది.

'మోడీ వచ్చిన తర్వాత పెరిగిన వలసలు'

వలసలకు కారణం విద్య, ఉపాధి, మెరుగైన జీవనం వంటివి ప్రధాన కారణాలుగా విశ్లేషకులు చెప్తున్నారు. భారత్‌లో కంటే ఇతర దేశాల్లో ఈ సదుపాయాలు మెరుగ్గా ఉన్న కారణంగానే మనవారు విదేశాల వైపు చూస్తున్నారని అంటున్నారు. మోడీ హయాంలో దేశంలో మెరుగైన సౌకర్యాలే ఉంటే వలసలు ఎందుకు పెరుగుతాయని విశ్లేషకులు, సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఎన్‌డిఎ పాలనలోనే ఈ వలసలు అధికంగా ఉన్నాయనీ, ఇందుకు పైన పేర్కొన్న యుఎన్ గణాంకాలే నిదర్శనమని తెలిపారు. ఇప్పటికైనా దేశంలోని యువతను భావోద్వేగ అంశాల వైపునకు మళ్లించకుండా, వారి శక్తిని, ఆలోచనను దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా తీర్చి దిద్దాలని కేంద్రానికి మేధావులు, సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు.

23న 'జమిలి' కమిటీ తొలి సమావేశం

భువనేశ్వర్ : 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'పై కేంద్రం నియమించిన కమిటీ తొలిసారిగా ఈ నెల 23న సమావేశం కాబోతున్నట్లు ఆ కమిటీకి నాయకత్వం వహిస్తున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తెలిపారు. ఓ ప్రైవేటు యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు భువనేశ్వర్ వచ్చిన ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై వీలైనంత త్వరగా పరిశీలించి సిఫార్సులు చేసేందుకు ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని కేంద్రం నియమించింది. ఈ కమిటీకి రామ్‌నాథ్ కోవింద్ నేతత్వం వహిస్తుండగా.. కమిటీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి, గులాంనబీ ఆజాద్, ఆర్థిక సంఘం చైర్మన్ ఎస్‌కె సింగ్, మాజీ లోక్‌సభ సెక్రటరీ జనరల్ సుభాష్ సి కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ సమావేశాలకు న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రత్యేక ఆహ్వానితుడు కాగా.. న్యాయ వ్యవహారాల కార్యదర్శి నితేన్ చంద్ర ప్యానెల్‌కి కార్యదర్శిగా వ్యవహరిస్తారు. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో సవరణలు, ప్రజాప్రాతినిధ్య చట్టం మొదలైన అంశాలపై సవరణలు, ఏదైనా ఇతర చట్టాలు, నియమాలను పరిశీలించి కమిటీ సిఫారసులు చేస్తుంది. ఈ నెల 18–22 మధ్య పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగబోతున్నాయి. ఆ తరువాత రోజు ఈ కమిటీ సమావేశం కావడం గమనార్హం. అధికారాన్ని కేంద్రీకృతం చేసుకుని, నిరంకుశ విధానాలను అమలు చేసేందుకే జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

తలసరి ఆదాయం పెంచాలి

- ఆర్‌బిఐ మాజీ గవర్నరు రంగరాజన్

హైదరాబాద్ : ప్రపంచంలోనే భారతదేశం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం ప్రశంసనీయమే.. కానీ ప్రస్తుత స్థాయిల నుంచి దేశ ప్రజల తలసరి ఆదాయం పెంచాల్సిన అవసరం ఉందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్, ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి మాజీ చైర్మన్ సి రంగరాజన్ అన్నారు. శనివారం ఇక్ఫాయి 13వ స్నాతకోత్సవం సందర్భంగా రంగరాజన్ మాట్లాడుతూ.. కరోనా, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం తర్వాత భారత భవిష్యత్తు అభివృద్ధికి స్పష్టమైన రోడ్‌మ్యాప్ రూపొందించుకోవడం ద్వారానే వృద్ధి రేటును పెంచుకోగలమన్నారు. 2020లో తలసరి ఆదాయానికి సంబంధించి భారత ర్యాంకు 197 దేశాల్లో 142వ స్థానంలో ఉందన్నారు. ఇది మనం ప్రయాణించాల్సిన దూరాన్ని చూపుతుందన్నారు. ఇప్పుడున్న తలసరి ఆదాయ స్థాయిని బట్టి చూస్తే వేగంగా వృద్ధి చెందడం తప్పా మనకు వేరే మార్గం లేదన్నారు. దేశం రాబోయే రెండు దశాబ్దాలు లేదా అంతకంటే ఎక్కువ కాలంలో నిరంతరం ఏడు శాతం వృద్ధి రేటును నమోదు చేయడం ద్వారానే ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పును సాధించగలమన్నారు. అప్పుడే భారత్ అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ స్థితికి చేరొచ్చన్నారు. ఇందుకోసం నూతన సాంకేతికతలను గ్రహించడంతో పాటుగా నైపుణ్యం కలిగిన మానవశక్తి అవసరం ఉందన్నారు. వృద్ధితోపాటు ఉపాధి పెరగాలన్నారు. అదే విధంగా వృద్ధి లేకుంటే ఉపాధి పెంపుదల నిలకడగా ఉండదన్నారు.

అందుకే కనీసం 7 శాతం స్థిరమైన వృద్ధిని లక్ష్యంగా నిర్దేశించుకోవాలని రంగరాజన్ అన్నారు. దేశం బలమైన ఎగుమతులతో పాటుగా పటిష్టమైన తయారీ రంగం సహా బహుళ అభివృద్ధి వ్యూహంతోనే భారత్ పురోగమించగలదని అభిప్రాయపడ్డారు. ఈ స్నాతకోత్సవానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ఎం జగదీష్ కుమార్ హాజరయ్యారు.

కొత్త కేసులు లేవు

- నిఫాపై కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్

కోజికోడ్ : కేరళలో శనివారం కొత్త నిఫా పాజిటివ్ కేసులేవీ నమోదు కాలేదని ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, వ్యాధి ఇంకా రెండో దశకు రాలేదని మంత్రి తెలిపారు. అధికారులతో సమీక్షా సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం మరో ఐదుగురిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు మంత్రి తెలిపారు. వీరి నమూనాల పరీక్ష ఫలితాలు శనివారం రాత్రి లేదా ఆదివారం వెల్లడికానున్నాయి. చికిత్స పొందుతున్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వెంటిలేటర్‌పై ఉన్న తొమ్మిదేళ్ల చిన్నారి ఆరోగ్య పరిస్థితి కూడా స్వల్పంగా మెరుగుపడిందని మంత్రి తెలిపారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో నిఫా చికిత్సకు అయ్యే ఖర్చును ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయిస్తామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 5 నిఫా కేసులు వెలుగు చూశాయి. 1192 మందిని కాంటాక్ట్ లిస్ట్‌లో చేర్చారు. శనివారం కొత్తగా మరో 97 మందిని చేర్చారు. ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తితో తాను మాట్లాడానని, ఆయన ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళన లేదని మంత్రి తెలిపారు. నిఫా వైరస్ గురించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మంత్రి చెప్పారు. అనంతరం మంత్రి మహ్మద్ రియాజ్ మాట్లాడుతూ నిఫా వార్తలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే అధికారులను సంప్రదించి కచ్చితమైన సమాచారం మాత్రమే తెలియజేయాలని కోరారు.

ఇరాన్‌పై అమెరికా, ఇయు మరిన్ని ఆంక్షలు

వాషింగ్టన్ : ఇరాన్‌కు చెందిన కొంతమంది మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ శుక్రవారం కొత్త ఆంక్షలు విధించారు. ఇరాన్ మొరాలిటీ పోలీసుల అదుపులో వుండి మూడు రోజుల తర్వాత మరణించిన 22 ఏళ్ల మషా అమిని వర్ధంతి సందర్భంగా బైడెన్ ఈ ఆంక్షలను ప్రకటించారు. అమిన్ మరణానికి సంబంధించి 29మంది వ్యక్తులు, సంస్థలపై ఆంక్షలు విధిస్తున్నట్లు అమెరికా ఆర్థిక శాఖలోని విదేశీ ఆస్తుల నియంత్రణా విభాగం శుక్రవారం తెలిపింది. వీరిలో ప్రభుత్వ భద్రతా బలగాల సభ్యులు, ఇరాన్ జైలు శాఖ అధిపతి వున్నారు. ఇరాన్ పారా మిలటరీ రివల్యూషనరీ గార్డ్సుకు సన్నిహితంగా వున్న సెమీ అఫీషియల్ వార్తా సంస్థలైన ఫార్స్, టాస్నిమ్ వార్తా సంస్థలపై కూడా ఆంక్షలు విధించింది. ప్రభుత్వ టెలివిజన్ ఇంగ్లీషు భాషా విభాగమైన ప్రెస్ టివి పై కూడా ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలను జోక్‌గా ఇరాన్ విదేశాంగ మంత్రి హుస్సేన్ అమిరాబ్దుల్లాన్ అభివర్ణించారు. కొన్నాళ్ళ క్రితమే మరణించిన వారి పేర్లు కూడా ఈ జాబితాలో వుంటాయని అదే పెద్ద ప్రహసనమని ఆయన వ్యాఖ్యానించారు. శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న వారిని అదుపులోకి తీసుకోవడమో లేక హతమార్చడంలోనో జోక్యం వున్నందుకు గానూ 13మంది ఇరాన్ అధికారులు, ఇతరులపై విదేశాంగ శాఖ వీసా ఆంక్షలను విధించింది. 25మంది ఇరానియన్లు, ప్రభుత్వ మద్దతు కలిగిన మూడు మీడియా సంస్థలు, ఇంటర్‌నెట్ పరిశోధనా సంస్థపై కూడా ఆంక్షలు విధించినట్లు విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ తెలిపారు. అమెరికా ఇలా ఆంక్షలు విధించడం 13వసారి. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్సు కార్ప్సుకి చెందిన సీనియర్ సభ్యుడితో సహా నలుగురు అధికారులపై ప్రయాణ ఆంక్షలు విధించడంతోపాటు వారి ఆస్తులను స్తంభింపచేస్తున్నామని యురోపియన్ యూనియన్ ప్రకటించింది. టాస్నిమ్ వార్తా సంస్థకు చెందిన నలుగురిపై ఆస్తుల స్తంభన ఆంక్షలు విధించింది.

22 ఏళ్ల మషా అమిని వర్ధంతి దృశ్యం

కొట్టుకుపోయిన లిబియా డ్యామ్‌లపై దర్యాప్తు

డెర్నా : లిబియా జల ప్రళయంలో 11వేల మందికి పైగా మరణించిన, వేలాదిమంది ఆచూకీ గల్లంతు కావడానికి దారి తీసిన రెండు డ్యామ్‌లు కుప్పకూలిన ఘటనపై లిబియా అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. మధ్యధరా సముద్రంలో డేనియల్ తుపానుతో భారీ వర్షాలు కురిశాయి. ఇవి గత వారాంతంలో ఆకస్మిక వరదలకు దారి తీశాయి. ఈ వరదల్లో రెండు డ్యామ్‌లు కొట్టుకుపోయాయి. దాంతో ఒక్కసారిగా విరుచుకుపడిన నీటి ప్రవాహంతో ప్రజలు సముద్రంలోకి కొట్టుకుపోయారు. 1970ల్లో ఈ రెండు డ్యామ్‌లు కట్టారు. డ్యామ్‌ల నిర్వహణకు కేటాయించిన నిధులు, వాటిని ఖర్చు పెట్టిన తీరుపై కూడా దర్యాప్తు జరుపుతున్నారు. ఘటన జరిగి వారం రోజులు కావస్తున్నా ఇంకా సముద్రం నుండి మృతదేహాలు కొట్టుకురావడం దురదృష్టకరమని డాక్టర్స్ విత్అౌట్ బోర్డర్స్‌కి చెందిన అత్యవసర విభాగం అధిపతి క్లేయిర్ నికొలెట్ వ్యాఖ్యానించారు. తమ కుటుంబాలను పోగొట్టుకున్న వారికి మానసిక మద్దతు అవసరమని, పెద్ద ఎత్తున సహాయక చర్యలు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. మృతదేహాలను ఖననం చేయడం పెద్ద సవాలుగా మారిందని అన్నారు. ఈ దశలో చెలరేగే అంటువ్యాధుల పట్ల అధికార యంత్రాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. కొట్టుకుపోయిన రెండో ప్రపంచ యుద్ధ కాలం నాటి పేలుడు పదార్థాల పట్ల కూడా సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

4 నుంచి బ్రిటన్ వీసా ఫీజు పెంపు

లండన్ : ప్రతిపాదిత వీసా ఫీజు పెంపు అక్టోబరు 4 నుంచి అమల్లోకి వస్తుందని బ్రిటీష్ ప్రభుత్వం ప్రకటించింది. ఆరు మాసాల్లోపు విజిట్ వీసాకు ప్రస్తుతమున్న ధర కంటే 15 యూరోలు ఎక్కువ ఖర్చు అవుతుంది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా వచ్చే పర్యాటకులకు విద్యార్థి వీసాలు 127యూరోలు పెరగనుంది. ఈ మేరకు పార్లమెంట్‌లో బిల్లును శుక్రవారం ప్రవేశపెట్టారు. కొత్త చార్జీల ప్రకారం ఆరు మాసాల్లోపు విజిట్ వీసాలకు వ్యయం 115యూరోలు కాగా, బ్రిటన్‌కు వెలుపల నుంచి వచ్చే విద్యార్థి వీసాకు దరఖాస్తు ఫీజు 490 యూరోలకు పెరగనుంది. దేశ ప్రభుత్వ రంగ వేతన పెంపును ఎదుర్కొనేందుకు వీసా దరఖాస్తుదారులు చెల్లించాల్సిన ఫీజును గణనీయంగా పెంచుతున్నట్లు జులైలో ప్రధాని రిషి సునాక్ ప్రకటించారు. విద్యార్థుల ఫీజులు, నేషనల్ హెల్త్ సర్వీస్‌కి చెల్లించే ఆరోగ్య సర్‌ఛార్జీలు పెరుగుతాయని తెలిపారు. ఈ దేశానికి వచ్చే వలసదారులు వీసాల కోసం, ఇమ్మిగ్రేషన్ హెల్త్ సర్‌ఛార్జి (ఐహెచ్ఎస్) కోసం చెల్లించే చార్జిలు పెంచుతున్నట్లు చెప్పారు. వీటివల్ల వంద కోట్ల యూరోలకు పైగా మొత్తం సమకూరుతుంది.

జాత్యహంకార పోలీస్ అధికారిని తొలగించాలి

జాహ్నవి మృతి కేసులో ఆన్‌లైన్ పిటీషన్‌కు విశేష స్పందన



కందుల జాహ్నవి   డానియల్ ఆర్డర్

వాషింగ్టన్ : అమెరికాలో మరణించిన భారత విద్యార్థిని కందుల జాహ్నవికి న్యాయం చేయాలని ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. ఆమె మృతి గురించి చులకనగా మాట్లాడిన సీటెల్ పోలీస్ అధికారి డానియల్ ఆర్డర్‌ను విధుల నుంచి తొలగించాలని ఆన్‌లైన్ పిటీషన్ ప్రారంభమయింది. వేలాది మంది పిటీషన్‌పై సంతకం చేశారు. ఆర్డర్‌ను విధుల నుంచి తొలగించాలని, ఆయన చర్యలు ప్రజాభద్రతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా లేవని పిటీషన్‌దారులు తెలిపారు. ఆర్డర్‌పై చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే పోలీస్ వ్యవస్థపై మళ్లీ నమ్మకాన్ని పునరుద్ధరించగలరని ఉన్నతాధికారులకు పిటీషన్‌దారులు విజ్ఞప్తి చేశారు.

జాహ్నవి మృతిపై పోలీస్ అధికారి డానియల్ ఆర్డర్ చులకనగా మాట్లాడినట్లు వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ సీటెల్ పోలీస్ ఆఫీసర్స్ గిల్డ్ ఒక ప్రకటన విడుదల చేసింది. వీడియోలో వినిపిస్తున్న ఆర్డర్ వ్యాఖ్యలు జాహ్నవిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు కావని తెలిపింది. ఆర్డర్ వ్యాఖ్యలకు సంబంధించి వైరల్‌గా మారిన వీడియోలో సంభాషణలు పూర్తిగా లేవని చెప్పింది. 'వైరల్ అయిన దృశ్యాలు బాడీక్యామ్ వీడియో రికార్డ్ చేసినవి. ఆ సంభాషణల్లో ఒకవైపు మాత్రమే బయటికొచ్చింది. అందులో ఇంకా చాలా వివరాలున్నాయి. అవి ప్రజలకు తెలియవు. పూర్తి వివరాలు తెలియకపోవడంతో అక్కడ అసలేం జరిగిందో చెప్పడంలో మీడియా విఫలమైంది' అని గిల్డ్ ప్రకటనలో తెలిపింది. తన వ్యాఖ్యలు జాహ్నవిని ఉద్దేశించినవి కావని, న్యాయవాదులను ఉద్దేశించి చేసినవని అని ఈ ప్రకటనలో డానియల్ చెప్పారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు కోర్టుల్లో న్యాయవాదుల వాదనలు ఎంత హాస్యాస్పదంగా ఉంటాయో గుర్తొచ్చి నవ్వానని డానియల్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కందుల జాహ్నవి ఈ ఏడాది జనవరి 23న సీటెల్‌లో పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఢీకొని మరణించింది. జాహ్నవి మృతి గురించి ఆర్డర్ వ్యాఖ్యల వీడియో ఈ నెల 14న వెలుగులోకి వచ్చింది. అప్పటి నుంచి నిరసనలు కొనసాగుతున్నాయి.

18 మంది ఎన్‌జిఓ సిబ్బంది అరెస్టు

- మత మార్పిడులకు పాల్పడినందుకే అరెస్టు చేశామన్న తాలిబన్లు

కాబూల్ : ఆఫ్ఘనిస్థాన్‌లో మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలను దూరం చేసిన తాలిబన్లు తాజాగా ఒక అంతర్జాతీయ ఎన్‌జిఒకు చెందిన 18 మంది సిబ్బందిని అరెస్టు చేశారు. వీరిలో ఒక అమెరికన్ మహిళ కూడా ఉన్నారు. దేశంలో సహాయం చేయడానికి వచ్చిన ఎన్‌జిఒ సిబ్బందిని అరెస్టు చేయడంతో తాలిబన్లపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమ సంస్థ సిబ్బందిని అరెస్టు చేసినట్లు ఇంటర్నేషనల్ అసిస్టెన్స్ మిషన్ (ఐఎఎం) ధ్రువీకరించింది. ఘోర్ రాష్ట్రంలో ఉన్న తమ కార్యాలయం నుంచి సిబ్బందిని అరెస్టు చేసి కాబూల్‌కు తరలించినట్లు తెలిపింది. ఎన్‌జిఒ సిబ్బందిని అరెస్టు చేసినట్లు తాలిబన్ల ప్రభుత్వ ప్రతినిధి కూడా అంగీకరించారు. ఐఎఎం బృందాన్ని తమ భద్రతా, ఇంటెలిజెన్స్ దళాలు కొంతకాలంగా గమనిస్తున్నాయని చెప్పారు. ఎన్‌జిఒ సిబ్బంది మత మార్పిడులకు పాల్పడుతున్న కారణంగానే వారిని అరెస్టు చేశామని తెలిపారు. ఈ ఆరోపణలను ఐఎఎం తీవ్రంగా ఖండించింది. తమ సంస్థ మత విలువల ఆధారంగానే స్థాపించబడినా ఎలాంటి రాజకీయ, మత విశ్వాసాల ప్రకారం సహాయం చేయదని, ప్రచారం చేయదని ఐఎఎం స్పష్టం చేసింది.

నేషనల్ దళిత్ సమ్మిట్ రూపొందించిన మేనిఫెస్టోను ఆవిష్కరిస్తున్న నేతలు

దళిత సమస్యలపై డిసెంబర్ 4న పార్లమెంట్ మార్చ్

- కోటి సంతకాల సేకరణ
- వ్యవసాయ కార్మిక, దళిత సంఘాల నేతలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై డిసెంబర్ 4న పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తామని వ్యవసాయ కార్మిక, దళిత సంఘాల నేతలు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఆగస్టు 26, 27ల్లో జరిగిన నేషనల్ దళిత్ సమ్మిట్ రూపొందించిన మేనిఫెస్టోను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరిస్తామన్నారు. రాష్ట్రస్థాయి సదస్సులు నిర్వహిస్తామన్నారు. శనివారం నాడిక్కడ ఎఐఎడబ్ల్యుయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేతలు దళిత్ సమ్మిట్ అమోదించిన డిక్లరేషన్ ను విడుదల చేశారు. ఎఐఎడబ్ల్యుయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. విజయరాఘవన్, బి.వెంకట్, దళిత్ శోషణ్ ముక్తి మంచ్ ఉపాధ్యక్షురాలు సుభాషిణి అలీ మాట్లాడుతూ మోడీ హయాంలో ప్రతి రంగంలో దళితులపై జరుగుతున్న దాడులను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్యమైన అంశంగా లేవనెత్తుతామని తెలిపారు. వ్యవసాయ కూలీల్లో 60 శాతం మంది దళితులేనని, భూమిలేని వ్యవసాయ కార్మికులను మోడీ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని అన్నారు. ఉపాధి హామీ పథకానికి ఆటంకం కలిగిస్తుందని విమర్శించారు. బిజెపి విధానాల వల్ల ఉన్నత విద్యారంగంలో దళిత విద్యార్థులు తీవ్ర వేధింపులను ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. నూతన జాతీయ విద్యా విధానం దళితులు, ఇతర పేద వర్గాలకు విద్యావకాశాలను మరింత దూరం చేస్తుందని తెలిపారు. మనువాదం, హిందూయిజంపై ఆధారపడిన బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపు నిచ్చారు.మిగులు భూమిని దళితులకు పంచాలని డిమాండ్ చేశారు. దళితులకు కేటాయించిన భూమిలో ఆక్రమణలపై విచారణ జరిపి రికవరీ చేసేందుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో కమిషన్‌ను నియమించాలని నాయకులు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో డిఎస్ఎంఎం ప్రధాన కార్యదర్శి రామచంద్రడోమ్, గుల్జార్ సింగ్ గోరియా (బికెఎంయు), ఎన్. సాయి బాలాజీ (ఎఐఎఆర్ఎల్ఎ), రామ్ మూర్తి (ఎఐడిఆర్ఎం), అసిత్ గంగూలీ (ఎఐఎస్ కెఎస్), ధర్మేందర్ (ఎఐఎకెఎస్ యు), ఆదికందా (ఎన్సిడిహెచ్ఆర్), విక్రమ్ సింగ్ (ఎఐఎడబ్ల్యుయు) తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలో మూడు నెలల్లో 179 మంది చిన్నారులు మృతి

ముంబై: మహారాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు నెలల్లో 179 మంది చిన్నారులు మరణించారు. వైద్యాధికారులతోపాటు స్థానిక నేతలు దీనిపై ఆందోళన వ్యక్తం చేశారు. శిశు మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మహారాష్ట్రలోని నందుర్‌బార్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత మూడు నెలల్లో 179 మంది చిన్నారులు చనిపోయారు. జూలైలో 75 మంది పిల్లల మరణాలు నమోదయ్యాయి. ఆగస్టులో ఈ సంఖ్య 86కు పెరిగింది. సెప్టెంబర్‌లో ఇప్పటి వరకు 18 మంది చిన్నారులు చనిపోయారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణలో నిర్లక్ష్యం, సరైన వసతులు లేకపోవడంపై స్థానిక ఎమ్మెల్యే అంశా పాడ్వీ మండిపడ్డారు. సరిపడా వనరులు లేకపోవడం, వైద్య సిబ్బంది కొరత కారణంగా చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. బాలింతలు, నవజాత శిశువుల జీవితాలతో రాష్ట్రప్రభుత్వం చెలగాటమాడుతున్నదని విమర్శించారు. సుమారు 200కు చేరిన చిన్నారుల మరణాలపై వైద్యాధికారులు వివరణ ఇచ్చారు. 80 శాతం మరణాలు 0–28 రోజుల వయసున్న శిశువులవేనని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఎం సావన్ కుమార్ తెలిపారు. గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో అత్యధిక పోషకాహార లోపం ఉందని చెప్పారు. నెలలు నిండకుండానే పుట్టడం, తక్కువ బరువుతో పుట్టడం, పాముకాట్లు, ప్రసవ సమయంలో సెప్సిస్, శ్వాసకోశ వ్యాధులు, ఇంటి వద్ద ప్రసవాలు, సకాలంలో వైద్యం అందకపోవడం వంటి అనేక కారణాలున్నాయని చెప్పారు. చిన్నారుల మరణాలను తగ్గించేందుకు 84 రోజుల లక్ష్యం పేరుతో ఒక మిషన్ చేపట్టినట్లు సావన్ కుమార్ తెలిపారు.

విద్వేషపూరిత ప్రసంగాలు చేయకూడదు

- మద్రాస్ హైకోర్టు

చెన్నై : సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై మద్రాస్ హైకోర్టు స్పందించింది. భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కే.. కానీ ఆ హక్కుతో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకూడదని వ్యాఖ్యానించింది. ఇటీవల స్థానిక ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన సదస్సులో మంత్రి ఉదయనిధి మాట్లాడుతూ సనాతన ధర్మం మహిళా సాధికారతకు వ్యతిరేకమని, కులాల వారీగా విభజిస్తుందని వ్యాఖ్యానించారు. 'అపోజిషన్ ఆఫ్ సనాతన' అనే అంశంపై విద్యార్థులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయాలంటూ ఓ కళాశాల జారీ చేసిన సర్క్యులర్‌పై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్ శేషసాయి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మం పేదల పట్ల దయ చూపించమని చెబుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం ప్రాథమిక హక్కుల్లో భాగంగా అంటరానితనం రద్దు చేయబడింది. ఆర్టికల్ 51(ఎ) ప్రకారం రాజ్యాంగానికి కట్టుబడి ఉండడం, ఆదర్శాలను గౌరవించడం ప్రతి పౌరుడి ప్రాథమిక విధి' అని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు అని కోర్టు పేర్కొంది. పౌరులందరూ తమకు నచ్చిన మతాన్ని ఆచరించే ప్రాథమిక హక్కు ఉందని ఆర్టికల్ 25 తెలుపుతుందని కోర్టు పేర్కొంది. ప్రతి మతం విశ్వాసం అనే పునాది మీద నిర్మితమైందని, మతానికి సంబంధించిన విషయాల్లో వాక్ స్వేచ్ఛను ఉపయోగించినప్పుడు ఏ ఒక్కరి మనోభావాలు గాయపడకుండా చూసుకోవడం అవసరమని కోర్టు పేర్కొంది. ఇప్పటికే దీనిపై సర్క్యులర్‌ని కాలేజీ ఉపసంహరించుకున్నందున ఈ పిటీషన్‌ను కోర్టు కొట్టివేసింది.

అస్సాం సిఎం భార్యకు అడ్డగోలుగా రూ.10 కోట్ల లబ్ధి

(మొదటి పేజీ తరువాయి)

గిరిజనులు అందరినీ బలవంతంగా తరలించి, తన కుటుంబ సభ్యుల ఆస్తులను విపరీతంగా పెంచుకున్నారని చెప్పారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా తరలింపులు వుంటే ఆమోదయోగ్యమే కానీ హిమంత ప్రభుత్వం న్యాయానికి సంబంధించిన అన్ని చట్టాలను దారుణంగా ఉల్లంఘించిందన్నారు. హిమంత సిఎం అయ్యాకా... ఆయన ఆస్తులు కలియాబార్‌లోనే కాకుండా అనేక ప్రదేశాల్లో రిసార్ట్‌లు, వాణిజ్య సముదాయాలు, టీతోటలు విపరీతంగా పెరిగాయని చెప్పారు. గౌహతి హైకోర్టుతోసహా ప్రభుత్వ కార్యాలయాలను ఉత్తర గౌహతికి మార్చాలని ప్రతిపాదించారని చెప్పారు. ఆ ప్రాంతాన్ని అర్బన్ సెక్టార్‌గా వర్గీకరించారని, తమ కుటుంబ లబ్ధికోసమే సిఎం ఇదంతా చేస్తున్నారని చెప్పారు.

అసెంబ్లీలో చర్చకు స్పీకర్ నిరాకరణ
ప్రతిపక్షాల వాకౌట్

సిఎం భార్యకు ఆయాచిత లబ్ధికి సంబంధించి వచ్చిన కథనాలపై చర్చించాలంటూ ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును ఈ నెల 14న స్పీకర్ బిశ్వజిత్ డైమరీ నిరాకరించారు. దీనిని నిరసిస్తూ అస్సాం అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, స్వతంత్ర ఎమ్మెల్యే అఖిల్ గొగోయ్, సిపిఎం ఎమ్మెల్యే మనోరంజన్ తాలూక్దార్ వాకౌట్ చేశారు.

సిఎం రాజీనామా చేయాలి : కాంగ్రెస్ ఎంపి

ఈ సబ్సిడీ వివాదంపై ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ సబ్సిడీలనేవి వాస్తవంగా అవసరమున్న రైతులకు, స్థానిక పారిశ్రామికవేత్తలకు అందజేయాలి, కానీ ఇక్కడ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులే తీసుకున్నారని ఆయన విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్రంగా దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.

నా భార్య మీడియా సంస్థకు వ్యాపారాలుంటే తప్పేంటి?
సిఎం ఎదురుదాడి

ఈవిషయంలో ఇప్పటివరకు రక్షణాత్మక వైఖరిని ప్రదర్శిస్తూ వచ్చిన ముఖ్యమంత్రి శుక్రవారం ఎదురుదాడికి దిగారు. రాష్ట్రంలోని అన్ని మీడియా సంస్థలకు వేరే వ్యాపారాలు వున్నాయని, అటువంటి సమయంలో ప్రైడ్‌కు వుండడంలో తప్పులేదని అన్నారు. స్వతహాగా పారిశ్రామికవేత్త అయిన తన భార్యను ఈ వివాదంలోకి ఎందుకు లాగుతారని ప్రశ్నించారు.

మీకోసం

రసం పిండేసిన నిమ్మ తొక్కలను నీటిలో ఉడికించి, అందులో స్పాంజిని ముంచి స్టవ్‌ను తుడిస్తే కొత్తదానిలా మెరుస్తుంది.

జీవన సౌరభం

అన్ని విషయాల గురించి తెలుసుకునేలా చేసేది జ్ఞానం. ఎంతవరకు గుర్తుంచుకోవాలో, ఎంతవరకు వదిలేయాలో తెలిపేది వివేకం. అయితే వివేకం లేని విజ్ఞానం వ్యర్థం.

అవ్వ ఉపాయం

సింహగిరిని ప్రసేనుడు అనే రాజు పాలించేవాడు. ఒక ఏడాది రాజ్యంలో వర్షాలు లేక వ్యవసాయం దెబ్బతింది. రాజ్యంలో ధాన్యం కొరత ఏర్పడింది. వచ్చే ఏడాది కూడా ఇలా జరగకూడదంటే వర్షాకాలానికి ముందు పౌర్ణమి రోజున గ్రామదేవతకు బాగా కొమ్ములున్న పాతిక గొర్రెలు బలి ఇవ్వాలని ఆస్థాన పూజారి రాజుతో చెప్పాడు.

రాజ్యంలో దండోరా వేసి కొమ్ములున్న గొర్రెలు తెప్పించాడు రాజు. అయితే ఈ ఆలోచన మంచిది కాదని, జంతువులను బలి ఇస్తే వర్షాలు పడవని రాజుకు చెప్పాలని కొంతమంది పిల్లలు రాజు దగ్గరకి వెళ్లారు. పిల్లలు చెప్పిన మాటలు రాజుకు నచ్చలేదు. గొర్రెలను బలికి సిద్ధం చేయాల్సిందేనని భటులను ఆజ్ఞాపిస్తాడు.

తెల్లవారితే బలి. జంతువుల ప్రాణాలు కోల్పోతాయని పిల్లలు ఎంతో బాధపడ్డారు. పిల్లల బాధ చూసిన ఓ అవ్వ వాళ్లకో ఉపాయం చెప్పింది. 'కొమ్ములు లేని గొర్రెలు బలికి పనికిరావు. కాబట్టి మీరు ఆ గొర్రెల కొమ్ములను తీసేయాలి. అయితే అది మీకు సాధ్యంకాని పని. కాబట్టి కొమ్ముల చివరన బొగ్గుతో నల్ల రంగు పూయండి. నలుపు రంగు ఉన్న గొర్రెలను బలి ఇవ్వరు' అని చెప్పింది.

పిల్లలు అలాగే చేశారు. తెల్లారి అందరూ బలి ఇచ్చే ప్రదేశానికి వచ్చారు. గొర్రెల కాపరి గొర్రెలను తోలుకువచ్చాడు. అయితే వాటి కొమ్ములకు నల్ల రంగు పూసి ఉంది. ఎంత శుభ్రం చేసినా రంగు పోవడం లేదు. దీంతో పూజారి 'మహారాజా, నల్ల రంగు పూసిన ఈ గొర్రెలు బలికి పనికిరావు' అని చెప్పాడు.

'ఇప్పుడెలా? బలి ఇవ్వకపోతే వర్షాలు పడవు, పంటలు పండవు, రాజ్యంలో మళ్లీ కరువు వస్తుంది. ఏం చేయాలి?' అనుకుంటూ రాజు దిగాలు పడిపోయాడు.

అప్పుడు అక్కడికి అవ్వ వచ్చి 'రాజా వర్షాలకు, గొర్రెల బలికి ఏ సంబంధం లేదు. రాజ్యంలో రోడ్ల విస్తరణ పేరుతో రెండేళ్ల క్రితం దారిలో ఉన్న చెట్లు, అడవులు కొట్టివేయించారు. దాని ఫలితంగానే వర్షాలు పడడం లేదు. ఇప్పటికైనా మేల్కొని చెట్లు పెంచండి. ప్రకృతి పచ్చగా ఉంటేనే వర్షాలు సకాలంలో కురుస్తాయి' అంది. అవ్వ మాటలను అక్కడున్న వారందరినీ ఆలోచనలో పడేసాయి. మంత్రి కూడా అవ్వ చెప్పింది అక్షర సత్యమని చెప్పాడు. రాజు కూడా ఆలోచనలో పడ్డాడు. 'వర్షాలు పడడం కోసం అనవసరంగా మూగ జీవాలను బలి ఇవ్వాలనుకున్నాను. నా అజ్ఞానాన్ని పోగొట్టినందుకు అవ్వకు కృతజ్ఞతలు' అని చెప్పాడు. అప్పుడు అవ్వ పిల్లలను దగ్గరకు పిలిచి 'ఈ ఆలోచన ముందు వచ్చింది ఈ పిల్లలకే మహారాజా! జంతుబలిని ఎలా ఆపాలో తెలియక పిల్లలు మదన పడుతుంటే నేనే బొగ్గు రంగు పూయమని చెప్పాను. రాత్రంతా పిల్లలు ఎంతో కష్టపడ్డారు' అని చెప్పింది.

పిల్లలు చేసిన గొప్ప పనికి రాజుగారు చాలా సంతోషపడ్డారు. ఆ పిల్లల చేతే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తానని సభలో చెప్పాడు. అప్పుడు సభలో చప్పట్లు మార్మోగాయి.

– యు.విజయశేఖర్‌రెడ్డి,
99597 36475

15	4	5
3	2	12
9	7	14
10	11	16

□ + □ = □
□ + □ = □
□ + □ = □
□ + □ = □

లెక్క చేయండి

పిల్లలూ,
ఇక్కడ ఇచ్చిన అంకెలను ఉపయోగించి పక్కన ఉన్న బాక్సుల్లో సరైన అంకెలు నింపండి. ప్రశ్న, జవాబు మీదే మరి. ట్రై చేయండి.

నేను గీసినబొమ్మ

ఉప్పాడ జైదేవ్,
1వ తరగతి, ప్రైమరీ స్కూలు
రైల్వే న్యూ కాలనీ,
విశాఖపట్నం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆమె నవ్వుతుంది.. నవ్విస్తోంది!

ఆడపిల్ల పదిమందిలో నవ్వితే అరిష్టం అని నవ్వుని ఆదిలోనే అణచివేసే నేపథ్యమున్న సమాజం మనది. నవ్వు నష్టదాయకం కాదు; ఆనందకారకం అని ఆమె నమ్ముతుంది. అందుకే ఆమె వందలాదిమందినీ మనసారా నవ్విస్తోంది. ఆమె ముంబయికి చెందిన స్టాండప్ కమెడియన్ ఉర్జ్ అస్ఫాఖ్. ఇటీవల ఎడిన్‌బర్గ్‌లో జరిగిన ఫ్రింజీ ఫెస్టివల్‌లో కామెడీ ప్రపంచంలో ఆస్కార్‌గా పిలుచుకునే 'పెర్రియర్' అవార్డును సొంతం చేసుకున్నారు. 'పెర్రియర్' అవార్డుల 40 ఏళ్ల చరిత్రలో తొలిసారి అవార్డు దక్కిన భారతీయ కమెడియన్‌గా ఆమె పేరు చిరస్థాయిగా నిలిచిపోనుంది.

తనకెదురైన ప్రతి చిన్న అనుభవానికి నవ్వులు జోడించడం, ఛలోక్తులతో ఎంతటి సీరియస్ విషయంపైనైనా హాస్యం పండించడం ఉర్జ్‌కు తెలుసు. చాలా సాధారణ విషయాల పైనే ప్రేక్షకులను పగలబడి నవ్వేలా చేస్తారు ఆమె. ఇప్పుడు ఇంతలా నవ్వులు పూయిస్తున్న ఉర్జ్ బాల్యం నిత్య సంఘర్షణలతో నిండి ఉంది. చిన్నప్పుడే తల్లిదండ్రుల విడాకులు ఆమెకు అందమైన బాల్యం లేకుండా చేశాయి. ఒంటరి తల్లి పెంపకంలో పెరిగిన ఉర్జ్ సైకాలజీ విద్యార్థిగా మాస్టర్స్ చేయాలని కలలు కంది. అయితే అది నెరవేరలేదు. తరువాత ఆమె కామెడీ రంగంవైపు మళ్లారు.

నా ప్రయాణం ఇలా మొదలైంది!

'స్టేజీ షోలు ఇవ్వడం చాలా ఇష్టం. స్కూలు, కాలేజీల్లో ఎప్పుడూ స్నేహితులతో కామెడీ చేస్తూ ఉండేదాన్ని. నన్ను 'క్లాస్ ఆఫ్ కామెడీ'గా పిలిచేవారు. అయితే అదే నా జీవితాన్ని ముందుకు నడిపిస్తుందని నాకు అప్పుడు తెలియదు. సైకాలజీ తరువాత కాలేజీలో సీటు రాక ఏడాది విరామం వచ్చింది. అప్పుడే ఏదైనా ఉపాధి వెతుక్కుందామనుకున్నాను. తొలుత 'ఎఐబి'లో రైటర్‌గా ఉద్యోగం సంపాదించాను. ఆ తరువాత నాకిష్టమైన కామెడీ రంగం వైపు అడుగులు వేశాను. 'హో నో' పేరుతో నేను చేసిన స్టాండప్ కామెడీ షోలకు ఇంతలా ఆదరణ వస్తుందని నేను ఊహించలేదు.

మొదట్లో ఎన్నో విమర్శలు

ఆడపిల్లలు గట్టిగా నవ్వితేనే హర్షించని సమాజం మనది. అటువంటిది ఓ మహిళ కామెడీ చేస్తుందంటే అంగీకరిస్తుందా? ఉర్జ్ ప్రయాణం మొదలుపెట్టిన తొలినాళ్లలో ఎన్నో విమర్శలు ఎదురయ్యాయి. 'ఓ మహిళ జోక్స్ వేస్తుంటే ఎవరూ వినాలనుకోరు, చూడాలనుకోరు. నాకు కూడా అటువంటి అనుభవం ఎదురైంది. రకరకాల అనుభవాలు, ఆలోచనలతో కామెడీ చేస్తున్న నన్ను చూడడానికి చాలామంది ఇష్టపడలేదు. అప్పుడు ఎంతో మానసిక వేదనకు గురయ్యాను. అయినా వెనుకడుగు వేయలేదు' అంటూ ఆమె వివరించారు.

ఆ అనుభవం ఎప్పటికీ మర్చిపోలేను

ఇంతలా అవమానాలు పడిన ఆమె ఆ తరువాత చాలా స్వల్ప కాలంలోనే నిలదొక్కుకున్నారు. 'ప్రముఖ స్టాండప్ కమెడియన్స్ సౌరవ్ మోహతా, అభిష్ మాథ్యూలతో చెన్నైలో ఓ షో చేస్తున్నాను. అప్పుడు అకస్మాత్తుగా కరెంటు పోయింది. అయితే షోకు ఆటంకం కలగకుండా ప్రేక్షకులు తమ ఫోన్లతో ఫ్లాష్ లైట్లు వెలిగించారు. ఎంతలా అంటే హాలు మొత్తం వెలుగుతో నిండిపోయింది. ఇలాగే ఎన్‌సిపిఎలో జరిగిన పెద్ద ఈవెంట్‌లో వెయ్యి మంది కూర్చొన్న ఆడిటోరియంలో ఒక్కసారిగా కరెంటుపోతే ఫ్లాష్ లైట్లతో షోను కొనసాగించమని, ఇబ్బంది పడొద్దని ప్రేక్షకులు మాకు అండగా నిలబడ్డారు. ఈ రెండు సందర్భాలు నాకు మర్చిపోలేని అనుభూతిని పంచాయి' అంటూ ఆమె చెబుతున్నప్పుడు ఆమె కళ్లల్లో సంతోషపు మెరుపు.

వ్యక్తిగత అనుభవాలతోనే ...

'హో నో' పేరుతో ఆమె చేసే స్టాండప్ కామెడీషోలో ఉర్జ్ – తనకు ఎదురైన, ఎదురౌతున్న ప్రతి అనుభవాన్ని, అది కష్టాలమయమైనా, భరించలేని నొప్పైనా సరే ప్రేక్షకులతో చప్పట్లు కొట్టిస్తుంది. పీరియడ్ సమస్యతో బాధపడుతూ ఒకసారి స్టేజ్ షో చేసింది ఆమె. ఆ అంశాన్ని కూడా చాలా ఛలోక్తులతో మేళవించి ప్రదర్శన చేసింది. అవార్డు తీసుకున్న 'ఫ్రింజ్' వేదిక మీద కూడా తన తల్లిదండ్రుల విడాకులు, మానసిక సంఘర్షణతో కౌన్సిలింగ్‌కు వెళ్లడం వంటి అతి దు:ఖమయ సంఘటనలపై ఛలోక్తులు విసిరింది. ఉదాహరణకు 'ఈ థెరపీ చాలా ఖరీదైనది. చాలా మంది దాన్ని భరించలేరు. కాబట్టి నేను నా స్నేహితుల సమస్యలను అక్కడికి తీసుకెళ్తాను. అప్పుడు వారు కూడా నావారేనని భావిస్తాను. ఇదో రకం సంతోషం అన్నమాట' అని ప్రేక్షకుల చప్పట్ల మధ్య చెప్పింది.

వర్తమాన అంశాలపై స్పందన

ప్రేక్షకులను నవ్వులతో మైమరిపించడమే కాదు, దేశంలో జరుగుతున్న పరిణామాలపై తనదైన శైలిలో స్పందించడం కూడా ఉర్జ్‌కి తెలుసు. గతంలో సిఎఎ బిల్లుపై తనదైన శైలిలో ఆమె స్పందించారు. ముంబయి క్రాంతి మైదాన్‌లో జరిగిన సిఎఎ వ్యతిరేక ర్యాలీలో పాల్గొని తన సంఘీభావం తెలియజేశారు. ఆ కార్యక్రమం తరువాత ఆమెను చాలామంది నిందిస్తూ తిడుతూ వ్యాఖ్యలు చేశారు. అయినా ఆమె వెనక్కు తగ్గలేదు. మధ్యప్రదేశ్‌లో ఓ యజ్ఞం జరిగిన సందర్భంలోనూ ఆమె చేసిన ట్వీట్ కొందరి విద్వేషానికి గురైంది. తనపై ఎన్ని విమర్శలు వచ్చినా తొణకని, బెదరని వ్యక్తిత్వం ఆమెది. 'ఈ బెదిరింపులు నన్నేమీ చేయలేవు. మళ్లీ మళ్లీ ఇలాగే చేస్తాను' అంటూ ఆమె స్పందించారు.

నవ్వడం, నవ్వించడమే కాదు.. తనపై నిందలు వేసిన, తనవారిని దూషించిన వారిపై నిప్పులు చెరగడం కూడా తెలిసిన ఉర్జ్ ఎంతోమందికి స్ఫూర్తి. మున్ముందు ఆమె మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆశిద్దాం.

సైమా వేడుకలో తెలుగు వెలుగులు

సెప్టెంబరు 15, 16 తేదీలలో దుబాయ్‌లో జరిగిన సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా) - 2023లో తెలుగు సినిమాలు మరోసారి విజయకేతనం ఎగురవేశాయి. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ సహాయనటి తదితర విభాగాల్లో గతేడాది విడుదలైన తెలుగు చిత్రాలు దక్కించుకున్నాయి.

నేను కిందపడ్డ ప్రతిసారీ పైకి లేపారు

'నా ఒడుదొడుకుల్లో అభిమానులు తోడున్నారు. నేను కిందపడ్డ ప్రతిసారీ నన్ను పైకి లేపారు. నా ప్రతి కన్నీటి చుక్కకు వాళ్లు కూడా బాధపడ్డారు. నేను నవ్వినప్పుడల్లా సంతోషపడ్డారు. నన్ను అభిమానించే అందరికీ తలవంచి పాదాభివందనం చేస్తున్నాను. అలాగే నాపై నమ్మకంతో కొమురం భీమ్ లాంటి గొప్ప పాత్రను ఇచ్చినందుకు రాజమౌళికి ధన్యవాదాలు. ఇక నా సహనటుడు నా సోదరుడు, స్నేహితుడు చరణ్‌కు కూడా ఈ సందర్భంగా థ్యాంక్యూ చెబుతున్నాను' అంటూ ఈ వేడుకల్లో ఉత్తమ నటుడి అవార్డు అందుకున్న ఎన్‌టిఆర్ భావోద్వేగభరితంగా మాట్లాడారు.

సీతారామం : ఉత్తమ చిత్రం'గా ఎంపికైన 'సీతారామం' చిత్రం ఎటువంటి అంచనాలు లేకుండా విడుదలై ఫ్యామిలీ ఆడియెన్స్ విశేషంగా ఆదరించింది. విడుదలైనప్పటి నుండి ఇప్పటివరకు ఈ సినిమా సినీరంగంలో అత్యున్నత పురస్కారాలను సొంతం చేసుకుంది. 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డుతో పాటు ఇటీవలె 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్' అవార్డును కూడా అందుకుంది. హను రాఘవపూడి తెరకెక్కించిన ఈ చిత్రం రూ. 90 కోట్ల టర్నోవర్‌ను సాధించి వరుస అపజయాలతో కుదేలైన తెలుగు ఇండస్ట్రీని గొప్ప ఊరటనిచ్చిందని అప్పట్లో వార్తా కథనాలు కూడా వచ్చాయి.

మృణాల్ ఠాకూర్ : సీతారామంలో నటించిన మృణాల్‌కి క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ నటి అవార్డు దక్కింది. అలాగే ఉత్తమ నూతన నటిగా కూడా ఆమెను ఎంపికచేశారు.

ఆర్ఆర్ఆర్ : ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ వేడుకల్లో ఆస్కార్‌తో సహా ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న ఈ చిత్రం సైమాలో కూడా రికార్డులు బ్రేక్ చేసింది. 11 నామినేషన్లలో చోటు దక్కించుకుని 5 అవార్డులు సొంతం చేసుకుంది.

ఈ చిత్రంలో కొమురం భీం పాత్రలో నటించిన ఎన్‌టిఆర్‌కు సైమా ఉత్తమ నటుడి అవార్డు దక్కింది. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ గేయ రచయిత, ఉత్తమ సినిమాటోగ్రాఫర్ అవార్డులు ఈ చిత్రానికి లభించాయి.

శ్రీలీల ఉత్తమ నటిగా 'ధమాకా' చిత్రానికి శ్రీలీలకు సైమా అవార్డు దక్కింది. 'పెళ్లిసందడి-2' చిత్రంతో తెలుగు వెండితెరకు పరిచయమైన శ్రీలీల రెండో చిత్రమే రవితేజ లాంటి సీనియర్ హీరోతో చేసింది. కన్నడ చిత్రసీమలో తొలి అడుగులు వేసిన ఆమె ప్రస్తుతం వరుస తెలుగు సినిమాలలో నటిస్తున్నారు. వైద్యవిద్య అభ్యసించిన శ్రీలీల, గతేడాది ఇద్దరు వికలాంగ పిల్లలను దత్తత తీసుకుని తన ఔదార్యం చాటుకున్నారు. విద్యావంతురాలైన శ్రీలీల సేవాగుణంలో, నటనలో తనకంటూ ప్రత్యేకముద్ర వేసుకుంటున్నారు.

సైమా విజేతలు

ఉత్తమ చిత్రం : సీతా రామం
ఉత్తమ దర్శకుడు : ఎస్ఎస్ రాజమౌళి (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ నటుడు : జూనియర్ ఎన్టీఆర్ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ నటి : శ్రీలీల (ధమాకా)
ఉత్తమ నటుడు (క్రిటిక్స్) : అడివి శేష్ (మేజర్)
ఉత్తమ నటి (క్రిటిక్స్) : మృణాల్ ఠాకూర్ (సీతా రామం)
ఉత్తమ సహాయ నటుడు : రానా దగ్గుబాటి (భీమ్లా నాయక్)
ఉత్తమ సహాయ నటి : సంగీత(మసూద)
ఉత్తమ నూతన నటి : మృణాల్ ఠాకూర్ (సీతా రామం)
ఉత్తమ సంగీత దర్శకుడు: ఎంఎం కీరవాణి(ఆర్ఆర్ఆర్)
ఉత్తమ గేయ రచయిత 'నాటు నాటు' పాట కోసం: చంద్రబోస్ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ గాయకుడు : మిర్యాల రామ్ (డిజె టిల్లు) టైటిల్ సాంగ్
ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్: సింగర్ మంగ్లీ (ధమాకా) 'జింతక్' పాట
ఉత్తమ విలన్ : సుహాస్ (హిట్ - 2)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ : సెంథిల్ కుమార్ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ నూతన దర్శకుడు : మల్లిడి వశిష్ట (బింబిసార)
సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ : నిఖిల్ సిద్ధార్థ (కార్తికేయ 2)
ఉత్తమ హాస్యనటుడు : శ్రీనివాస రెడ్డి (కార్తికేయ 2)
ఉత్తమ నూతన నిర్మాతలు : శరత్, అనురాగ్ (మేజర్)
ఫ్లిప్‌కార్ట్ ఫ్యాషన్ యూత్ ఐకాన్ : శ్రుతి హాసన్ తదితరులు ఉత్తమ క్యాటగిరిలో అవార్డులను అందుకున్నారు.

ఢీ అంటే ఢీ

నేడు భారత్×శ్రీలంక జట్ల మధ్య టైటిల్ పోరు
అక్షర్ స్థానంలో సుందర్

కొలంబో: 16వ ఆసియాకప్ టైటిల్‌కు భారత్–శ్రీలంక జట్లు తలపడనున్నాయి. కొలంబోని ప్రేమదాస స్టేడియంలో ఆదివారం జరిగే ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా శ్రీలంక జట్టు బరిలోకి దిగుతోంది. గత టి20 ఫార్మాట్‌లో జరిగిన ఆసియాకప్ ఫైనల్లో శ్రీలంక జట్టు పాకిస్తాన్‌ను చిత్తుచేసి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. మరోవైపు భారతజట్టు అత్యధికసార్లు టైటిళ్లు నెగ్గిన ఉత్సాహంలో మైదానంలో అడుగిడనుంది. ఆసియా కప్‌లో ఇరుజట్లు ఇప్పటివరకు 22సార్లు తలపడగా.. చెరో పదకొండేసి మ్యాచుల్లో విజయం సాధించాయి. ఆసియా కప్ ఫైనల్లోకి శ్రీలంక జట్టు 13సార్లు, భారత 11సార్లు చేరాయి. అయితే భారతజట్టు ఏడుసార్లు విజేతగా నిలవగా.. శ్రీలంక మాత్రం ఆరుసార్లు మాత్రమే టైటిల్‌ను చేజిక్కించుకుంది. ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య జరిగే ఫైనల్ రసవత్తరంగా సాగడం ఖాయం.

డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన శ్రీలంక జట్టు సూపర్–4లో భారత్ చేతిలో ఓడినా.. బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లపై గెలిచింది. మరోవైపు భారతజట్టు పటిష్ట పాకిస్తాన్, శ్రీలంకలపై గెలిచి... పసికూన బంగ్లాదేశ్ చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైంది. లంకపై గెలుపుతో భారత్ పాకిస్తాన్‌పై గెలుపుతో శ్రీలంక జట్లు టైటిల్‌పోరుకు అర్హత సాధించాయి. ఇక భారతజట్టులో ఒక మార్పు చోటు చేసుకునే అవకాశముంది. బంగ్లాతో మ్యాచ్ సందర్భంగా గాయపడ్డ అక్షర్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగే అవకాశముంది. అలాగే ఫైనల్లో ఇరుజట్లకు ఎడమచేతి స్పిన్నర్లు కీలకంగా మారనున్నారు. ముఖ్యంగా లంక స్పిన్నర్ దునిత్ వెల్లలాగే రూపంలో భారత్‌కు ప్రమాదం పొంచి ఉంది. ఈ యంగ్‌స్టర్ సూపర్–4లో ఇండియా టాపార్డర్‌ను కూల్చాడు. అదేమ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ కూడా నాలుగు కీలక వికెట్లతో లంక పతనాన్ని శాసించాడు. భారత్, శ్రీలంక మధ్య ఇది ఎనిమిదో ఆసియా కప్ ఫైనల్.శ్రీలంక స్పిన్నర్ తీక్షణ గాయం కారణంగా ఫైనల్లో ఆడడం కష్టమే. ఇక బంగ్లాదేశ్‌తో సూపర్–4 మ్యాచ్ సందర్భంగా అక్షర్ పటేల్ గాయపడ్డాడు. అతడు ఫైనల్‌కు అందుబాటులో ఉండే అవకాశాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఈనెల 21నుంచి ఆసియా క్రీడల్లో భారత ద్వితీయ జట్టు పాల్గోనుంది.

వర్షం ముప్పు...

ఫైనల్‌కు వాన గండం పొంచి ఉన్నట్లు కొలంబో వాతావరణ కేంద్రం శనివారం వెల్లడించింది. దాంతో, మ్యాచ్ వర్షార్పణం అవుతుందా? రిజర్వ్ డేకు కేటాయిస్తారా? అనే సందేహం అందరిలో నెలకొంది. ఒకవేళ వర్షం పడితే కనీసం 20 ఓవర్ల మ్యాచ్ ఆడిస్తారు. ఒకవేళ అదీ సాధ్యం రిజర్వ్ డే(సెప్టెంబర్ 18)న యథావిధిగా మ్యాచ్ జరుగుతుంది. ఆ రోజూ వరుణుడు అడ్డుపడితే ఇరుజట్లను విజేతగా ప్రకటించే అవకాశం ఉంది.

జట్లు(అంచనా)..

భారత్: రోహిత్ శర్మ(కెప్టెన్), కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), శుభ్‌మన్, కోహ్లి, ఇషాన్, హార్దిక్, జడేజా, బుమ్రా, కుల్దీప్, సిరాజ్, సుందర్/శ్రేయస్.

శ్రీలంక: దసున్ శనక(కెప్టెన్), కుశాల్ మెండీస్(వికెట్ కీపర్), నిస్సంక, కుశాల్ పెరీరా, సమరవిక్రమ, అసలంక, ధనుంజయ, వెల్లలగె, మధుశన్, పథీరన, రజిత/కరుణరత్నే.

కోర్టుకు హాజరైన బ్రిజ్ భూషణ్..!

న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ శనివారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు హాజరయ్యారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల కేసుకు సంబంధించి కోర్టు విచారణ జరిపింది. ఎంపిపై వచ్చిన ఆరోపణలపై మరోసారి కోర్టు ఈ నెల 23న విచారించనుంది. ఈ మేరకు విచారణను వాయిదా వేసింది. లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో కోర్టు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్, సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌లకు కోర్టు జులై 20న కోర్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాదులు బెయిల్‌పై అభ్యంతరం వ్యక్తం చేయలేదు. అయితే, బెయిల్ మంజూరు చేసే సమయంలో షరతులు విధించాలని కోరారు. బ్రిజ్‌భూషణ్ తమను లైంగికంగా వేధించారని ఆరోపిస్తూ వినేశ్ ఫొగాట్, సాక్షి మాలిక్ సహా పలువురు మహిళా రెజ్లర్లు ఆందోళనతో బ్రిజ్‌పై కేసు నమోదైంది.

సుమిత్ గెలుపు, ముకుంద్ ఓటమి

మొరాకోతో డేవిస్ కప్ మ్యాచ్

న్యూఢిల్లీ: మొరాకోతో జరుగుతున్న డేవిస్ కప్ ప్రపంచ గ్రూప్–1 పోటీలో తొలిరోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. తొలి సింగిల్స్‌లో శశికుమార్ ముకుంద్ మ్యాచ్ మధ్యలో గాయపడి పరాజయాన్ని చవిచూడగా.. సుమిత్ నాగల్ హోరాహోరీ పోరులో గెలిచాడు. తొలి సింగిల్స్‌లో శశికుమార్ ముకుంద్ 7–6, 5–7, 1–4తో వెనుకబడి ఉన్న దశలో గాయపడి ఓటమిని అంగీకరించారు. ప్రపంచ సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో ముకుంద్ 365వ ర్యాంక్‌లో ఉండగా.. ప్రత్యర్థి యాసెన్నె డ్లిమి 557వ ర్యాంక్‌లో ఉన్నాడు. ఇక రెండో సింగిల్స్‌లో సుమిత్ నాగల్ 6–3, 6–3తో మౌండెర్ ఆదామ్‌ను ఓడించాడు. దీంతో ఇరుజట్లు ఒక్కో గేమ్‌ను గెలిచి 1–1తో సమంగా నిలిచాయి. ఆదివారం డబుల్స్ పోటీ జరగనుండగా.. సోమవారం రివర్స్ సింగిల్స్ పోటీలు జరగనున్నాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68